శ్రీ

పాంచాలీస్వయంవరము.

—:o:—

ఇది

బళ్ళారిలోనున్న డిస్ట్రిక్టుకోర్టు వకీలు

“ఆంధ్రనాటక పితామహ” యను బిరుదువహించిన

ధర్మవరము - రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవల్ల ప్రకటింపబడినది.

మొదటి కూర్పు.

బళ్ళారి

రమావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1918

[క్రయము రూ. 1-0-0.]

పీఠిక

ఈనాటకమునందలి యితివృత్తము మహాభారతమునుండి గ్రహింపఁబడియున్నదని దీనిపేరే నుడువుచున్నది. సర్వజనసుప్రసిద్ధంబగు పాంచాలీస్వయంవరము నెందఱు వ్రాసినను బాత్రపోషణయందును సంవిధాన విధానమునందును భేదము లుండిననుండుఁ గాని విషయభేద మేముండఁ గలదు? కావున నిందలివిషయమునుగుఱించి హెచ్చుగఁ దెలుప నవసరముండదు.

ఈనాటకమున నొకవిశేషముగలదు. ఇందు దశరూపుఁడను నవీనపాత్ర మొకటి కల్పింపఁబడి యున్నది. లాక్షాగృహదహనానంతరము కుంతీసమేతులైన పాండవు లేవురును మృతినొందిరని ధార్తరాష్ట్రులాదిగ సమస్తరాజలోకమును నమ్మియుండెను. బహుకాలమునుండి పాండవులలో నొకనిఁ జేపట్టఁ దలంపుగొన్న ద్రౌపదిహృదయమును నాపాండవుల మరణవార్త యత్యంతము దహించెను. ఆమె నర్జునున కొసంగ నెంచిన ద్రుపదనకును నాతనియర్ధాంగికిని నుత్సాహ భంగమయ్యెను.

ఇట్టిసమయమున నా లక్కయింట దొరకినశవములలో నొక్కటి పాండవులది కా దనువృత్తాంతము బయలుపడియె. దీని వెలిపఱచిన వాఁడే దశరూపుఁడు. వాఁ డాశవములలో నొకటి తనపితృవ్యపుత్రుని దని నిదర్శనపూర్వకంబుగ నిరూపించెను. కావునఁ బాండవులలో నొక్కఁడు తప్పించుకొని యుండవలయుననుట యేర్పడియె. దీనిచే ధృతరాష్ట్రునకుఁ దనకొడుకులపై ననుమానమును దుర్మార్గులగు సుయోధనాదులకు మనఃక్లేశమును విదురాదిసజ్జనుల కించుక సంతసము గలుగుటకుఁ గారణము గలిగె.

అంతయే కాక, ద్రౌపది ధీరపతివ్రత. అట్టిపతివ్రతలకుఁ దాము మనసునవరించినవారిని వివాహ మాడుటయో, యది సాధ్యము కాదేని

యాజన్మము బ్రహ్మచారిణులుగ నుండుటయో రెండే మార్గములు. కావునఁ బాండవులలో నొకఁడు జీవించి యున్నవార్త తెలియుటచే నిరాశయైయున్న ద్రౌపదికి మఱియొకసారి యాశాంకురము మొలచెను. ఈవార్త ద్రుపదునకును సంతోషజనకమయ్యెను. ఆబ్రతికిన పాండవుఁడును మృతినొందె ననుట యందాతని కేటికో పూర్ణవిశ్వాస మున్నటు తోఁపదు. కావునఁ దన కుమారిక నెవ్వరికి నీయక స్వయంవరము చాటించినయెడల నా తప్పించుకొన్న పాండవుఁడు తప్పక తత్స్వయంవరమునకు వచ్చిన రావచ్చుననియు, నాధీరుఁడే తనపుత్రికచే వరింపఁబడినఁ బడవచ్చుననియు నిశ్చయించి స్వయంవరము చాటించెను. కావున ద్రౌపదీ 'స్వయంవరమునకుఁ' గారకుఁడు దశరూపుఁ డనియే నుడువ వలసి యున్నది.

ఈనాటకమున నింకొకవిశేషముగలదు. ఏకచక్రపురినున్న జరాయు వను బ్రాహ్మణుని యింటికి బకాసురునివంతు వచ్చురంగమున యువతీవివాహ మవశ్యాచరణీయ మనునంశము చర్చింపఁబడి యున్నది. ఇది బాల్యవివాహదూషకులకు సహకారి కావచ్చును.

ఇఁక పాత్రసంపోషణమును, సంవిధాన విధానమును, సందర్భశుద్ధియు రసోచితశైలియుఁ బాఠకులకుఁ జదువఁ జదువ గోచరింపఁ గలవు. ఆంధ్రలోకమునకుఁ జిరపరిచితుఁడైన యాంధ్రనాటక పితామహుని నాటకరచనాచాతుర్యమును మరల వ్రాయఁ బూనుట చర్వితచర్వణ మగునని యింతటితో విరమించితి.

బళ్ళారి,
5-9-18.

ఇట్లు, విన్నవించు
నొక బుధవిధేయుఁడు.

పద్యముల శుద్ధపత్రిక.

—:0:—

పుట.	పఙ్క్తి.	తప్పు	ఒప్పు.
6	చంపకమాల.		
	2వ చరణం.	వారగ.	వారఁగ.
	3వ చరణం.	మహీశా.	మహీశ.
	4వ చరణం.	లతులగు.	ఖ్యాతులగు.
	,,	వారలె.	వారలే.
7	సీసము.		
	1వ చరణం.	గలిగ.	గలిగఁ.
	2వ చరణం.	భాదించు.	బాధించు.
	తే॥ గీ॥		
	2వ చరణం.	ఘటింప.	ఘటియింప.
10	ఉత్పలమాల.		
	2వ చరణం.	చేరగఁ.	చేరఁగ.
	3వ చరణం.	కారవు.	కౌరవు.
	4వ చరణం.	యల్లే.	యల్లై.
	,,	స్పృశింప.	స్పృశియింపఁగ.
14	సీసము.		
	1వ చరణం.	జెంది.	ఁజెంది.
	2వ చరణం.	వృత్తాంతబు.	వృత్తాంతంబు.
	3వ చరణం.	సోదెతకత్తెనె.	సోదెకత్తెనే.
15	తే॥ గీ॥		
	2వ చరణం.	మేఱుగ	మెఱుఁగ.
,,	శార్దూలము.		
	1వ చరణం.	భ్రాంత.	భ్రాంతా.
	,,	జెల్లునె.	జెల్లునే.
	4వ చరణం.	చెంతె.	చెంతే.
	,,	మాటలనమ్మితె.	మాటలన్ నమ్మితే.
16	ఆ॥ వె॥		
	2వ చరణం.	వ్రాత.	వ్రాఁత.
,,	తే॥ గీ॥		
	2వ చరణం.	నీకెల.	నీకేల.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
17	ఉత్పలమాల.		
	2వ చరణం.	కూతురిని.	కూఁతురి.
	,,	సెట్టివానికైన.	సెట్టినికైన.
	3వ చరణం.	దలపంగలనె.	దలఁపుఁగలనే.
	,,	యిఁకనెన్నడైనఁ.	యిఁకనెన్నఁడైన.
	,,	కూరగ.	కూరఁగ.
18	సీసము.		
	1వ చరణం.	విధింపబడ.	విధింపఁబడి.
	2వ చరణం.	గలగి.	గలిగి.
	4వ చరణం.	వివాము.	వివాహము.
19		తే॥ గీ॥	ఆ॥ వె॥
	ఆ॥ వే॥	యెందో.	యెందొ.
	,,	సంకటములో.	సంకటములొ.
	,,	బఁరగి.	బరఁగి.
23	సీ॥ పద్యము		
	3వ చరణం.	సుతుఁలతోఁనే.	సుతులతోనే.
	,,	బొసగు	బొసఁగు.
24	తే॥ గీ॥	నిందే.	నిందె.
29	తే॥ గీ॥	పెక్కండ్రగాంచి.	బెక్కండ్రఁగాంచి.
	3వ చరణం.	ఁనాడ.	నాఁడ.
30	సీసము.		
	2వ చరణం.	బోరుతై.	బోరుటే.
31	తే॥ గీ॥		
	1వ చరణం.	ద్యజంతు.	ద్యజింతు.
36	సీసము.		
	1వ చరణం.	దెంచు.	దెంతు.
	3వ చరణం.	వారి.	వాఁరి.
	సీసము.		
,,	2వ చరణం.	వాడు.	వాఁడు.
41	ఆ॥ వే॥		
	4వ చరణం.	తెలయక.	తెలియక.
48	శా॥		
	1వ చరణం.	క్షీత.	క్షితి.

శ్రీ

పాంచాలీ స్వయంవరము.

ప్రథమాంకము - ప్రథమరంగము.

(హస్తినావతి ముందరి బయలు).

[ప్ర: దశరూపుఁడు]

దశ—ఆహా! సర్వప్రయత్నముల నీవృత్తాంతము వెలిబెట్టుటకుద్దేశించి యీహస్తిపురి వఱకు వచ్చి యిప్పుడేల యింక వెనుకకు తీయవలయును? దుర్మార్గుఁడగు పురోచనుఁడును వానికి సహకారులై యుండిన వానిపతితభగినియు వానిసలుగురు బోయకొడుకులును దైవయోగమునఁ దామేమార్గమునఁ బాండవులఁ గాల్ప నెంచిరో యదేమార్గమునఁ గాల్పఁబడిరి. ఇది దైవచిత్రము గాక, యింకేమనవలయును? దురాత్ముల దౌరాత్మ్యము కడవఱకు నొకటే విధముగ జరుగ నేరదు. కొన్నాళ్లు జరిగినట్టే జరిగి "మాకింకేమి" యనిపించియెన్నఁడో యొక్కనాఁడు మూలమట్టుగ నాశన మొనరింపకపోదు. ఈపురోచనుఁడు విషప్రయోగమున మాతండ్రిని సంహరించెఁగదా? తనదుష్కృతమున నెందఱికొంపలకో కుఠారమెత్తె. తానేమి శాశ్వతముగ బ్రదికెనా? ఆ యన్యాయ మూలముగవచ్చిన ద్రవ్యము స్థిరమై నిలిచెనా? ద్రవ్యమునకై యెన్నెన్ని ఘోరకార్యము లొనర్పవచ్చె. మిత్రుని తండ్రిని దమ్ముని పైతము ద్రవ్యమునకై వంచింపసమకట్టె. ఆద్రవ్యమే స్థిరమని నమ్మె. అందుకై యాడిన యనృతముల లెక్కింపవలవికాదు, చేసినదుష్కృత్యముల నింతయని యుగ్గడింప వశముగాదు. తుదకు మహాధర్మపరులగు పాండుతనూజుల దహింపనెంచిన లక్కయింటఁ దానే దహింపఁబడియె. ధర్మాత్ముల దైవము కాపాడవలయుఁగాక యీ తుచ్ఛులగు మానవులు వారికిఁ గీడొనర్పుటకు శక్యమా? లోకమున నెవరుగాని పురోచనువంటి దురాత్ములున్న - ద్రవ్యలోభమున ననృతములాడి ధర్మాత్ముల హింసచేయనుద్యమించు దురాత్ములున్న - వారికీ పురోచనుని యంతమే మాతృకయగుంగాక. అదిగో! రాజసభలో కల్లోలకల్లోలముగా సార్తధ్వానము వినిపించుచున్నది. పురజనులందఱుం బోవుచున్నారు. నేనుం బోయెద. సమయ నిరీక్షణ మొనర్చెద. (నిష్క్ర.)

(వెనుక యవనిక నెత్తఁగా)

ధృతరాష్ట్రుఁడు, విదురుఁడు, భీష్ముఁడు, ద్రోణుఁడు, కృపుఁడు, అశ్వత్థామ, దుర్యోధనుఁడు, దుశ్శాసనుఁడు, శకుని, కర్ణుఁడు. పౌరజనులు వారణావతము బ్రాహ్మణులు నుందురు (ప్రకరణ) దశరూపుఁడు.

(అనుబంధము 1.)

ధృత—అయ్యో! పాండుకుమారులారా! నేనెంతహతభాగ్యుఁడ! అయ్యో! కుమారులు వారణావతమునుండి వచ్చుచుఁబోవుచుందురుగదా? కీర్తిమంతులై బ్రతుకుదురుగదా యని నమ్మియుంటిఁగాని, యిట్లనలముపాలౌదురని యెన్నఁడు నెంచియుండలేదుగా? అయ్యో! ఆయనలమునఁ జిక్కినకాలమున బాలకులెంత తపించిరో, నన్నెంత తలంచిరో, కట్టా! వారిదుర్దైవము వారినేగతికిఁదెచ్చె? అయ్యో! పౌరులారా! ఒక్కఁడైనఁ బాండవుఁడు బ్రదుకఁడుగా?

వా॥బ్రా—(ఏడ్చుచు) రాజేంద్రా! దహింపఁబడిన పాండవులయొక్కయుఁ, గుంతియొక్కయు శవములఁ గాంచితిమే యింకేటియాశ?

ధృత—ఆశవములగుఱుతు మీకెట్లుచిక్కె?

వా॥బ్రా—ఆయూరను జతుర్దశిరాత్రి మహోత్సవముగఁ బూజచేసినప్పుడెప్పటివలెనే యుంటిమి. రాత్రియమునిండ్లకుఁబంపి శయనింపనియ్యకుండిరి.

ధృత—అయ్యో! ధర్మతనయా! నీవెంతధర్మాత్ముఁడవని యీ యూరమునకే ఖ్యాతిఁగంటివి. భీమసేనా! నీయట్టి మహాబలుఁడెందైననుండడే. అర్జునా! అయ్యో! నీయట్టి విలుకాఁడెందుఁగలుగవలయు? కవలారా! మీయట్టిధీరులును రూపశాలులును, మాకెట్లుదక్కుదురు. అయ్యో! కుంతీ! నీపుత్రపంచకముతో నీవుంజేరికొంటివా హా! హా! (మూర్ఛిల్లును).

ద్రోణా—అర్జునా! హా అర్జునా! నీయట్టిశిష్యుఁడు నాకెప్పుడులభింపఁగలయు? ఇట్టిచిరుతవయసునకే, మహోన్నతప్రఖ్యాతిజెందినది యూరుపేరుగకుండ నగ్నిలోదహింపఁబడుటకా! శ్రీహరీ! నేడెట్టిదుర్దినము! ఆయర్జునుఁడు నాకశ్వత్థామకంటె నెక్కుడనియుంటినే, నేనెంతటియభాగ్యుఁడ.

శకు—(దుర్యోధనునితో) ఇంకేమియుసందేహమువలదు. (ప్ర) అయ్యో! ఆపాండవులుండినప్పుడు తారతమ్యముల జనులెంచుచువచ్చిన స్పర్ధచే నొక్కొక్కవేళ్ల నసూయజనించెఁగాని యయ్యయ్యో! వారికీదుర్ప్రాప్తి ఘటిల్లెనన్న నేనెట్లోర్వఁగలను?

దశ—(స్వ) ఆహా! ఎంతదుర్మార్గుఁడీశకుని! అందఱివలెఁ దానును నేడ్చుచున్నాఁడే.

దుర్యో—అయ్యో! అయ్యో! నేభరింపఁజాల. భరింపఁజాల. అయ్యో! అపాయమారికి మేమయినఁబోవమయితిమే. గుణభూషణులగు పాండవులఁ గోలుపోవునట్లాయెను. (ఎక్కువగా నేడ్చును).

దశ—(స్వ) ఔరా! ఈనాటకము ఇంకఁ దడవయరాదు. ఈదురాత్ముల దుశ్చరితము వెలిబెట్టనేవలయు (బిగ్గరగా నేడ్చుచు ముందఱికివచ్చి) హా! రాజేంద్రా! రక్షింపుము. రక్షింపుము.

అందరు—ఏమి? ఏమి?

దశ—అయ్యా! నేనుగాంధారపురిలోనున్న శిల్పకారుఁడ దశరూపుఁడన్వాఁడ. లోకాతీతయుక్తిశాలియు, ధీశాలియునని పేరొందిన మీవారణావతపురిలో సౌధములెల్లనిర్మించి ప్రసిద్ధిగాంచిన పురోచనుని పితృవ్యపుత్త్రుఁడ. అయ్యో! మాపురోచనుఁడాపురిలో నీకుమారునిపంపు నాలక్కయిల్లునిర్మించి దానితోఁగూడదహింపఁబడియె. కాపాడుము కాపాడుము.

భీష్మ—దశరూపా! ఈకాలగమున నీవుమొఱయిడుట కేమికారణము? మహోన్నతులగు పాండవుల చావునకే కర్తవ్యము లేక వగచుచున్నాము. ఇంకమీ పురోచనునకేమి చేయఁగలవారము?

శకు—(దుర్యోధనునితో) ఇదేమి పురోచనుఁడు చచ్చెననుచున్నాఁడు.

సుయో—(శకునితో) ఉండవచ్చును. కాబట్టియే వాఁడుపాడగానఁబడఁడయ్యె.

దశ—మహాత్ములారా! మీసేవవలనఁగదా నాప్రియమిత్రుఁడును జ్ఞాతియునీల్గుటకుఁగారణమయ్యె?

శకు—వానినీల్గుటకు వారేమిచేయఁగలరు? సేవయందుండె. వేతనమువడయుచుండె. మేమేమి వగనైన వానిఁజావుమంటిమా?

దశ—మీకృత్యముతే వానిచావునకుఁగారణమయ్యెనయ్యా, లేకున్న వాఁడు చల్లఁగనుండియుండును. వాఁడు దుర్మార్గుఁడునిజమే నేనొప్పుకొందును. అయినఁ దంద్రికొక్కఁడేకొడుకే. అట్టివాని నిట్టికార్యమునకు నియమించిపంపితిరే.

శకు—నీకుఁదెలివిగాలదూరకపొమ్ము.

దశ—అయ్యా! నాకుఁ దెలివిజాలదు నిజమే నాకంటె మాపురోచనునకింకను దెలివిచాలదు, కానిన్న మీరుచెప్పినంతమాత్రముననే ఇట్టిదుష్కార్యమునకుదిగి యీగతితెచ్చుకొనునా?

శకు—(స్వ) వీఁడేమిసమీపమునకేవచ్చెను. ఏమో తెలియకయున్నది. (ప్ర) ఓరీ! ఇదియేమిట్టిమాటలాడెదవు?

దళ—ధృతరాష్ట్రరాజేంద్రా! ఇంతవఱకువచ్చి యింకదాఁచవలయు నేల? మారాజపుత్రుఁ డగు శకునియు, నీకుమారులును, నితరులును దురాలోచన మొనరించి వారణావతమున లక్కయిల్లుగట్టించి పాండవులనందు దహించియున్నారు. అదిపాతకకృత్యమే సత్యముగ పురోచనునిసయితము గాల్చియున్నారు.

శకు } సుయో } ఛీ! దురాత్మా! నీవిట్లుప్రేలిన నీప్రాణములిప్పుడే తీసెదము. బాంధవునకొఱకు నీకెంతదుఃఖముండినను, ఇట్టిప్రల్లదము లూరకపోవనోర్తుమా? మాపురోచనుఁడు దహింపఁబడెనని యెట్లెఱిఁగితివి.

దళ—అయ్యో! కాలినయిల్లు ఐదు దినములపిదపఁ బరీక్షించుకాలమున, వానిశవముం గుఱుతించితి. ఇంకెంత కావలయును?

శకు—ఎక్కడనుండె వానిశవము?

దళ—అక్కడనే యాపాండవులును కుంతియుఁగాలిపడియుండిన చోటనే.

ధా॥బా॥—అక్కడ నాఱుపడియుండిన శవములు, వారే పాండవులని మేము నిర్ధరించితిమి. ఇఁకఁ బురోచనుఁ డెక్కడ? నీవునప్పుడుంటివే, పురోచనుఁడని చెప్పవైతివే.

దళ—ఎవరితోఁ జెప్పి యేమిప్రయోజనము? పోనీ! ఒకశవము మెడయొద్ద నీబంగరుపూసపంతబిల్లపడియుండెనా, లేదా? (బిల్లనిచ్చును).

ధా॥బా॥—ఆవును, అదియెవరిది?

దళ—రాజేంద్రా! పాండవులెవ్వరైన మెడలో యిట్టిపూసపంతబిల్ల వేసుకొనియుండిరా?

శకు—(పరీక్షించి సుయోధనునితో) ఇదిపురోచనునిదె, నేఁ బలుమాఱు చూచియున్నాను.

సుయో—(శకునితో) అయినఁ బురోచనుఁడు హతుఁడయ్యె. ఒకవిషయమునకిది మంచిదేకదా?

శకు—(స్వ) అవును నాదుఃఖము మఱివేఱే. దానివిషయమై పిదపయోచింతము. (ప్ర) ఇదిపురోచనుఁడు వేసుకొనుచుండినబిల్లయె?

దళ—అయ్యో! వారణావతములో లక్కయిల్లుకట్టించినది యీదుర్యోధనరాజుగదా? లక్కయిల్లేల? పాండవులదహింపనేకదా? పురోచనునితో నీకార్యముచేయించినది శకునిరాజుగారుగదా? నామాటలనృతములా?

శకు—ఛీ! శుంఠా! ఏలయీప్రల్లదములు?

సుయో—దురాత్మా!

కర్ణ—దుష్కర్మా!

దళ—అయ్యో! నేనేదురాత్ముఁడనుగా? ధృతరాష్ట్రరాజేంద్రా! ఇదిగో యీజాబు పురోచనుఁడు భాద్రపద కృష్ణద్వాదశినాఁడు శకునిరాజుగారికివ్రాసినది. అదియేటికో పంపక తనయింటనే పెట్టుకొనియున్నాఁడు. దీనిఁజదివిన నన్నియు విశదపడును.

సుయో—(స్వ) ఇదియేకాఁబోలు నావామాంగచలనమునకు ఫలము.

ధృత—విదురా! చదువుము యింకేమున్నది.

విదు—(జాబుతీసుకొని)

"మీరత్యాదరమునఁ బంపినజాబుముట్టినది. అందుకువెంటనే పూర్వమునాఁడే ప్రత్యుత్తరమంపితిఁగదా ఇఁక రెండుదినములలో మీయొక్కయు, మీమేనల్లుండ్లయొక్కయు, వారిమిత్రులయొక్కయు, మనస్సంతోషము కాఁగలదు. దైవము మనకు సర్వానుకూలములు కలిగించుచున్నాఁడు. మనశత్రువులు మనవలలోఁదామే పడనుద్యుక్తులైనట్లున్నది. చతుర్దశి యిక్కడ కార్యములు నెఱవేర్చి తమసన్నిధానమునకు బహుళ విదియ తదియలువచ్చిచేరుదు. నాసంవిధానమును, నాకుసహాయ్యమొనర్చు వారి యధికశ్రద్ధయును, సముత్సుకతన విన్నవించి శ్రీదుర్యోధన రాజేంద్రునితోఁదగిన బహుమతివడయుదును"

అందరు—హా! హా!

ధృత—సౌబాలా! దుర్యోధనా! ఇందునకు మీరేమిచెప్పఁగలరు?

శకు—పురోచనుఁడు మారాజధానిలోనుండిన శిల్పికారుఁడు మిక్కిలి వివేకశాలి ఇంతెఱుఁగుదు. మాసుయోధనుఁడు తనకొఱకు వారణావతమునఁ గొన్నిచంద్రశాలలు నిర్మింపవలయునన్న వానిఁబిలపించి నియమించితి ఇంతతప్ప నీవిధానమే, నేనెఱుఁగను. ఒక్కతోనుత్తమశిల్పులిండ్లుకట్టుట యెఱుఁగుదును.

సుయో—జనకా! ఆపాండవులందుబోవుటకుముందు మేమేయక్కడికిఁబోవ నిన్ననుజ్ఞ వేడితిసే ?

చం॥ అతిశయకీర్తిఁ బాండవుల నచ్చటికన్పినవేళ వారణా।
వతపురిలోన మేమెనలువారగనుండననుజ్ఞ నిన్నుగో।
రితిమిగ దామసీశాదుపదృష్టమునుంచుటెకాక పాండవు।
లతులగువారలన్న నహహా యెవరైన ననునప్పువారలె॥

శకు—బావా! ఈపురోచనునిజాబు వృత్తాంతమిప్పుడె తెలిసె. ఇదివాఁడువ్రాసినదికాదని చెప్పవచ్చును. వ్రాసినవాఁడు దానిబంపక తనయొద్దనేయుంచుకొనుటయెట్లు? వారణావతమువారందఱు సంక్షోభపడించి యీదశరూపుని లోఁజేసుకొని పాండవాభిమానమున యీకృత్రిమలేఖ కల్పించినట్లున్నది.

దశ—రాజచంద్రా? అక్షరములఁజూచిన తెలియదా? తీయింపుము రాజా? ఈశకునిరాజు గారియొద్దనుండవలయునుగా మాపురోచనుజాబులు.

సుయో—ఏల యీతనితో వాగ్వాదము? అపరాధస్థాపకునకుఁ బ్రత్యుత్తరమిచ్చి మాటలాడెదవె?

విదుర—రాజేంద్రా! ఈభీష్మాదులుపడుచున్న సంతాపము నీవుఁ గన్నులుండి చూచుచున్న నెఱుఁగుచుంటివి. యౌవరాజ్యాభిషేకమునకు మున్నటినాఁడు జరిగినకలహమును నీవుకోపగించినవెంటనె పుట్టినయతివినయమును మఱువలేదుగదా? యువరాజ్యమునకాశించి యప్పటికిఁ గార్యవాదులై యిచ్ఛకమొనర్చి వా[illegible] దుష్ప్రయత్నములెల్లనొనర్చి వారిచింతమునకు సిద్ధముచేసిరి. నీవెటును [illegible] దూరముగాఁబంపవనియెఱిగి నెలమాటకు మేమే యక్కడికిఁబోయెదమని [illegible] పాండవులు నిన్నును నీకొడుకుల నెడబాపుటకోర్తురా? కావున వారే మేముపోయెద మనిపోయిరి. ఇట్లైరి. అధికధర్మాత్ములై, మహోపకారపరులై, శరణాగతరక్షకులై యున్నపాండవుల కిట్టిపాటుకలుగఁగలదని నేనమ్మను. ప్రత్యక్షుని దర్శనములిన్నియున్నందున విధిలేకున్నది. ఇదియంతయుఁ యువరాజ్యమునకై యొనరించిన దుష్కృత్యము. ఇంతయయ్యు నాయువరాజ్యము మాత్రము దైవములభింపనీయడు. వింటిమిగదా యేవురు పురుషులు నొకస్త్రీయు దగ్ధులౌట? ఆపురుషులలో నొకడు పురోచనుఁడయ్యెఁగదా? పాండుకుమారుడెవ్వడో యొక్కడు చావుదప్పియుండవలయునుగదా

ఆందరు—(సంతోషమునభినయింతురు).

శకుని—(స్వ) ఇదియే నాదుఃఖము.

సుయో—(శకునివైపునఁజూచును)

ధృత—ఆహా! ఇదియొక్కరును యోచింపమైతిమి విదురా! ఈక్షణమున నాశ్వికుల నాయితపఱుపుము. దేశదేశములకుఁబంపుము. పాండవుఁడొకఁడైననున్నఁజాలు. సౌబలా! నీనడవడియందు మిక్కిలి సంశయాస్పదమై యున్నదనుటకు సందేహములేదు. ఇంతవఱకెల్ల నీవును, సుయోధనుఁడునుత్తరవాదులై యుండగలవారు. కానిండు ఇందుకు సరియగుప్రత్యుత్తరము మీరివ్వఁజాలరేని, ఈపాండవులసంతతము గాలించుపాపము మీతలనేయుండుగాక. ఆచిక్కగల పాండవేయుఁడెట్లు జరిగినదియుఁ జెప్పఁగలవాఁడుగదా? చూతము.

(యవనికపడును).

పాంచాలీ స్వయంవరము.

ప్రథమాంకము-ద్వితీయరంగము.

శకుని-ఇల్లు

శకు—(ఆలోచించుచు) ఈదశరూప గూఢకము నేనెంచినదేమగునా? ఇంకేమయిన నుండునా? అట్లుగాకున్నఁ బాండవులెల్ల బ్రతికియేయుండి యేదోయగమ్యమయిన సంవిధానమునకై ఈదశరూపుని నిట్లాడించియుండవలయు. ఈతంటింతవచ్చిన నీసుయోధనునికింక నిద్రపట్టదు పరితాపముమాన్పను. పాండవులుం బ్రతికియుండుట యెన్నటికైననుండునా? కాలినశవము లెక్కడరావలయు? బ్రతికియుండినవారేల ఇక్కడికిరాకుందురు? రెండేండ్లనుండి వారిపొలకువ తెలియంబడకుండునా? నా యూహయేనిశ్చయము.

(ప్ర: సుయోధనుడు)

సుయో—మాతులా! నీవాత్రిపునాకుండంగా నాకేమికొఱత? ఈప్రయాసమున నే లగ్న మేర్పఱచినట్టి పింటిని, యౌవరాజ్యమునకు.

సీ॥ ఆజన్మశాత్రవులై యున్న వారల పెరడంచుటకింత దారిగలిగె।
బకంబరాతిరిసన్ను ఖాడించు పాండవహృదయాశల్యంబు హరింపఁగలిగె।
ధరణిపసంఘలోనసరి లేదునాకన్న యనుపమవిఖ్యాతి తనరఁగలిగె।
మోదంబుతలఁగంగఁ జేఁదప్పియుండిన యౌవరాజ్యాభిఖ్యాతి యడ
రఁగలిగె।

తే॥గీ॥ మాతులాయిది యెల్లనీమహిమగాదె।
మేలుఘటింపఁజాలు పాంచాలపుత్రి।
యింకమనసారసనువరియించెనేని।
చాలునాభాగ్యమునకెందుసాటిగలదె॥

పోవుదమురమ్ము. (నిష్క్రమింతురు.)

(ద్రుపదపురియుద్యానము.)

[ప్ర: కోకిల, మేనక, కృష్ణభార్గవి వనవిహార మొనర్చుచు.]

(అనుబంధము 2.)

కృష్ణ—అమ్మా! ఆకమలాకరము మనోహరముగానున్నది. దానిగట్టునఁ గూరుచుండు దమురమ్మ.

అందఱు—(పోయికూర్చుందురు.)

కృష్ణ—ఆహా! ఎంతస్వచ్ఛముగనున్నదీ నీరు (అని నీటియొద్దకుబోవ.)

మేనక—అమ్మా! ద్రౌపతీదేవీ! ఆనీటికంతసమీపముగాఁబోయెద వేల?

కృష్ణ—మేనకా! నాకేమీతరాదనియెంచితివా?

మేనక—ఎంతవచ్చియున్న నేమి జారిపడినప్పుడు కాళ్లకుచీరచుట్టుకొన్న నదేపోతగా? కోకిలాదేవి! చూడుము మీకూతురు నీటికెంతసమీపమునకుపోవుచున్నది. సాహస కార్య మొనరింపవలయునన్న ముంగాలు పెట్టినడుచుచున్నది.

కోకిల—కృష్ణా! పోకుమిక్కడరమ్మ.

కృష్ణ—అమ్మా! యీమేనక మిక్కిలిభీరురాలు. ఎదిచూచినను దానికిఁగొండగాఁదోచును నీవును నదిచెప్పినట్లేయాడెద వేల?

మేనక—అమ్మా! ఎంతధీరత్వము నీకూతురికి ఒకనిమిషమూరకుండదు. ఒకచోటగాలిడి యుండదు. ఎంత పెద్దవారినైనను హాశ్యములాడుటకు కాస్పదమయ్యెనా మానకహాశ్య మాడును.

కృష్ణ—చాలునులేవే మేనకా వర్ణించి వర్ణించి యుగ్గడింపసాగితివి. అమ్మా! యీమేనక యిష్టప్రకారము ప్రవర్తింపవలయునన్న మనముమాటలుమరచి మూగలుకావలయు.

(అనుబంధము 3)

కన్నులెప్పుడుమూసుకొనియుండవలయు చెవులతో నొకమాటవినరాదు.

మేనక—ఈపదునాల్గేండ్లయీడునకే యీవెలది ఎంత నేర్చినదమ్మా! యీమె కెట్టిమగడు రానున్నాడో!

కృష్ణ—అవునులే. అంతేమియోచింపకుము నీమగనికంటె నెవరిమగండయినను మేలుగనే యుండును.

మేనక—చూచితివమ్మా? ఈయన దుడుకుతనము. ఉదయమునుండి సాయంతనము వరకునిట్లే.

కోకిల—కృష్ణా! ఊరకుండుము. ఇట్టిమాటలాడరాదు. మేనకా! సాయంకాలమయ్యె. ఇంకను నాయెఱుకసానిరాదెయ్యె.

మేనక—ఈయుద్యానవనమునకే పిలిచికొనిరమ్మని పంపియుండలేదా? ఇంతలోననే రాఁగలదు. అమ్మా! ఆయెఱుకతచెప్పుసోదె నేనెందును వినియుండలేదు. అంతటి నైపుణ్యమును నంతటి భూతభవిష్యత్ జ్ఞానమును నావనితకెట్లుఁగలిగెనో?

కోకిల—మేనకా! అదియయిన సదుత్తరముచెప్పిన నానందింతును. తనయకుఁబదునాఱు నిండె. యౌవనమునిండ నారంభించె. ఎందెందువెదికినను ననుకూలవరుఁడే తోఁపకున్నాఁడే. అయ్యో! అర్జునునకివ్వవలయునని నాకెంతభిలాషముండెను. అంతయు వితయయ్యె.

(అనుబంధము 4.)

మేనక—అమ్మా ఎన్నిమాఱులో యోచించితిమే చేదప్పిపోయినపదార్థమెట్లు మరల లభింపఁగలదు? అర్జునుఁడుకాకున్న మఱియొకఁడాయె. మొన్ననే ధృతరాష్ట్రునొద్దనుండి బ్రాహ్మణుఁడువచ్చియుండెఁగదా దుర్యోధనునకీకన్నియ నడుగుటకు? నాకేమో యది యనుకూలమైనచోటనియే తోఁచు. ద్రౌపదీదేవీ! దుర్యోధనుని బెండ్లిచేసికొనుము.

కృష్ణ—చాలునింకూరకుండుము.

మేనక—ఏమమ్మా యతఁడేమిసామాన్యుఁడా? గొప్పరాజుకుమారుఁడు వాఁడేయిప్పుడు రాజ్యమంతయు నేలుట. ముందుయువరాజుకానున్నాఁడు. కొన్నాళ్లలోనే రాజ్యమును రాఁగలదు. సుందరవిగ్రహుఁడు. ఏమిటఁదక్కువ?

కృష్ణ—ఏమిటందక్కువకాకున్న నీవేచేసికొనుము.

మేనక—చూచితివమ్మా?

కోకిల—కృష్ణా! ఊరకుండుమిదిసరికాదు.

కృష్ణ—చూడు మఱియెవరినెవరినో పెండ్లియాడుమనుచున్నది.

మేనక—నేనన్నదితప్పా ఆధృతరాష్ట్రువీఁటనున్న యందఱి రాకొమరులపటములు మొన్నఁజూడలేదా? వారేమైనారు.

కృష్ణ—ఇంకనీమాటలాడకుము ఆపటములఁజూచితిమిగదా? అందులో నెవ్వఁడో సూతసుతుఁడంటివే వానినైన నేనంగీకరింతుఁగాని యాధార్తరాష్ట్రులఁగాలితోనైనస్పృశింపను.

కోకిల—ఛీ! ఆమాటనకుము మేనకా! వారురాజపుత్రులేయగుదురుఁగాక నిరపరాధులైన పాండవుల దుర్యోధన, కర్ణ, శకునుల లక్కయింట దహింపఁజేసిరని మనమువినలేదా?

వారెంతకైనఁదగినవారుకదా అట్టివారి సంబంధముచేయుమంటివా ? కృష్ణ యన్నమాట నిక్కము. వారుకాలిచేనైన స్పృశింప నర్హులుగారు.

ఉ॥ వంచనయుక్తదురాకృతము వైరము నిండఁగఁ బాండుపుత్రులన్ ।
మించినమారిరకృత్యమునమృత్యువు చేరఁగఁలక్క యింటఁగా ।
ల్పించిరికారవుల్లగముభీతిలవారలుకృష్ణయన్నయ ।
క్లించఁగఁగాలనైనస్పృశింపఁనర్హులుగారుభామినీ ॥

మేనక—అయిన మీయిష్టము.

కోకిల—ఆతప్పిపోయిన పాండవుఁడెవ్వఁడో, యెందున్నాఁడో, అదియున్నాళ్లయ్యెఁదెలియక్కుదిగదా ? అతఁడర్జునుఁడైయుండరాదా ?

మేనక—అతఁడర్జునుఁడైయుండిన నిన్నినాళ్లు తనబాణానలమున ధార్తరాష్ట్రశుష్కవనము దహింపక దాగియుండనా ?

కోకిల—అర్జునుఁడుకాకున్న నింకొరుఁడైనను బాగుగనేయుండెఁగదా ? ఏమియు వారిపొలకువ తెలియకయున్నదే ?

(లోపలధ్వని "గద్దెవినరే" యని)

మేనక—అదిగో యెఱుకతవచ్చినట్టున్నది. ఆచోటఁగూర్చుండము.

కృష్ణ—భార్గవీ ! వీండ్రుమగలచింతలోఁబడి గద్దెయడిగెదరు మనకదివలదు. అందుబోయి వన వినోదములఁజూతమురమ్మ.

భార్గవి—ఏలమ్మా ! వీరేమిమాటలాడెదరో విందము. ఇందేయుండము. ఈయెరుకసాని మిక్కిలి సమర్థురాలని యూరందఱును చెప్పుచున్నారు.

[ప్ర: ఎఱుకసానిఁపాడుచు]

(అనుబంధము 5)

కోకిల—రమ్మా ఎఱుకసానీ కూర్చుండుము.

ఎఱుకసాని—సోదెడుగుతావమ్మ.

కోకిల—అవును.

ఎఱుక—బియ్యం శేర్లు పండ్లుదచ్చిన వక్కాకు తెచ్చిపెట్టూ. యీవుల్లమట్టూ.

కోకిల—(అన్నియునిచ్చి పుడుకజేపట్టును).

ఎఱుక—కొల్హాపురమ్మ, కొల్హాపురమ్మ, అలంపూరమ్మ, జోగులమ్మ, హాసూరమ్మ, రావమ్మ, రావమ్మ, నామచ్చులోనిండవమ్మ, ఓళవ్వా, నీవెగద్దెడుతవా ! నన్నే శెప్పమంటవా ?

కోకిల—నీవే చెప్పుము.

ఎఱుక—అమ్మో-యమ్మా. కొల్హాపురమ్మతోడునీకు పెద్దచింతమ్మా. పెద్ద-చింతమ్మా. యేమిచింతని అడుగుతవా, శెప్పమంటవా, మొగోణిచింతమ్మా. మొగోణిచింతమ్మా.

మేనక—అట్లన్న నేమి ?

ఎఱుక—తన మొగోణిచింత కాదమ్మా. (యోచించి యోచించి) ఓహో ఓహో కొల్హాపురమ్మతోడు శెప్తగ చిన్నబిడ్డ ముద్దుబిడ్డమ్మా. అవునంటే అవునను. కాందంటే కాదను.

మేనక—అవును లే.

ఎఱుక—అవునమ్మా ముద్దుబిడ్డకు మొగోణిచింత. ఓళమ్మ. ఆ రేండ్లనించి యీ-చింత పుట్టిందమ్మా అవునంటవా ? అలంపూరమ్మ అలంపూరమ్మ వక అయిదుమందిలో అనుకుంట్వి కదమ్మ. వాండ్లువద్దన్నారమ్మ. కాదు. ఆహా హా వద్దన్లేదమ్మ కానాక్రిరుండా పోయినారమ్మ. కాదు. కాదు. కొల్హాపురమ్మ. వాండ్లుసచ్చిపోయుండారమ్మా.

కోకిల—అందు అూనా ?

ఎఱుక—కొల్హాపురమ్మ. కొల్హాపురమ్మ. అంధరుపోయిండారమ్మ. అవుతే వగరు ముగిలిండారనుకొంతారమ్మ. కల్లమ్మ. కల్ల. కొల్హాపురమ్మ శెప్తాది. అందఱు పోయుండారమ్మ.

కోకిల—హా దైవమా.

ఎఱుక—బయపడాకొల్లమ్మ. నీబిడ్డ మంచిబాగ్యవంతురాలమ్మ. అంతకంటె మంచిమొగోణ్ణి పొందుతాదెమ్మ. మీరుయెవరినో శేసుకోమంటిరమ్మ మీరెవర్ని వద్దంటిరో వాడే మొగుడౌతాడమ్మ. దొడ్డవాడమ్మ. బవుదొడ్డవాడమ్మ. దొడ్డరాజ్యం వస్తాదమ్మ. యెంత సంపతమ్మ. యెంతసంపతిమ్మ ?

మేనక—వాఁడెవఁడు ఎక్కడనుండువాడు ?

ఎఱుక—నాకే మెరికెమ్మ. మీకేదెల్సునమ్మ. ఓళ్లమ్మ. ఆతూర్పులోవుంటుడమ్మ. బలే బలే బలగమమ్మ. పేరు శెపమంతవా ? కొల్హాపురమ్మ. పేరెట్లశెప్పదమ్మ. మొదటి అచ్చరం శెప్తందమ్మ. కొల్హాపురమ్మ. స"—ద" రెండుచ్చనామ్మ. రెండు వేగ్లమ్మ కడచ్చరం "న"

మేనక—తెలిసె నిజమే అయిన వాఁడు మిగులదుర్మార్గుఁడనియు దనయన్నదమ్ముల ద్రోహ చేఁజంపినాఁడనియు నందురే ?

ఎఱుక—కొల్హాపురమ్మ. కలమ్మ—కల్ల. కడుపుగాక పుట్టించిండారమ్మ. మానుబావుడమ్మ. మానుబావుడు.

కృష్ణ—ఏమి వెఱ్ఱిపట్టినదే మీకు? ఎఱుకసానీ! వారడిగినదియట్లుండనీ. నేనొక్కటియడిగెద చెప్పుము. (పుడుకపట్టును)

ఎఱుక—తాల్లో. ఆ అమ్మదై పోనీ.

కృష్ణ—అయమ్మది అయిపోయినది. చెప్పుము నేనిప్పుడేమనుకొన్నానో మనసున?

ఎఱుక—కొల్హాపురమ్మ. నీకు మొగోణిచింత.

కృష్ణ—ఎవరిమగనిచింత.

ఎఱుక—అదేమిట్లడిగెదవు. నీమొగోణిచింతేగా?

కృష్ణ—కాదే యిట్టియబద్ధములు చెప్పకుండ నీమగడు నీనోటిపైఁ జెప్పిన నెప్పుడుకొట్టు వాడని నాప్రశ్న

ఎఱుక—బాగాయమ్మ. నీకువక మొగోడుచాలడమ్మ.

కృష్ణ—తుంటవా యిట్టిమాటలాడెదవా?

(లోపలఁగొమ్మున్నవని).

మేనక—అదిగోరాజుగారిసావరీ. యీసరోవరమునకు వచ్చునట్లున్నది.

కోకిల—అయినఁబోవలయు. యెఱుకసానీ రేపుమరలమాటలాడుదము.

(అందరు నిష్క్రమింతురు.)

—:ప్రథమాఙ్కము సమాప్తము:—

శ్రీ

పాంచాలీస్వయంవరము.

—:o:—

ద్వితీయాఙ్కము-ప్రథమరంగము.

ద్రౌపది యంతిపురి.

[ప్ర: ద్రౌపది-మేనక]

ద్రౌప—మేనకా! ఈతాపమెట్లింకసహింతును?

మేన—తనయా! ఒకకలకై యింతపరితపించువారి నెందైనఁగంటిమే? మొన్న నాయొఱ కతవచ్చి యూరకగద్దెచెప్పినందున నాకలవరమునకే యిట్టికలవచ్చెను.

ద్రౌప—కాదే మేనకా! ఆకలలోఁజూచిన మనోహరాకారుని నెందెదుఁజూచియుండలేదే. అహ్యో! అట్టివాఁడు నాకెట్లులభింపవలయు?

మేన—ఇదేమమ్మా! కృష్ణా! నీవెందరికోబుద్ధిచెప్పుదానవె? నీకాయిట్టియవివేకము. కలలలో నెన్నిదోపపదార్థములబ్బినట్లుండును అవియల్ల నిక్కవములౌనా? చూచిన వారందరు భయపడునట్లు నటించెదవు. నీచిత్రమోహముచూచి, నేనప్పుడే మీతల్లిదండ్రులయొద్దకు దాసింబంపితి. నింతలోననే వత్తురూరడుము.

ద్రౌప—హా! మేనకా! ఎంతతాపమయ్యెనే! ఏన్నఁడు నెఱుఁగఁగదె? హా! మనోహరా! (మూర్ఛిల్లును).

మేన—హా! కృష్ణా! కృష్ణా! (అనిమూర్ఛిల్లియున్న ద్రౌపదికి శిశిరోపచారములు చేయును).

(ప్ర: ద్రుపదుఁడు కోకిల.)

ద్రుప }
కోకి } కృష్ణా! కృష్ణా!

(అనుబంధము 6.)

ద్రుప—ఈయర్ధరాత్రమున నిట్టియుత్పాతమెట్లుపుట్టెను?

మేన—రాజేంద్రా! నేనునిండే శయనించియుంటిఁగదా? "హా"యని యీకృష్ణయెట్టేలేచి పలవరింపసాగె. కలలోనొక్కసుందర విగ్రహునిగాంచెనఁట. అట్టివానినేనెన్నఁడు చూతునని దుఃఖించె, వికారవిధమున వర్తింప మీకుఁజెప్పనంపితి. ఇపుడుమూర్ఛిల్లి యున్నది.

కోకి—ఏమివైపరీత్యము! నాథా! శీఘ్రకాలముననే యీతనయకుఁ బరిణయముకావింప వలయు. కృష్ణా! కృష్ణా!

ద్రౌప—(కన్నులువిచ్చి) ఏమమ్మా!

(అనుబంధము 7.)

కోకి—మాయమ్మా! ఇట్లేలఁజేసెదవె? కృష్ణా! నీవుమూర్ఛిల్లితివేల? నేనెట్లదిసహింతును.

ద్రౌప—అమ్మా! నాకుఁగొంచెము నిదురవచ్చుచున్నది ఊరకుండుము (కన్నుమూయును).

ద్రుప—కోకిలా! బాధపెట్టకుము నిద్రపోవనిమ్ము.

మేన—అమ్మా! నేనుమన్మథపూజయొనర్పఁ బదార్థములు సేకరించెద.

(నిష్క్రమించును).

కోకి—నాథా! ఇంకెట్లుచేయవలయు?

ద్రుప—ప్రాణేశ్వరీ! తెలిసె పాండవులలో నొక్కరివరింపవలయునని నాకును, నీకును, నీకృష్ణకును బూర్ణభిలాషముండె. లక్షాగృహదహనముపిదప నొకడెవ్వడో పాండవేయుఁడు మనియున్నట్లు తెలిసి యంతయూరడిలియుంటిమి. అటుచావుదపిఁపోయిన

-వాఁడు ధర్మసుతుఁడనియు, నతఁడును మృతిజెందెననియు నిన్ననేకదా మనకుఁదెలిసె. అది యీకృష్ణవిన్నకతమున నీయవస్థజనించె.

కోకి—నాథా! లోకమునలేనిపాండవు లెక్కడనుండిరాఁగలరు? వున్నవారిలోననే చూడవలయుఁగదా! సుయోధనునకొసెంగెదమని ధృతరాష్ట్రునకే చెప్పిపుత్తుము.

(అనుబంధము 8.)

ద్రుప—ఏమీ! మహాక్రూరచిత్తులనియు, ద్రోహవర్తులనియు, నీవేమెంతో దూషించుచుంటివే?

కోకి—మనమువిన్న వృత్తాంతములఁబట్టి వాఁడు ఘోరకృత్యమొనర్చినవాఁడని యాభంగి మాటలాడుచుంటి.

ద్రుప—ఇపుడేమైన నందుకుభంగముకలిగెనా? పాండవులు తామే లక్కయిల్లుకట్టించుకొని కాల్పించుకొనిరా?

కోకి—ఆమాటకుఁగాదు నీతోఁజెప్పఁగూడదనియేయుంటిని. చెప్పిననేమియుదోషములేదు. యిప్పటికొక రెండునెలలముందీయూరికొక సోదకత్తెవచ్చియుండె. దానిప్రభావ మూరంతయునగ్గింప నేనుంబిలిపించితి. మనసుననున్న యభిప్రాయములన్నియు నా యెఱుకతవల్లించె. ఆసుయోధనుఁడు నిరపరాధియనియు, నాబిడరూఢిగాజెప్పె. నమ్మకున్న విధిలేకున్నది.

సీ॥ పురివారలెల్లన మృతముజెందెడురీతి
నెఱుకచెప్పెడునొక్క యెఱుకసాని।
మహిమతోనటు మొన్న మనపేటికరు
దెంచియున్నవృత్తాంతము విన్నయంత।
నాసోదెతకత్తెనె నారామసీమకుఁగడఁగి
రప్పించితిఁగద్దెయెదుఁగ।
వచ్చియమ్మెఱుకతయచ్చెరువొంద
నాయెంచినవిషయంబులెల్లఁజెప్పె।

తే॥గీ॥ ఏప్రరును బాండవులుగతజీవులనుచు।
నీకసుయోధనుండపరాధమేలుగడనుచు।
నెంతయు త్రికాలవేదినీ యింతి చెప్పె।
దానినమ్మితిమదిని నే బ్రాణనాథ॥

ద్రుప—బ్రాంతా! ఇట్టిసోదెలకు బ్రాలుమాలితివా? ఎంతటి యవివేకము. ఇట్టిసోదెలు నిజములగునా? ఎన్నటికినివమ్మకుము. ఏలుకతయంట? సుయోధనుడు నిరపరాధి యని చెప్పెనంట? ఆసుయోధనుడే యావేషమున నేలవచ్చియుండరాదు.

శా॥ భ్రాంతసోదెలనంగ నెట్టివెలుకల్పాటింపగాజెల్లునె।
యింతీనీకు వివేకశూన్యతగదాయీగద్దెలంబట్టియా।
కుంతీపుత్రులకా సుయోధనుడు చేకూర్పందు సహాయ్యమం।
చెంతెయాతడు దోషముద్దలపడం చీమాటలనమ్మితే॥

కోకి—చాలులెమ్ము నాథా! నీచందము సుయోధనుడే యేలుకతయైవచ్చినా అంతశ్రద్ధి దానవా?

ద్రుప—అదియెట్లయిననుండనిమ్ము! కర్తవ్యము నారయుదము. సుయోధనుడునువలదు ఏయోధనుడునువలదు. రాగలమాసమున కృష్ణాస్వయంవరము చాటింపబంపెద. రాజులందరుంజేరగలరుగదా? ఈకృష్ణయే, కనులారదిలకించి యభీష్టవరుని బడయుగాక.

ద్రౌప—హా! మనోహరా! హా! (అనికలువరించు)

ద్రుప—ఈబిడకు మంచివిదురమందు నోసంగవలయు నేవైద్యునిరప్పించి తెచ్చెద. నీవుప చారము చేయుచుండుము. (నిష్క్రా.)

(అనుబంధము 9.)

(యవనికపడును).

ద్వితీయాంకము—ద్వితీయరంగము.

(ఏకచక్రపురిలో బ్రాహ్మణునియిల్లు.)

[ప్ర: జరాయువు, హేమ, (కుశల, దీపకులు తోట్లలోదూగాడుచు) ప్రక్కన భావాని (కుంతి)]

హేమ—పంచాంగముచెప్పుకొను బ్రాహ్మణులకు మనకుశరీరదార్ఢ్యమేటికి? యుద్ధమాడవలయునా?

జరా—యుద్ధమాడవలసివచ్చినప్పుడాడ నేవలయు. శరీరదార్ఢ్యము చాలనికారణమునఁగదా యందఱును మమ్ముబెదరించుచున్నారు, సామర్థ్యమే యొకటియున్న, మనకెంత గౌరవము? ఎంతజ్ఞానమహాత్మ్యమును, విద్యాపటిమ యునుండినను, నల్పసత్త్వులవుట వలన బలిష్ఠులగువారికంతయు మనము భయపడవలసివచ్చినది. ఆసామర్థ్యమేయున్న, నెట్టిస్థితిలోనుండియుందుమో?

హేమ—ఇదినీవొప్పినపని. ఇట్లున్నప్పుడు నేనెంతచెప్పినను వీఁడువినునా? పోనీ నీవు సింహపురమునకుఁబోయెదనంటివే, ఎప్పుడుపోయెదవు?

జరా—నాలుగైదు దినములలో నేఁబోవలయు.

హేమ—నాథా! నీకేమియు మనకుశలయొక్క చింతయేయున్నట్టులేదు? చూడుమీ తన్వికి పదుమూడేఁడులు నిండుటకుఁజొచ్చె. ఎవరైనఁజూచిన బిడ్డతల్లియనునట్లున్నది. ఇన్నాళ్లకును వివాహముకాకున్న నెట్లు?

(అనుబంధము 11.)

జరా—ఏమిచేయవలయు? వెదకుచు నేయున్నామే, వరుఁడెక్కడను లభింపలేదు.

హేమ—ఎక్కడనైన, నెట్టివానినైన నొక్కవరునిదెచ్చి వానికిఁగట్టి మనభారము వాపుకొనకున్న నెట్లు?

జరా—భారమువాపుకొనుటకని పనికిరానివానికి ముద్దుకుమారిం గట్టుమంటివా? ఎన్నటికిని నాచేతగాదు.

ఉ॥ ఆరయఁబ్రతుకంటెను బ్రియంబుగముద్దొనరించి యెంతయుం।
గూరిమిఁబెంచిరాజిలిన కూతురిని నెట్టివానికైనఁగట్టినా।
భారముదీఱెనంచుఁదలపంగలనె యిఁక నెన్నఁడైనఁజే।
కూరగనిమ్ము మంచివరుఁగూర్చెదఁద్రిమ్మరిదేశమంతయుం॥

మొన్న నెంత ప్రమాదమగుచుండెఁజూడుము. ధారాపురముననున్న వానికిమాట యిచ్చుటకుంటిమే. కొంచము కాలవిళంబముచేసినందునఁగదా వానికిఁజూపు తక్కువగుట తెలియవచ్చె. గ్రుడ్డివానికింగట్టుచుంటిమే.

హేమ—ఔనుసరె: మతియేదోయొక విధానమున శీఘ్రముగా నొనర్పకున్న నింతలోనే యీకన్య సమర్తాడిననెట్లు?

జరా—మరియుమేలయ్యె. మగనికి మిక్కిలి యనుకూలమయ్యె.

హేమ—అయ్యోనాథా! ఏమి మాటయందువు? మనబ్రాహ్మణ్యమేటఁగలయదా? తరువాత నెవఁడైన మగడువచ్చునా? వాడు వృషలీపతి యనిపించుకొనఁడా?

క॥ సుతయీడుమీఱెనేనా।
గతికిఁ బ్రాహ్మణ్యమేఁటఁగలయదెపిదపన్ ।
బతియబ్బ నతఁడు వృషలీ।
పతియనఁగానెందుఁదెగడఁబడఁడేనాథా॥

జరా—వృషలీపతి యయినవెంటనే కులమునకు బాహిరమగునా? ఏమోశాస్త్రములని యంగలార్చెదముకాని వానియర్థమే తెలియలేక తప్పుదారిం బోవుచున్నారము. బ్రాహ్మణులకు మాత్రమే కన్యా వివాహమే దేవుడు వగదెంచి యున్నాఁడు మిగిలిన యన్నిజాతులవారును యువతీవివాహముల నొనర్చెదరుగదా? వారేమిచెడినారు? పెండ్లిలోఁబానుపని యొకయంగము నాల్గవ దినమునఁబెట్టి గర్భాదాన ఖండ చదివెదరే, ఏమిదానియర్థము? మొదటినుండియున్న యువతీవివాహము నెవరోనిష్కారణముగా నిషేధించి యవాచ్యకష్టములకుఁ బ్రాపైనబాలా వివాహము నాదరించినారుగాని దానియందు దోషమింతైనఁగలదా?

సీ॥ బ్రాహ్మణజాతికే బాలావివాహ
మేదేవుని వలనవిధింపబడయెఁ।
గన్నియయువతిగాఁగలగినంతనె
దోషగరిమఁజెందుట కేమికారణంబు ।
పెండ్లినాలవనాఁడు వెలయింపఁబడు
పానుపనునాగమంబునకర్థమేమి ।
యెన్నిదేశములనో యొసఁగుఁగా
యువతీవివాహము ల్చెడిరోకోవారలెల్ల।

తే॥గీ॥ నేమిమాటయెందో యెట్టికాలముననో।
యెట్టిసంకటములో పుట్టుకతనఁ।
బఱఁగియుండెఁబోలు బాలావివాహంబు।
దుఃఖదంబుశాస్త్రదూషితంబు॥

హేమ—మనమొక్కరమే లోకమున కరుదుగాఁ బుట్టియున్నారమా? అందఱు నేల బాలావివాహములనే చేసెదరు?

జరా—"గతానుగతికో లోకో నలోకః పారమార్థికః" అనుమాటవినమా?

హేమ—ఇట్లందఱు నాచరించు పథమును మనమతిక్రమింప వలయునా?

జరా—గుణమున్నయెడలఁ గావలసినభంగి సేతుచ్ఛేదమొనర్పనే వలయు. నేఁజెప్పెద వినుము. నాల్గు దినములలో సింహపురికే పోయి పోయెదను. అందున్నట్లు విన్నవరుఁడు సురూపుఁడుగాను ననుకూలుఁడుగాను నుండి యెక్కువ వరదక్షిణకాశపడకయుండెనా యంగీకరించెద. లేకున్న నేనిట్లె యీకన్యం బెంచెద. ప్రౌఢ యయిన పిదపఁ దగినవాఁడ వశ్యమేతించి వివాహ మాడఁగలఁడు. దురాచారసేతుచ్ఛేదనమున కెవఁడైన నొకఁడేర్ప డవలయుఁగదా? నేనేయిందుకుఁ బూనెద. అప్పుడు వరదక్షిణలకు హారదక్షిణలకు శివదక్షిణలకు శవదక్షిణలకన్నిటికిఁ గుఠారమెత్తినట్లగును. కాలక్రమమున గుణాగుణములఁబరిశీలించి యందఱునాదరింతురు.

[ప్ర: పతాకుఁడను తలవరి.]

పతా—అయ్యో! జరాయువయ్యా! ఏంటికయ్యా నీవీపొద్దు శీటీవేళ పోటికిరాలేదు?

జరా—పతాకా! వృత్తాంతమేమి?

పతా—పెద్దోళ్లంతా గలిశింద్రి, శీటీలు దీశినూసిరి. రేపుమీయింటిశీటివశ్శింది, మీదివంతు శెప్పిరమ్మనుకొని పెద్దోళ్లు పంపిండారు.

అందరు—హా! దైవమా? (అనిమూర్ఛిల్లుదురు).

పతా—అయ్యో! మిడికేదేల. దైవమా అన్నాలె, భూతమా అన్నాలె, నేనేమోశెప్పిండాను. మామిందమాట్లె పాయ్యొస్తానయ్యా రేపుమీదివంతు. మీదీవంతు. మీదేవంతు. తప్పాకండి. (నిష్క్రమి).

భవాని—(ముందటికివచ్చి) హేమాంబమ్మ! ఏమీ వృత్తాంతము? ఎంతసంతోషముగా మాటలాడుకొనుచున్నవారు, మీవంతన్నమాటకే యిటుశోకింతురేల. వంతేమి?

హేమ—భవానిదేవీ! మేమేమిచెప్పఁగలము? ఇక్కడికామడ దూరములో బకుఁడను క్రూరరాక్షసుఁడున్నాఁడు. వాఁడుకొన్నిదినములక్రిందట నీయేకచక్రపురి నంతయు జనహీనంచేసి భక్షించి పాడుచేయుచుండెను. జనులందఱేకమయి వానికిజెప్పుకొని దినదినమును బండినిండ భక్ష్యాదులును బండికి కట్టిన జీవములను ఇంటికొకమనుష్యుఁడును సమర్పించునట్లు సమయమొనర్చినారు. ఈదినము మాయింటి వంతువచ్చినదఁట. నాథా! మనమేల దుఃఖింపవలయు. ఇదతీఱరానిపని. పతివ్రతలెల్లఁ దమకు సుమంగలీమరణము వచ్చునాయని కోరుచుందురు. నాకింక నీలోకమున నుండు కార్యమేలేదు. ననుజేపట్టినందుకు వంశమునిలుచుటకొక కొడుకును కన్యాదానపుణ్యము వడయుటకొక బిడ్డను గంటివి. అవశ్యము నేను దానవున కాహారమయ్యెద.

(అనుబంధము 12.)

జరా—అయ్యో! తన్వీ! ఇట్టిచందమునీకుఁదగునా? నీవులేకున్న నేనీచిన్నవాండ్రఁ బాలింపఁజాలువాఁడనా? మాతా పితృలిరువురిలో నొకరు మృతిజెందనే వలయునన్న గొన్నిచోట్లఁదల్లిపోవుటయే మేలగుట నిశ్చయమే, అదిచిన్నతనమున బిడ్డపాపలుకలుగకుండినప్పటిమాట. బిడ్డలుపుట్టి పెద్దవారైనపిదప వారిపోషణకుఁ దండ్రియేమియు శక్తుఁడుగాఁడు అప్పుడు తండ్రి పోవుటయే మేలు. నీవు యోచింపకుము. నేనే యాయసురకు నెఱయయ్యెద. కొడుకుబిడ్డలఁబోషించుకొనుచు సుఖముండుము.

(అనుబంధము 13.)

హేమ—నాథా! నీకునమస్కరింతు నీమాటనకుము. వేళకు బిడ్డలకింత కూడుపెట్టఁగలను గాని యాకూడుతెచ్చుశక్తి నాకుగలదా? కూటికిసంపాదనవలదా నను క్షమింపుము. ఇదినాచేతగానిపని. నేనేపోయెద.

జరా—ప్రాణకాంతా! ఇది మొఱకుదనమని నేనెంతు. నీకొడుకప్పుడే చదువరియైయున్నాఁడు, కావలయునన్న నిప్పటినుండియే సంపాదనకర్తుడుగానుండఁగలఁడు. సంపాదనకెట్లు కొదవగలుగు? నేఁబోవుటయే యుక్తము. కుమారా! నీకీయీడునకే సంసృతిక్లేశము కలిగినందుకు మాత్రము వగచెదను.

(అనుబంధము 14.)

నీవింతశాస్త్రపరిచము వడసితివి కదా? ఇంకఁదర్కశాస్త్రము మానుకొనుము. అదిగో నామిత్రుడు ఆనకాచార్యుఁడు గొప్పశిల్పకారుఁడు. వానియొద్ద నీతెలివికారుమాసములలో నాశాస్త్రపాండిత్యము వడయఁగలవు. ఎక్కడెక్కడి రాజులును బ్రకృతము

సౌధములఁ, జంద్రశాలల, దేవాలయముల, నధికముగా నిర్మించుచున్నారు. ఆమూలమున నీకుఁబుష్కలధనార్జన మగును. బ్రాహ్మణుఁడనే, అట్టిపని నేఁజేయవలయునాయని సంశయింపకుము అందువలనఁ బాపమేమియును లేదు. జనులగౌరవనాశనమునకాస్పదమయిన యీమూర్ఖత్వమువిడువవలయు. నాయాజ్ఞ నియోగించి యావిద్య నేలువుము.

హేమ—నాథా! మఱియు నీమాట మానవే. నీవాయసురునొద్దకుఁబోవు టయుక్తము. చెప్ప నేవలసివచ్చినఁజెప్పెదను. నీకాపదగలిగిన, నేను సహగమనమొనరించుదానఁగాక మనియుందునా? అప్పుడీబుడుతలు మాతాపితృల నిరువురంబోవఁగొట్టుకొన్నవారగుదురే. ఊరక మాతనుమాత్రము పోవఁగొట్టుకొననిమ్ము.

జరా—హా! దేవీ! నీవునాకెంత సంతాపముదెచ్చుట కుంకించితివి.

దీప—జనకా! మాతయాడిన విధానమున నీతిగలదు. నామాటయింతవినుండు నేఁబోయెద నాయసురనొద్దకు.

జరా
హేమ } రామరామ! ఇట్టిదియుంగలదా?

దీప—నామాటసాంతముగావినుఁడు. నేఁబోయెద. నాకుబాహుబలము మెండగుటఁజేసి ఎట్లయిన నాయసురతో యుద్ధమొనరించి, వానినేలకుందేఁగలనని ధైర్యముకలదు.

జరా—కుమారా! దీపకా! సామొనరించి సేకరించిన బాహుబలసంపదవలన నిట్టియాహా పురుషిక జనించెఁగాని, యయ్యయో! యాయసురయెక్కడ నీవెక్కడ? అజగజాంతరమే? చూచితివా? తన్వీ! వ్యాయామబలమెట్లనిపించుచున్నది?

దీప—మీరుపూర్తిగా నామాటవినరే. ఒకవేళ నేవానిజయింపలేకపోయి మృతిఁజెందినను, మీకుదక్కువగాదు. మీరిరువురు సుఖమున్న నాయట్టికొడుకుల నెందఱినోపడయవచ్చును. ఒకవేళపుట్టకున్నను, కూతురుగలదుగదా? దౌహిత్రసంతతియే వంశవృద్ధి కావచ్చును. నాకింకడ్డమాడకుఁడు. నేనేపోయెద.

(అనుబంధము 15.)

కుశల—పితరులారా! సోదరా! మీమాటలేవియు యుక్తములుకావు తల్లిమృతిఁజెందిన జనకుఁడన్నట్టు సంసారమే భంగగతిఁజెందు. జనకుఁడుగతించిన నిరువురను బోవఁగొట్టుకొన్నవారమగుదుము. ఇకనీవన్ననో, ఈయీడునకే విద్యాధికుఁడవనిపించుకొని, విత్తార్జనమునకు సిద్ధముగానున్నాఁడవు. నిన్నుఁబోవఁగొట్టుకొని మనపితరులు దౌహిత్రులకు వేకరుచుండవలయునా? వార్ధక్యమున సంరక్షణము లేకుండవలయునా? ఇకనావిషయము యోచింపుఁడు. నేనెట్లును బరులస్వత్వమును. మీయింటనుండఁగలదాననుఁగాను. మఱియొకరింటికేగుటకు మాఱుగా బకునింటికేపోయెద. సంశయింపకనన్నంపుఁడు.

(అనుబంధము 16)

జగా—హా! దైవమా! ఎట్టిగతి తెచ్చితివి? కుమారీ కుమారులారా! అంటినంబాలుగాఱు ముద్దుపాపలమిమ్ము గోలుపోయి మేముమనియుందుమా? పోవలసివచ్చిన మేమాలు మగల మిరువురుముంబోయెదముగాక, మిమ్మంపుదుమా? ఈమాటలాడకుండు.

(అనుబంధము 17.)

భవా—బ్రాహ్మణోత్తమా! మీయింటవసించియున్న నాలుగుదినములలోనే మీగుణగణములు గుర్తెఱిగి మిక్కిలి కృతపరిచయులమైయున్నారము. మీసంతాపము నేజూడజాలనా. కేవురుకొడుకులున్నారు. వారిలోనొకరి నేనంపెద.

జగా—అయ్యో! అయ్యో! అమ్మా! అగునాయీమాట? పూర్వజన్మమున నెట్టిపాపములు చేసియుంటిమో యిప్పుడిట్లనుభవింపుచున్నాము. మాయేకచక్రపురికిని మాకును బకునకును దప్పదు. ఏపాపము సెఱుంగనిబీదల మిమ్ముంగోలుపుచ్చి రాగలజన్మమున నింకెంతనుభవింపవలయునో?

భవా—అయ్యా! సంశయింపకుము. నామాటవాటింపుము.

హేమ—అమ్మా! వారునీకన్న కొడుకులేయగుదురా?

భవా—హేమాంబా! నీవడిగినమాట యర్థముంగ్రహించితి. నూర్గురుకొడుకులున్నను, దల్లికిభారముకాదు. కావున నాకొడుకుచావునకు నేనోడంబడుదునన్న, నేఁగన్నవాఁడాయని నీవుసంశయింపవచ్చును. అమ్మా! నిక్కముసచించెదను. నాకొడుకొక్కఁడు మహిబలిష్ఠుఁడు. బకులు, గరుడులు, క్రౌంచులు వానికొకలెక్కలోనివారుకారు. వాఁడా బకుని నిరభ్యంతరముగ నిర్జించునని నిమ్మకదా పంపెదనంటిని.

జరా—అమ్మా! నీపుణ్యముగు నూరకుండుము. ఆమహాసురుని మానవుఁడు నిర్జించువాఁడా! అదిగాక యీపురివారెల్ల బకునికి దినమొకరముగా మనఃపూర్తిగా సమర్పించుకొనుటకు సమయమొనర్చినారము. పోయినవాఁడెవఁడుగాని యుద్ధమునకుపక్రమించెనా వాఁడు చచ్చుటయట్లుండనిమ్ము ఊరంతయుఁదర్వాత నాయసురనాశమొనరించును. ఆపాపము నాయపకీర్తియు మాకుఁగలుగు.

భవా—అయ్యా! నాకుమారు బాహుసత్త్వము నేనెఱుఁగనా? నీవించుకయు సంశయింపకుము.

జరా—అమ్మా! ఆమాటెత్తకుము. నీవింకొకసారియట్లంటివా నీకునీపుత్రులయాన గలదు.

భవా—(స్వ) అయ్యో! ఈబ్రాహ్మణుఁడనర్థకరముగ నానవెట్టెనే.

దీప—(స్వ) ఈపితరుల సమ్మతింపఁజేయుటయే యసాధ్యముగనున్నదే. ఇప్పటికింకొక యుక్తి వెదకెద. (ప్ర) జనకా! నాకొకటితోచుచున్నది. మనలోనొక్కరెవరైనఁ

బోవవలయుననన్న నింతకష్టముగానున్నది. ఱేఁపుబండిపై మనము నలువురముంబోవుదము, నలువురును బలిగా నాయసురకు సమర్పించుకొని నాల్గుదినములవఱకు నింకొకరిని బాధింపవలదని చెప్పికొందము. “నదుఃఖం పంచభిస్సహ” యనియున్నదికదా?

జరా—భళిరేకుమారా! ఎంతయుక్తి చెప్పితివి? నీవిద్యయూరకపోవునా?

హేమ—తనయా! మాకెల్లనెంత సంతోషమునించితివి. సుఖముగ మనమెల్లరము మృతుల మగుదము.

కుశ—అన్నా! నీయట్టియన్న యుండవలయునుగదా. ఇది నాకును బరమప్రీతికరము.

(అనుబంధము 18.)

భవా—(స్వ) ఆహా! ఏమీదుఃఖము! వీరునలువురు జావనుద్యుక్తులై యిట్లు పెండ్లిసంతోషమున ననుభవించుచున్నారు.

జరా—అమ్మా! భవానీదేవీ! మాయాపదకై నీకుమారునైనఁ గోల్పోవనిశ్చయించిన నీధీరగుణమునకు మేముకృతజ్ఞులమయితిమి. మాకెవ్వరుబంధువులు లేరు. ఱేఁపు వివిధభక్ష్యాదుల నాయసురకై చేసి మేముకంఠపూర్తిగ భుజింపవలసియున్నది. నీవును నీకుమారులును మాకుఁబఙ్క్తిభోజనమీవలయు. నేనేమి విశేషమైన యాస్తినార్జించిన వాఁడగాను. ఏదోయీయిల్లును మాకుటుంబమునకుఁ జాలినంతవృత్తియును నున్నది. మీరును బీదబ్రాహ్మణులరు. మనఃపూర్తిగ నీధనమాన్యముల మీకొసంగెద. ఈయింటనేయుండి కారుణ్యమున మాయందఱపారలౌకికక్రియలనెఱవేర్చి సుఖముండుఁడు. ఱేఁపు బరునకు మీవంతువచ్చినప్పుడు నీయిచ్చవచ్చిన కుమారునిబంపెదవఁటలెమ్ము.

సీ॥ పరులకై తెగువనీపట్టినీనొంచినయుపకార
గుణమెంతయొప్పునమ్మ!
యరయనద్భుతమునీకరుణామహత్వంబు
సన్నుతింపఁగమాకుశక్యమమ్మ॥
ఱేఁపునీసుతులతోఁనేపారమాయింటనోగిపఙ్క్తి
భోజనంబొసగుమమ్మ!
నాస్వత్వమెల్లనీనందనులంగీ
కరింపవారలకుబోధింపవమ్మ॥

తే॥గీ॥ ఈగృహంబునీయిల్లుగానెంచవమ్మ।
యొనరఁబుత్రులతోనిందేయుండుమమ్మ।
నెమ్మిఁగడమాటయింతమన్నింపుమమ్మ।
మాకుసద్గతిఁగలిగించిమనుపుమమ్మ॥

భవా—(స్వ) హా! దుఃఖము. (ప్ర) బ్రాహ్మణా! మీద్రవ్యము నాకొడుకులాశింపరు నీయిచ్చవచ్చిన ధర్మకార్యముల కొసంగుము.

జరా—ఇదియేనాయిచ్చవచ్చిన ధర్మకార్యము. నీకొడుకులురానిమ్ము.

వెలుపల ప్ర: పాండవులు బ్రాహ్మణవేషమున.

"రామచంద్రాయనమః" యనుచు

భవా—(వెలుపలకువచ్చి కుమారుల నూరకుండమని సైగచేసి) కుమారులారా! ఆవైపునకుఁ బోవుదముకండు. చిత్రచరిత్రనంతయువచించెద.

(యవనికపడును).

—:0:—

ద్వితీయాఙ్కము-తృతీయరంగము.

(బకునివిడిదికిఁబోవుమార్గము.)

[ప్ర: (భక్ష్యములఁబండితో) దీపఁకుడు]

దీప—(బండిపైఁబోవుచు) ఇక్కడికిసంతోషమయ్యె. మావారుభక్ష్యభోజ్యములన్నియుఁ జేసిరి. అందఱమును భుజించితిమి. అపరాహ్ణము మీఱకుండ నసురఁజేరవలయునని సమయమఁట. మధ్యాహ్నమువఱకు దైవధ్యానమునకై తలిదండ్రులు దేవునింట సమాధిలోఁగూర్చుండిరి. ఇంతేచాలునని నాచెలియలిని మఱఁగించి యాబండిఁదోలుకొని వచ్చితి. మధ్యాహ్నమగుటకుముందె యసురయొద్దకుఁబోయెద. వానింజంపఁగలిగినా సంతోషమయ్యె.

(అనుబంధము 19.)

నేజచ్చితినా యదియు మేలయ్యె. ఎంతచెప్పినను మావారు వినకుండిరి. నేనువచ్చుట కొప్పకుండిరి. కావున నిట్లొనర్పవలసివచ్చె. నాభాగ్యమెట్లున్నదో చూతము. అయిన మాయయ్య యనుటలో, నేమృతుఁడనైతినేని యాయసుర సమయభంగముగా యుద్ధ మాడినందు కూరంతయుఁ బాడుచేయఁగలఁడని నుడివె. ముందుమాటకు దైవమున్నాఁడు. ఆయసురతోడ తొలుత నే, నాయుద్ధమితరప్రేరితము కాదనియు అందుకు నేమాత్ర ముత్తరవాదిననియు గట్టిగావచించెద. పిదప వానియిష్టము. (బండితోలుకొనిపోవును).

[ప్ర: శ్రీకంఠుడు (భీముడు).]

శ్రీక—ఆహా! నేనెంచినట్లేయయినది. మాతల్లి యాబ్రాహ్మణకుమారుని ధీరవాక్యముల నాశ్చర్యకరముగనుడివె. పదునైదేఁడులవాఁడుతానఁట, మహాసురుని సంహరించువాఁడఁట. ఇట్టిధీరులొక్క నూర్గురున్న నెంతదేశమునైన సాధింపవచ్చు. పైమాట కందులుంబోవుదమని తల్లిదండ్రులనూరార్చి వారు దైవధ్యాన మొనరించుచుండ వారిని కన్నుమఱఁగి తానసహాయుడై భక్ష్యముల శకటముందోలి తెచ్చెఁగా! ఇదేకొత్తబండి జాడయగుపడియె.

(లోపల దీపకుఁడదలించును).

శ్రీక—అదిగో పశువుల నదలించుధ్వని వినఁబడియె. (పోయి ముందుపోవుచున్న బండిని కలిసికొని) అయ్యా! దీపకావధానీ! మీతలిదండ్రులతో నేమియుజెప్పకయే యిక్కడికి వచ్చితివే.

దీప—శ్రీకంఠశాస్త్రిలు చూచితిరా, నాయుక్తి బాగుగానున్నదా? నేఁజెప్పియుండిన మావారు నన్నువిడుచుచుండలేదు.

శ్రీక—పోని! ఇప్పుడేమాయె. నీవువెనుకకుబొమ్ము, నేనీబండిపైఁబోయెద.

దీప—సరె మంచిపనియాయె. మీయమ్మచెప్పియుండవలయునే, ఆపాపము మాకెందుకు.

శ్రీక—మీకేమియుఁ బాపమురాకుండ నేఁగాపాడఁగలను. ఆయసురను జంచి చెండాడి వత్తు లెమ్ము.

దీప—నేనును వానినట్లొనర్పనే పోవుచున్నాను.

శ్రీక—అయ్యా! నీధైర్యమునకు మెచ్చితి. అయినను నిది సాహసకార్యమొక్కటియే కాక ప్రయోజనకారికాదు. పోనీ! ఆయసుర నాకంటె బలిష్ఠుడుగా నుండవచ్చునని యెంచెదవా?

దీప—నీకంటె బలిష్ఠుఁడుగానే యుండవచ్చును.

శ్రీక—నాకంటె నీవు బలిష్ఠుఁడవనియెంచితివా?

దీప—ఏమో తెలియదు.

శ్రీక—నీచేతులనిట్లిమ్ము (రెండు చేతులఁబట్టి) ఇదివిడిపించుకొనుము.

దీప—(చేతగాదు).

శ్రీక—పోనీ! యిప్పుడైనవిడిపించుకొనుము. (పండఁబెట్టి కాలుసేతుల నొక్కచేతఁబట్టును)

దీప—(విడిపించుకొనలేకపోయి) అయ్యో! నీశక్తి నాశక్తికంటె మిక్కిలి యెక్కువ.

శ్రీక—అయిన నీవురాక్షసునితో నెట్లుకొట్టులాడెదవు.

దీప—ఏమో నాగతికొలఁదిబోరెదను.

శ్రీక—నీకుదెలియదు, లెమ్మూరక యింటికిఁబొమ్ము. నేఁబోయెద.

దీప—అదియెన్నటికిని గాఁజాలదు. నేఁబోవనేవలయు.

శ్రీక—అట్లయిన నీతో సాంత్వనవాక్యములు పనికిరావు. (అని త్రాటదీపకునిఁగట్టి యొక చెట్టుఁనొద్దకుఁగొనిపోవ).

దీప—అయ్యో! నీపుణ్యము విడువుము. నీవునురమ్ము నేనునువచ్చెదను. అయ్యో! అయ్యో! (అని అఱచుచుండ మరుగున చెట్టునకుకట్టి బండితో ముందరికివచ్చును.)

(వెనుక యవనికనెత్త బర్వతారణ్యమున బకుని విడిదికనుపించును).

శ్రీక—(బండిదిగి) అబ్బ! అదియేకాఁబోలు నాకష్టాసురు నికేతనము. ఏమిశవ దుర్గంధము కలిగియున్నది. అయ్యోడకు నేఁ బోవలేను. కావలసియున్న వాఁడేయిక్కడికిరానీ. ఈభక్ష్యములు నాకు వారియింటఁదినినవి తనివితీఱలేదు (అని భుజింపసాగును). (లోపల గొప్పధ్వని) అదియా! దురాత్ముని ధ్వని. అఱవనీ (తినుచుండును). (లోపల "ఏలరా యింకనురాలేదు" అని గొప్పధ్వని) వచ్చియున్నాను, వచ్చియున్నాను (అని మిక్కిలి గట్టిగానఱచును).

[ప్రః బకుఁడు.]

బక—ఓరీ! దుర్మార్గా! నాయాహారము దినునంతదొమ్మ నీకుగలిగెనా?

శ్రీక—కొంచము తట్టుకొనుము శేషమింతయున్నది.

బక—రారా యీవలికి (గుద్దును).

శ్రీక—నిలుము, నిలుము. (అని తినును).

బక—(తాడనమొనర్చును) నేనెవఁడ నెఱుఁగుదువా?

శ్రీక—(భుక్తిముగించి యీవలకువచ్చి) ఇంకఁగావలసినంత మాటలాడుము).

(అనుబంధము 20.)

బక—ఏవఁడవురా నీవు!

శ్రీక—శ్రీకంఠశాస్త్రిగారు.

బకు—(కాలదన్ని) శ్రీకంఠశాస్త్రిగాడో, నేనెవడ నెఱుగుదువా.

శ్రీక—కాలమాసన్నమైన బకరాక్షసుడవు.

బకు—నాకాలమాసన్నమా ? ఎవరురా నిన్నంపినది?

శ్రీక—నీయమ్మ మిండలలో గొందఱు.

బకు—అహా ! ఏకచక్రపురివారికింత పొగరుగలిగెనా. ఇంకవారిగతి యేమౌనో ఎఱుఁగఁ గలరు.

శ్రీక—ఎఱిగియే యున్నారు.

బకు—ఏమెఱిఁగియున్నారు.

శ్రీక—ఈనాటినుండి తమపురము నిష్కంటకమాయెననియుఁ, జల్లగనిద్రవోవచ్చుననియు.

బకు—ఆహా ! దురాత్మా ! ఇట్లుమాటలాడెదవా (అని పట్టును).

శ్రీక / బకు } (పిడిగుద్దులతో యుద్ధమాడి కలబడి బకుని శ్రీకంఠుఁడీడ్చుకొనిపోవును).

[ప్ర: జరాయువు, కుశల, దీపకుడు, హేమాంబ.]

అందరు—బకనిగ్రహారి ! ఆబ్రాహ్మణునివలదు, వలదు, మమ్మెల్ల భుజియింపుము.

శ్రీక / బకు } (మరల రంగమునకువచ్చి గుంజులాడి బకుని శ్రీకంఠుడుక్రిందఁబడవైచి పైనగూర్చుండి సంహరించి ముద్దచేయును).

అందరు—శ్రీకంఠశాస్త్రి నీకుమంగళమగుగాక. రక్షింకంబోవుదము. మాఁయూరు నిష్కంటకము గావించి పుణ్యముఁగట్టుగొంటివి. నీయుపకారభారమయ్యె. బ్రాహ్మణా ! ఇంతబలము నీకెక్కడఁగలిగె. నీవేమో మహాఁయంశపురుషుఁడవు. దీపకా ! నీవు వూరికి శీఘ్రముఁగఁబోయి మంగళవాద్య పురస్సరముగఁ నూరివారినిరప్పునుము.

దీప—పోయి మంగళవాద్యములతో నందరిని పిలుచుకొనివచ్చి యదుకైఁ యందఱు శ్రీకంఠు కంఠమునఁ బుష్పమాలికవేయుదురు. కరతాళధ్వనులుచేయుదురు.

(అనుబంధము 21.)

—: ద్వితీయాఙ్కముసమాప్తము. :—

శ్రీ

పాంచాలీస్వయంవరము.

—————: o :—————

తృతీయాంకము—ప్రథమరంగము.

———

గంగానదీతీర అరణ్యము.

[ప్ర: బహుస్త్రీలంతో వినోదములాడుచు అంగారపర్ణుఁడు.]

(అనుబంధము 22, 23.)

(తరువాత ప్ర: పాండవులు, దశరూపుఁడు, అంగారపర్ణుని భటుఁడు వారినడ్డగించును,)

అర్జు—భటాగ్రణీ! ఇదేల మమ్మునడ్డగించెదవు.

భట—గంధర్వరాజుగారగు నంగారపర్ణులు స్త్రీసంఘముతోఁ గ్రీడ మొనర్చుచున్నారు. రాఁగూడదిక్కడికి.

అర్జు—ఈక్రీడ యెంత నేపుండును?

భట—ఇంతప్రసంగము మీకెందుకు? తెల్లవాఱువఱకు నుండినను నుండినదే.

అర్జు—ఈనదిదాటిపోవుటకు మార్గాంతరములేదే. ఉదయమువఱకు మేమిందేయుండవలయునా?

భట—కావలసియున్నఁ బడియుండవలయు. లేకున్న వెనుకకుఁబోవవలయు. ఎవరికోఱకు?

అర్జు—భటసత్తమా! ఈనది యంగారపర్ణుని స్వత్వమా.

భట—అదిగో ఇదియధికప్రసంగము. ఊరకావలఁబొమ్ము. మాటాడకుము.

శ్రీక—అదియే యధికప్రసంగమయిన, దీనికేమందువు? (అని మెడఁబట్టితోసియును).

భట—(మూడుమాళ్లు పొరలి క్రిందబడిలేచి) హా! రాజేంద్రా! కాపాడుము. కాపాడుము.

అంగా—(ముందటికివచ్చి) ఎవఁడురాయిక్కడని మాక్రీడకభ్యంతర మొనర్పవచ్చినవాఁడు.

భట—అయ్యా! మీవిధేయసేవకుఁడు.

అంగా—ఓరీ! సంజయా! నీవా ఇట్లేటికిఁబడియున్నావు?

భట—దేవా! కొందఱుబ్రాహ్మణులును నొకవిధవయు వనమునఁబ్రవేశమొనరింప నుద్యమింపఁగా మీయాజ్ఞ వారికిఁజెప్పితిని. వారుమిక్కిలి యాగ్రహించి యీవనము నదియు మీయంగారపర్ణుని యబ్బగంటా—తాతగంటా యని మాటలాడి, విజృంభించి వారిలోనొకఁడున్న పోతువంటివాఁడువచ్చి నన్నన్యాయముగఁజంపెను. అయ్యో! అయ్యో!

అంగా—ఎవఁడురా యాబ్రాహ్మణుఁడు. తనబ్రాహ్మణ్యము తన్నుఁగాపాడఁగలదని నమ్మియున్నవాఁడు కాఁబోలు. వానికి బుద్ధిగఱపెద. ఇదెవచ్చెద (లోనికిఁబోయి యుదుపులుధరించివచ్చి) ఓరీ! బ్రాహ్మణహతకులారా! మీకింతకావరమా! నాభటునెవఁడురా మోదియున్నవాడు. వాని ప్రాణములపై నంత నిరాశయా? శార్ధ్రపుతిండ్లఁదిని కండ్రక్రొవ్వెహెచ్చినదా? అంగారపర్ణుఁడన్న నింతతెలియకపోయెనా?

(అనుబంధము 24)

అర్జు—నీవంగారపర్ణుఁడవైతివి. జలపర్ణుఁడవైతివి. అహంకారపుఁమాటల ప్రేలకుము. మాటల మిగిలిరానిచ్చితివేని నీకన్నులనున్నక్రొవ్వు దిగునముకొనుము.

అంగా—దురాత్మా! నీవుబ్రాహ్మణుఁడవని నేఁబూజింతునని యెంచితివా? యీపొగరుకూతలకు కొనుమిదియే నీకుశిక్ష (అనిచెంపకువేయఁబోవ).

అర్జు—(తప్పించుకొని) అదిగాదు చూడవలయునది. ఇదిగోయిది (చంపకొట్టెను).

అంగా—దుర్మతీ! అయిన నిలువుము. (అని ధనవుచేబట్టి యుద్ధమునకు ప్రారంభించును).

(ఇరువురు ఘోరయుద్ధమాడెదరు).

అంగా—ఔరా! ఏమాశ్చర్యమిఁది? బ్రాహ్మణుఁడిట్టి విలుకాఁడుండునని యెఱుఁగ.

తే॥గీ॥ సురలలోశూరుతౌమహాసురులలోన।
నురుమహాసురవరులలోనున్నయట్టి।
కడిఁదివిలుకాండ్రపెక్కండ్రఁగాంచినాడ।
నిట్టియద్భుతకాండీరునెందుఁగాన॥

వీఁడుసామాన్యుఁడుకాఁడు. యీఇంద్రాస్త్రము పూని వైచెద. (వేయును).

అర్జు—వీఁడింద్రాస్త్రమువైచె. ఈ ఐంద్రబాణము రుచి నింతచూపెద.

అంగా—భళిరే! ఇతఁడు పరశురాముఁడా, లేక ద్రోణుఁడా, లేక రాజఋషియగు భీష్ముఁడా, వయస్సంతలేదే. వీరతప్ప నిట్టియస్త్రనైపుణి యితరులఁకుండునా? ఇఁక బ్రహ్మాస్త్రమునే యను సంధింపవలయు.

అర్జు—ఇతఁడసామాన్యాస్త్రలాఘవము గలవాఁడుగానున్నాఁడు. అదిగో! బ్రహ్మాస్త్రమో, యేదో యితరఁ దివ్యాస్త్రముఁ బూనునట్లున్నది. ఇంకఁదడయరాదు. ఈయాగ్నేయాస్త్రమున వానిదహించెద. (వేయును).

అంగా—(మూర్ఛిల్లును).

అర్జు—శ్రీకంఠా! వీనినెత్తుకొనిరమ్ము. మనయన్న శతానందునొద్దకు గొనిపోదము.

శ్రీక—(యెత్తుకొనివచ్చి) అన్నా! ధర్మతనయా ఆఁ—శతానందా! నీకీయంగారపర్ణుఁడొక కానుకగానుండ నీతమ్ముఁడర్పించుచున్నాఁడు.

అంగా—(స్వ) ఆహా! ఏమిది! "ధర్మతనయా" యనియె. అట్లయినఁ నతఁడర్జునుఁడుగానే యుండవలయు. అయిన లక్కయింటివారు దహింపఁబడరో? ఎంతసుదినము నేఁడు!

శతా—అంగారపర్ణా! బ్రాహ్మణులను నీవవమానోక్తులాడఁజనునా? అయ్యా! దైవము సృజించి యందఱకును స్వత్వముగానిచ్చిన నదిని బ్రాహ్మణులఁ బ్రవేశపెట్టనీయక నీవుతప్పొనర్చితివి.

అంగా—రాజేంద్రా! మీరు బ్రాహ్మణులరని యేలదాఁచెదరు. నీతమ్ముఁడు భీమసేనుఁడు "ధర్మతనయా"! అని నినుసంబోధనమొనర్చి యింతలోననే త్రిప్పుకొనియె. మీ వృత్తాంతమంతయు విదితమయ్యె. మీయశము మాగంధర్వలోకమునను నిండియున్నది. అట్టిమీరు లాక్షాగృహమున హతులైతిరని వినుటకు నపారదుఃఖము మాకెల్లఁగలిగి యుండె. మీయట్టివారి కట్టిదుర్మరణము కలుగనేరదని మమబోంట్లందఱు ననుకొంటిమి. అదియేనిక్కమయ్యె. ఇప్పుడు నను నిర్జించినవాఁడర్జునుఁడగుట యెఱుఁగనయ్యె. సమానుఁడగు వానితో యుద్ధములభించినందుకు సంతసించితి. జితుఁడనైతినని యించుకయుఁ జింతింపను.

సీ॥ సరిగానమున్న నాశక్తి నీయనుజుండుమాయించుటకుఁ
జింత సేయనయ్య!
యరిదివిలాక్షుఁడైన యర్జునుతోఁబోరుటన్నాకుఁగీర్తి
యుంచెంతునయ్య!

కనుగానకున్న నాగర్వంబుమాన్పటహితమంచుమదిని
నూహింతునయ్యా।
తారతమ్యముమాని తలరిన నాకిట్టిశిక్షమేలంచు
యోచింతునయ్యా।

చెలఁగినానామమింకఁద్యజంతునయ్యా।
యెంచి చిత్రరథాఖ్య వహింతునయ్యా।
రోపి సౌశీల్యమే మదినుంతునయ్యా।
మీకు మిత్రుఁడనై యింకమింతునయ్యా॥

నన్నీయర్జునుఁడు నిర్జించెనని యించుకయుఁ జింతింపనని మున్నేయంటిఁగదా? జనమునఁ గ్రీడించుచున్నందునఁ బ్రమత్తతతో మీయట్టివారి నన్నిమాటలాడి నాకాశిక్షతగినదే. అట్లాడి మఱియు నదే యంగారపర్ణ నామంబుధరించియే రోప. ఆగ్నేయబాణమున దగ్ధుడనైయున్నందునఁ జిత్రరథనామంబింక గ్రహించి న. అర్జునా! నీవునాకు సఖుడుగానుండవలయు.

ఆనతిమ్ము పోయివచ్చెద. (నిష్క్రా).

ుకంతా! ఎప్పటికైనను నీవలననే గుట్టుబయలుపడుట. ధర్మతనయాయని యంగారపర్ణుఁ డెఱుఁగునట్లో నర్చితివి.

కురా! సంతోషమున జ్ఞాపకముమరచితి. ఇందునకేమివచ్చెను.

కా! ఇంకేలగుట్టు. సుయోధనునకు యువరాజ్యమగువఱకే కదా మీరు గూఢభంగి నెంచినది. ఇప్పుడింకేమి సంశయము. వానికి యౌవ్వరాజ్యమువచ్చి దాదాపున మాసములు కావచ్చె.

శరూపా! కానిమ్మేమియవసరము. ఈదివ్యదేశము లెన్నఁడు చూడవలయు. పవద్గిరి దర్శించి దివ్యక్షేత్రములఁబూజించినంతనే యీబ్రాహ్మణ వేషముల మాను

ి నేనిట్లే యిప్పుడేపోయి మీవృత్తాంతమును, మీరుయుద్ధమునకు రానున్నవృత్తాం ం హస్తిపురిలోఁబ్రకటించి యల్లకల్లోలము చేయుదునా?

లదు. దివ్యదేశయాత్ర ముగియనిమ్ము. తర్వాతఁ జూచుకొందము. నీవును మావెంట

గ్యము. (అందరు నిష్క్రా).

—:0:—

తృతీయాఙ్కము-ద్వితీయరంగము.

—:0:—

పాంచాలపురివీథి కుమ్మరియిల్లు.

[కుమ్మరి యిద్దరుభార్యలు పాత్రెచేయుచుందురు.]

1వ భార్య—సూడి సూడి సారెసక్కగదిరగలేదు. సక్కబెట్టు.

2వ భార్య—నీవుసరిగ్గా తిప్తేగదా. సొట్టి సొట్టి తిప్తే సరిగ్గా యెట్లాతిరిగినీ.

1వ భార్య—వోశెబడవా. మన్నిక్కడెయ్యె. తగ్గిపొయ. మాటలుమాత్రం ఆడుతావు.

2వ భార్య—వోముండా! నీవెవరే నన్నసేకి. నేసేయను. నువ్వేసేసుకో. (అని కోపముతో దూరమునుండును).

ప్ర: గుండప్ప.

గుండప్ప—(స్వ) యోహో యిద్దరు కొట్లాడినట్లుండాది. ఇద్దరుకలిసి నాపని పాడుసేస్తిరి. యెవరు సెయ్యాలె? మా అబ్బ

2వ భార్య—వయ్యా! సూడె. ఇదినాకుపనిసెప్తాది. తాను సేయలేక.

1వ భార్య—ఇదిసూడు. పనిసేయక కూకోని పనిపాడుసేసింది. నువ్వుయేమి అనవు. దీనికి దిమాకు.

2వ భార్య—యింకోసారిఅంటె సెప్పెత్తికొడ్తా.

1వ భార్య—ఓయమ్మల్లాల యంతదిమాకురా దీనికి. మొగుడొచ్చాలకి మిడిసిపడ్తాది. నూతాము యవరడ్డమువస్తారో (అని పొరకతో గొట్టును).

2వ భార్య—ఓనాసయితీ. నీకెంతపొగరే. వయ్యా! సూడే దీన్ని సావమొత్తు.

(గుండప్ప ఏమియుననలేక దిక్కులు చూచుచుండును).

నాబట్టా! నీవుదిమాకు నామీద పీతి—పీతియనేది ఇదేవా? సూడినాయేటు (అని 1వ భార్యను పొరక చేటతో పలుమారు కొట్టుచుండును).

గుండప్ప—తాలరె-తాలరె-సాలునులె-సాలునులె (అని విడపింపబోవ, వారిద్దరు వానిని మొత్తుదురు).

1వ భార్య—యేమి సాల్లేఅంటె. నాయం తీర్చమంటె కాతగాక సచ్చిండాడు. మేమే కరిసేసుకొంటాముపో (అని యిరువురును మన్ననలుఅడిగికొని సమాధానమగుదురు).

గుండప్ప—వవ్వా! (అనినవ్వి) ఇదిమంచితమాస. ఇంక నాపొణానికే వస్తాది.

(అనుబంధము 25.)

గుండప్ప—పోయిందిపోన్లే. ఏమె! మనవూర్లో రాజుబిడ్డ కిట్టమ్మ సొయమ్మరము సాగిండాది. యెక్కడముంటో రాజులు, గొప్పోళ్లు వచ్చిండారు. దిగేకి సోటులేనేలేదు.

యిద్దరు—వయ్యా! మనముపోదామే సొగ్సుసేసుకొని. మాకుసీరలు సొమ్ములుయీవె.

కొమారుడు—నాయన్నా! నేవస్తానే; నాకుమోటారుబండి యిప్పించె,

గుండప్ప—యివన్ని యాడత్యావలె. కాసులె. బువ్వకులె.

(అబంధము 26.)

[ప్ర: పాండవులు, గుంతి, దశరూపుడు]

దశ—(స్వ) ఈపురిలో గృష్ణాస్వయంవరమఁట. ఎక్కడెక్కడిరాజులు వచ్చినిండి యున్నారు. కూర్చుండుటకైనఁజోటుచిక్కదు. అదే కుమ్మరియింటమాత్ర మున్నట్టి న్నది. పోవుదము (పోయి).

శతా—అయ్యా! మాకింత చోటునిత్తువా?

కుమ్మ—అయ్యో! యాడుందయ్యాసోటు? మహామహావాళ్లే అల్లాడిపోయినారు. అదిగాక మేముకుమ్మరోళ్లము. మీరు బ్యామ్మలు. ఈలోగా బ్యామ్మలు వక్కరితోనూ కలరే.

శతా—అయ్యా! నిజమే. బ్రాహ్మణులు కొంచ మితరవర్ణములవారి నీలోపల దూరపు చూపు చూడనుఁ బ్రారంభించినారని వింటిమి. అదియెక్కడనో యేరాజ్యమునసనో. అట్లుచేయుట దేశమునకే యశ్రేమము. మేమట్టివారముకాము. ఇంత వండుకొనను బండుకొనను జోటుమాత్రమిచ్చిన నొకనాఁడుండి పోయెదము.

కుమ్మ—వసే! ఈ బాపినోల్లకు సోటిత్తాము. ఆదొడ్లో సిద్దంసేసీవే?

భార్య—యాడుండాది దొడ్లోసోటు. జంగమయ్య యీసందెకొచ్చెల్యా. వాల్లక్యాడ సోటుసూపాలె.

కుమ్మ—వున్నంతలోనే సూసుకొందాము, పో అక్కడుండే కుండలు తీపో.

భార్య—నువ్వేపో, నేనుయిక్కడ సూసుకుంటా.

కుమ్మ—సూస్తివే. నీకు దిమాకు తన్నులుపడుతావుండాలె. పోతావా లేదా?

భార్య—(గొణుగుకొనుచు లోపలికిబోవును).

(పాండవులు లోపలఁబ్రవేశించి కూరుచుందురు).

కొమ్మ—ఎక్కణ్ణించి వచ్చిండారయ్యా మీరు?

శతా—అయ్యా! మాది బహుదూరదేశము. పర్వతానకు బోవుచున్నాము. అయ్యా! నీపేరేమి?

కొమ్మ—అయ్యా! నాపేరు గుండప్ప (నమస్కరించును).

శతా—గుండప్పా! యీయూరిలో నింతసమ్మర్దమున్నదే. ఏమివిశేషము?

గుండప్ప—అయ్యా! మారాజోల్లపిల్ల కిట్టమ్మకు సాయమ్మరం సాగింది. ఎక్కడెక్కడ ముంటోజనాలు వచ్చిండారు. అయ్యయ్యో రాజోళ్ళంటా, యెయ్యింటికి వచ్చిండారు, యెక్కడసోటులేకుండావుంది.

శ్రీక—ఏయేరాజులు వచ్చియున్నారు. నీవేమయిన నెఱుఁగుదువా?

గుండప్ప—అయ్యో! అయ్యో! ఆబడ్డికొడుకులపేళ్ళు యెవరికితెల్సు.

శ్రీక—హస్తినావతినుండి దుర్యోధనుఁడు మొదలైనవారు వచ్చియున్నారా?

గుండప్ప—ఎవరోనయ్యా—వకరనిచెప్పేదా, ఎందరోవచ్చిండారు. వకవూరునుంటి నూరు మంది వచ్చిండారంట మరియొకవూరినుంటి నలబైమంది వచ్చిండారట. అయ్యా! నాకుపొద్దౌతాది నేనుపోతాను, కొంచము వుశారుగామాత్రం వుండండి, మీకు యిల్లు పట్టేకితెలుసునా?

శ్రీక—ఏమీ! యిల్లుకట్టుటకా?

గుండప్ప—కాదయ్యా యిల్లు. యిల్లు పట్టేది?

శ్రీక—యిల్లెట్లుపట్టవలయు?

ఉపేంద్ర—గుండప్పా నీవనుట విల్లా—ధనువు? (సౌంజ్ఞచేయును).

గుండప్ప—అదే. అదే.

ఉపేంద్ర—ఏలడిగెదవు?

గుండప్ప—మఱియేణ్ణుంటో వచ్చిండెరాజు కయ్యానికి తయారై వచ్చిండాడంట, కిట్టమ్మ తన్ను శేస్కోకుంటే లడాయికే వుంకించి వూరంతా దోసుకోపోతాడంట. మాతలారి పెద్ద సాటించిండాడు. వూరంతా యిల్లు అమ్ములు సిద్ధంగావుండాయి కావల్సినోల్లకంతా రాజోడే యిండ్లు యిస్తాడు. మాయింటికి నాలుగైదు వచ్చిండావి.

ఉపేంద్ర—ఉండనిమ్ము. అంతకువచ్చినప్పుడు మాకును విండ్లిత్తువఁటలెమ్ము.

(లోపల వయ్యాయని ధ్వని).

గుండప్ప—ఇదిగో వస్తానే. అయ్యా పొయ్యేశొస్తా. బద్రంగావుండండి.

(నిష్క్రమి).

శతా—మిక్కిలి సంరంభమున్నట్లున్నది. ఎవరుందు రాయుద్ధకాంక్షులు?

శ్రీక—మనదాయాదిరండాపుత్రులే యుండవలయు? ఇంకెవరు? అన్నా! మనమును రేపు స్వయంవరగృహమునకుఁబోవుదము. ద్రుపదపుత్త్రి యెవరిని వరించునోచూతము. యుద్ధము తటస్థించెనా మనమును యుద్ధమాడి యాకన్నియంగ్రహించి నీకువివాహ మొర్చెదము.

శతా—కుమారా! నాకువివాహ మొకటియే యిప్పుడుకొదువ.

శ్రీక—అదేల కారాదు?

శతా—తమ్ముఁడా! నీవౌచిత్య మెఱుఁగక మాటలాడెదవే. ఇపుడు మనమున్న స్థితిలో రాజ్యమా? ఇల్లా? వాకిలియా? భార్యనుగట్టుకొని యెందుండవలయు?

శ్రీక—ఏల? ద్రుపదునికేమి దారిద్ర్యమా? కొన్నాళ్లు వానియింటనేయుంటిమి.

శతా—స్త్రీవిత్తోపజీవులఁగమ్మంటివా? ఆమాటనుకుము. మనముద్దేశించినయాత్ర జరిపి హస్తిపురికిఁబోయి మనకురాఁదగిన స్వత్వము పుచ్చుకొని పిదప వివాహయోచన చేయుదము.

శ్రీక—(గొణుగును)

శతా—తమ్ములారా! మనమెల్లరము నలసియుండుటచేఁ దొలుత నే రెండుదినములిందే యుండవలయునని యెంచియుంటి. ఇపుడో ఎవరో యధర్మభంగి మోరల్ల గజబిజి యొనర్పనున్నారని వినినందున మనమును దగినసాహాయ్య మొనర్పవలయునని యిప్పుడే యుద్దేశించి స్వయంవర మహోత్సవము నెఱవేఱువఱకు నిందేయుండఁ దలంపుగంటి. అయిన నొక్కమాట మీరు నాకొసంగవలయు. మీరెవ్వరుగాని నన్నడుగక స్వయంవర గృహమునకుఁబోరాదు. ఇందుకొప్పితిరా యిందుందము. కాకున్న నేఁడేభోజనము పిదప వెడలి పోవుదము.

ఉపేంద్ర—అన్నా! నీయిచ్ఛకు వ్యతిరేకమున్నదా? అవశ్యముల్లే పోకయుండెదము.

శతా—శ్రీకంఠా! నీవును వచమీవలయు.

శ్రీక—ఒకవేళ స్వయంవరగృహములోనే కలహముజరిగిన మనమేల పోరాదు?

శతా—అపుడందఱమును బోవుదముగదా.

శ్రీక—అదిజఱుగునా లేదా తెలుసునొనుటకై యందేపోయియుండి వినోదములైన నేల చూడరాదు?

శతా—అనుజా! అక్కడికి దుర్యోధనాదులు వచ్చియుందురనుట నిక్కము మనముపోయిన వారివలన గుఱుతింపఁబడుదుమనుట యింతకంటెనిక్కము. వారినిఁజూచినంతనే మనకుఁ గోధము పెఱుఁగుననుట మఱింతనిక్కము. అప్పుడు నిక్కముగా స్వయంవరగృహము కదనరంగము కాఁగలదు. అటులౌట మనముందుకార్యములకు విఘాతము.

సీ॥ అచ్చోటికి సుయోధనాదులుతప్పకచనుదెంచురనుట
నిశ్చయముగాదె।
మనమందుఁబోయిన మమువారుగుఱుతించుసరణిమఱింత
నిశ్చయముగాదె।
మఱి వారిగన్నంత మనకుఁగోపముగల్గుచంపమింకింత
నిశ్చయముగాదె।
వారు మనము చూడ ఘోరయుద్ధమవుటభయమంతకంటె
నిశ్చయముగాదె।

తే॥గీ॥ అప్పుడేమానోతలఁపరేయసమయమున।
ఘనస్వయంవరగృహమెల్లఁగదనరంగ।
మౌచునల్లోలకల్లోలమగునుగాదె।
యదిహింతబోనెతలఁపోయుఁడనుజులార॥

శ్రీక—ముఖ్యము దుర్యోధను నాయువుదొడ్డది. వానికి బ్రహ్మయిచ్చిన యాయువుగాదు. నీవిచ్చినది. అయినను గానిమ్ము. నీయిష్టము.

ఉపే— (అనుబంధము 26)

శ్రీక—(కోపమున నిష్క్రమి).

శతా—వీఁడింతైనఁదెలిసినవాఁడుకాఁడు. వీనిఁగాపాడుకొనుట ప్రయాసముగానున్నది.

ఉపే—ఏమిచేయవచ్చునన్నా! అంతదౌరాత్మ్య మొనర్చినవారి శిక్షింపకూరకుండ వలయు నన్న మనస్సు తిరుగఁబడుచున్నది.

సీ॥ గరమున జలమున నురగంబులను జంప నుంకించుటకు
నోర్చియుండలేదె।
యుండినవాడుమ మ్ముడికింప నాకర్ణు నంగరాజుగఁజేసి పొంగలేదె।

పొంగనిమ్మనియోర్చి పోవనిచ్చిన మమ్ముఁబోరిఁబోరి
హింసింపఁబూనలేదె।
పూనుటకాక యాపురిమముఁగాల్పఁబేర్చినలక్క-
యిల్లునిర్మింపలేదె।

తే॥గీ॥ అగ్రజా యానృశంసునేమనఁగవచ్చు।
నూరకేవానిదుష్కృతికోర్చియోర్చి।
వేసరితిమిక్లైయేవేళగాసికోర్చి।
యుండవలెనన్నమనసెట్టులొప్పఁజెపుమ॥

కుంతి—నిక్కమయ్యా! దేశకాలములు విచారింపవలదా? ఒక్కరినొక్కరు శిక్షించువారా దైవముశిక్షింపవలయుఁగాక. (యవనికపడును).

—: తృతీయాఙ్కము సమాప్తము :—

శ్రీ

పాంచాలీస్వయంవరము.

—: o :—

చతుర్థాఙ్కము-ప్రథమరంగము.

(ద్రుపదు నంతఃపురము)

[ప్ర: ద్రుపదుఁడు, మంత్రి, సేవకుఁడు, గుడ్డలమూటలతో]

ద్రుప—మంత్రీ! ఇది యేమాశ్చర్యము? ఈపనికిరాని గుడ్డలుకాక యీయూరఁగాని యీ దేశమునఁగాని బహుమానార్హమయినగుడ్డలే లేవఁట. మాకోకిల వీనిఁజూచి యసహ్యించుకొనియె.

మంత్రి—దేవా! ఏమనిచెప్పవచ్చును. చీనాయన పారశీక దేశములనుండి వచ్చుచున్న గుడ్డలు మనదేశపువారాగ్గువయని కొనసాగిరి. మనదేశముననున్న తంతువాయులు పనుల మాను కొనిరి.

ద్రుప—అయిన దీనికేమి చేయవచ్చును ?

మంత్రి—నే నానాఁడే మీతోఁజెప్పితినే, పరదేశవస్త్రములకు సుంకము వేయుట మేలని మీరది నాగరికలక్షణము కాదంటిరి.

ద్రుప—నిక్కమే! సుంకము వేయకున్న మానె మనదేశపువారు వానిఁగొనకున్నఁజాలదా.

మంత్రి—అదియుంజెప్పితిని. మనదేశమువారి నితరదేశ వస్త్రములఁగొనకుండ నిర్బంధపెట్ట వలయునని అందునకు "మనకేమియక్కర? జనులయిష్టము. ఏదియగ్గువగానున్న దానింగొనుకొందురని" యుపేక్షించితిరి.

ద్రుప—అదియు జ్ఞాపకమునకువచ్చె. ఈవిషయమై ముందుయోచింతము. స్వయంవరకాల మున కొదువకున్నమానె పది యేఱవనాగవలికైన మంచియుడుగరలీవచ్చు. విజ్ఞులను, జక్కనిపనివాండ్రను నయిన కువిందులను బిలిపించి యమూల్యములయిన పట్టు సరిగవస్త్ర ముల నొకయిరువదివేలు నేయింపనాజ్ఞయిడుము.

మంత్రి—దేవా! కువిందులు మాత్రావశిష్టులైయున్నారు. జ్ఞానాధికులెక్కడనున్నారు? పనివాండ్రెక్కడనున్నారు? వారిపనిముట్లెక్కడనున్నవి?

ద్రుప—అదేల ?

మంత్రి—ఏమనిచెప్పుమును? అగ్గువబట్టలెల్లెడలఁ బ్రబలి వారిగట్టివస్త్రముల నడుగువారే లేనందున నానాటికి వారు క్షీణగతిఁజెంది మగ్గములుగట్టిపెట్టి, కొందఱు కృషీవలులైరి. మఱికొందఱది యవమానకరమని దేశాంతరములకుఁబోయి కార్యాంతరప్రవిష్టులైరి. ఇంకఁగొందఱు భైక్ష్యవృత్తితో జీవించుచున్నారు.

ద్రుప—ఆహా! ఇంతేనని తెలియనైతి.

(అనుబంధము 27.)

పోనిమ్ము ఉన్నవారినే పిలిపించి వారివారి మగ్గములఁ బనులుచేయుట, కేర్పాటులం చేసియయినఁబదార్థముల నెల్ల మనమే కొనునట్లొనర్పుము.

మంత్రి—రాజేంద్రా! అట్లయిన నందఱికిని మగ్గములుసయితము మనమే యిప్పించవల యును.

ద్రుప—వారియున్నమగ్గము లేమాయె ?

మంత్రి—కొన్ని యెలుకలు, కొక్కులుకొట్టి పాడాయెను. కొన్ని వానకాలమున నన్నము పారియ క్రిందికాయె. మఱికొన్ని పిల్లవాండ్ర గుజ్జుమాటలకుఁజిక్కి పాడయ్యె. ఇంకఁగొన్ని—

ద్రుప—చాలింపుమింక వినఁజాల. మనయశ్రద్ధయే యీయనర్థములకు మూలము.

మ॥ పలుమార్గంబులఁ బోక పౌరజనముల్వాంఛించు సద్వస్తువుల్ ।
బలునాణెంబుగఁ జేసి యర్థతతి సంపాదించి జీవించుచుం ।
గులవృత్తుల్వ లఁగింప కెల్లపనులందుం జాణులై యున్నవా ।
రలఘుం గూడుఘటింపదన్న మఱియీరాజ్యంబు తప్పేగదా ॥

ఇందుకుఁ బ్రతిక్రియ యొనర్పనేవలయు. ఉన్నట్టుండి విదేశవస్తువులకు సుంకమంటిమేని యిక్కట్టులకుఁ గారణమగు. ప్రకృతము మనదేశమువారినిమాత్రము నేనాజ్ఞయిడి యున్నానని ప్రకటింపుము. ఏమన్న మనదేశములో నుత్పత్తి కాఁగల వస్తువు లెంతప్రియమని యెంచినను నట్టివస్తువుల నన్యదేశమునుండి యెంతగ్గువగాఁ జిక్కినను మనవారందఱు మనదేశపువస్తువులనే కొనవలయు. పనివాండ్రకుఁ గావలసిన సాధనసంపదకు వలయు ద్రవ్యము మనబొక్కసమునుండి యిప్పింపుము. కొనువారొందవువఱకునయిన వస్తువులు మనమేకొని సేకరించి పిదప విక్రయించునట్లోర్పుము. (నిష్క్ర–).

—:0:—

ద్వితీయరంగము–కుమ్మరియిల్లు.

—o—

[ప్ర: కుంతియు (భవాని) శతానందుఁడు, ఉపేంద్రుఁడు, కృశానుఁడు, చిత్రభానుఁడు].

ఉపే—అన్నా! అక్కడికిఁ బోయి యుండఁడు నేనుబోవనని నీకుమాటయీఁడా?

శతా—పోవఁడనియే నాకునుదోఁచుచున్నది. అయిన మిక్కిలి యసమాధానముగా మాటలాడె. నీకుజ్ఞాపకములేదా? "నీయిష్టమని" యింతనేఁగాక నేనుబోవనని స్పష్టముగాఁ జెప్పఁడయ్యె. తెలియుఁగదా?

[ప్ర: దశరూపుఁడు.]

దశ—దేవా! ఆసమ్మర్దమునఁ బోవుటకు సాధ్యములేదు. వచ్చువారు, పోవువారు, సంఖ్యాతీతులు, నాకుఁ ద్రోవయబ్బుటయే ప్రయాసమయ్యె. అక్కడనెంతెంతో చూచితి.

శ్రీకంఠయ్య కానరాఁడయ్యె. అయిన నాదూరమునఁ గొందఱు బ్రాహ్మణుల సమూహముగంటిని. అందులో నతనిఁబోలినవాఁ డొక్కఁడున్నట్లుండె. అతఁడేయనఁజాల సమీపమునకుఁబోవుట యసాధ్యమయ్యె.

శతా—ఉపేంద్రా! ఇదిసమయముగాదు. శ్రీకంఠుడుఁ డాస్వయంవరమునకే పోయి యుండవలయునని తోఁచుచున్నది. వానినొంటివిడిచిన నల్లకల్లోలమగును. నీవీ దశరూపునితోఁబొమ్ము; మేమునొక్కింతనిలిచి యాభవనమున కెదురుగానున్న మంటపము నొద్దకువచ్చెదము. కలఁతలేమియులేక స్వయంవరము జరిగెనా మంచిదయ్యె. కలహమేమయిన జరుగునట్లున్న నీవు వానికి సాహాయ్యముగానిలిచి యీదశరూపుఁడీల వేయువాడు. మేమును వెంటనేరాఁగలము.

ఉపే—భాగ్యము. (అని దశరూపునితో ముందు రెండడుగులుపోయి వెనుకకువచ్చి) అమ్మా! నాకేమో శుభశకునములగుచున్నవి, ఇట్టిశకునములు మాయన్నకు యౌవ్వరాజ్య మబ్బిన నాఁడు నాకయియుండె. ఏదోగొప్ప ఫలములభింపవచ్చునని తోఁచుచున్నది.

తే॥గీ॥ అంబ నాకునుశుభశకునంబులయ్యెఁ ।
దనరెమదినెందులేని యుత్సాహగరిమ ।
యవనిజనులెల్లఁబొగడు మహాఫలంబు ।
గలుగనున్నది నేఁడు నిక్కమ్ముసుమ్ము ॥

భవాని—(ఉపేంద్రుఁగౌఁగిలించి) కుమారా! మిక్కిలిసంతోషము. ఎట్టిఫలములలభించినను మీరేవునుపభోగింపవలయు. ఇదినిక్కమేకదా?

ఉపే—అమ్మా! ఏలయిట్లడిగెదవు? మాయేవురిలో భేదమున్నదా? ఒకనిశుభమందఱి శుభమునగుఁగదా? నీయానతిజవదాటువారమా?

(అనుబంధము 28.)

భవాని—కుమారా! అందునకుఁగాదు. నీకుసత్ఫలము గలుగవలయునన్న నాకొకటి తోఁచుచున్నది. దుష్టరాజులెవ్వరో ద్రుపదుతో నేఁడు కలహించునట్లున్నది. ధర్మమునకై నీవు తోడ్పాటుచేయుదువు. వానికి జయములభించిన నీకత్యంతబహుమానము కలుగు. అప్పుడు నీబహుమాన మందఱునొందుటకు సాధ్యముల్లేదుగదా? మొన్న నరణ్యమున మీరందఱు మిక్కిలి యాఁకలిఁగొనియున్నవేళ కృశానుఁడొక పండుతెచ్చి తానె తినఁదొడఁగినది వింటివికదా? మీకందఱికి నియ్యక యెంతాఁకలియున్నను,

దా భుజించినది యకృత్యము. అందుకు నేను దండించినదియు దానిపై వాఁడు "నాకుఁ జిక్కినది" యనియు నాకాఁకలి మెండుగానుండెననియుఁ దొల్త నాడి పిదప క్షమాపణము చెప్పుకొన్నదియు నెఱిఁగితివికదా? ఈకారణముగనీమాటంటిని.

ఉపే—ఏమోచిన్నవాఁడు. వినోదమున కట్లాడెఁగాక మాకు భేద బుద్ధిగలదా? మాలో నెవరికేఫలము లభించినను నేవురు ననుభవించువారమె.

ఆ॥వె॥ ఇంతమాత్రమునకె చింతిల్లవలయునె।
భువినిమాకు భేదబుద్ధిగలదె।
యలకృశానుఁడప్పుడాఁకలిగొన్నాఁడు।
చిన్నవాఁడు తెలయకన్నవాఁడు॥

అన్నా! పోయివత్తును. (నిష్క్ర).

శతా—అమ్మా! ఈ యుపేంద్రుఁబోలినవాఁ డెందుఁగలఁడు. ఎంతమాతృభాతృభక్తి.

[ప్ర: శ్రీకంఠుఁడు (త్రేన్చుచు)]

శ్రీకంఠా! ఎక్కడికిఁబోయియుంటివి?

శ్రీక—ఏమన్నా! ఇంతాతురుఁడవై యడిగితివి?

శతా—ఏమియులేదూరకయే. ఇంతసేపులేకున్నఁ గొంత చింతగలిగియుండె.

శ్రీక—నిన్న సాయంతనమున మాటలాడుచుంటిఁగదా యొకబ్రాహ్మణునితో? అతనికొఱకుఁ బోయియుంటిని. ఇట్లే మాటలాడుచుండి యాబ్రాహ్మణుఁడు సమారాధనచోటికి భుజింపనుబోవుచు నన్నుందోడ్కొనిపోయె. ఇంటనాకంతతృప్తిపోడమియుండమిచేఁ దృప్తికరముగ భుజించివచ్చితి. వెయ్యిబ్రాహ్మణ్యమునకుఁ జేసియుండగా నేనూళ్లుకే వచ్చియున్నారే యను వారిచింత దీర్చివచ్చితి. ఉపేంద్రుఁడేఁడీ?

శతా—నీకొఱకే వెదకఁబంపితి. చనము నట్లుపట్టణమునఁ దిరిగి రత్తురమ్ము.

శ్రీక—స్వయంవర గృహమునకుఁబోవుదమా?

శతా—అంతపఱకుంబోదమురమ్ము. అమ్మా! మేముపోయివత్తుము. (నిష్క్ర).

—: చతుర్థాఙ్కము సమాప్తము :—

శ్రీ

పాంచాలీస్వయంవరము

—:o:—

పంచమాఙ్కము ప్రథమరంగము.

—o—

(స్వయంవరగృహము.)

ద్రుపదుఁడు, మంత్రి, శిఖండి, ధృష్టద్యుమ్నులొకచోట. దుర్యోధన, దుశ్శాసన, దుర్ముఖ, కర్ణశకునులొకచోట. కృష్ణబలరాములొక్కచోట. శిశుపాల, జరాసంధులొక్కచోట. మిగిలినరాజులొకచోట. బ్రాహ్మణసమూహమును వారిలో నుపేంద్రుఁడాసీనుఁడై యొకచోటను. దశరూపుఁడు (ప్రక్కన) నుండు (బ్రాహ్మణులొక్కరితో నొక్కరు విచారములును సరసములును నాడుచుందురు). ఒకచోట యంత్రమీనము తిరుగుచుండును. ప్రక్కన గొప్పధనువు విజ్యముగా నుండును—కృష్ణ దాసితో—దూరమున.

పురోహితుఁడు—రాజేంద్రా! రాజలోకమంతయు వచ్చినట్లయయ్యె. ఇంకెవరైన రాజులు వచ్చువారున్నారా?

ద్రుప—బ్రాహ్మణోత్తమా! మఱియెవ్వరైన రాకుమారులు రావలయునేమో యించుక విచారింపుము. పట్టికఁజూచిచెప్పుము.

పురో—(పట్టికఁజూచి) యాదవులు. చైద్యులు. మాగధులు. సౌరాష్ట్రికులు. కౌరవులు. ధార్తరాష్ట్రులు. సౌబలులు. అందఱువచ్చియున్నారు. ఈపట్టికప్రకారమొక్కశల్యరాజుమాత్రము రావలసియున్నది. అదిగోవచ్చె. (శల్యుఁడు ప్రవేశించి కూర్చుండును). అందఱు వచ్చియున్నారు.

ద్రుప—(ముందటికివచ్చి) ఇక్కడఁజేరియున్న రాజలోకమునకెల్ల నావిజ్ఞాపనము. నా కూఁతురు కృష్ణకు నేస్వయంవరము చాటించియున్నాఁడను. ఆకన్య తానై పరికించి

యే రాకుమారుఁ గోరునో యాతఁడు పతిగావలయుఁగదా? ఇదివిధానము. అయిన నా పుత్రి యధికధనుర్విద్యాకౌశలముగలవానిఁ గాక వరింపనని పట్టుపట్టియున్నది. ధానుష్కుల కెల్లఁ దమసామర్థ్యము పరీక్షించుటకుఁ దఱియొదవినది. ఇదే యీ గొప్పధనువు. దీనియల్లె త్రాఁడెక్కించి యీ పైనాడుచున్న యంత్రమీన మీ నీట నగపడుచున్నది. ఈ నీటిం జూచుచు లక్ష్యముంచి యేను బాణముల నా మత్స్యముం దెగవేయవలయు. ఇట్టి ధనుః కౌశలముగలవాఁడు నా తనూజకుం బతి కాఁగలఁడు. శూరులెల్ల సన్నద్ధులై యీ కార్యమున కుద్యోగింపుఁడు.

సీ॥ చరయంత్రమున నిరంతరముగాఁ దిరుగాడి మెఱయు
చున్నది మింటమీన మొకటి।
జలపాత్రభూమిపై నెలకొల్పఁబడె దాని ప్రతిబింబ
మును గాంచు వితము దెలుపఁ।
గడుశక్తి గలిగినఁ గాక యెత్తఁగ రాని సరణినుం
డెడు నిదె చాప మొకటి।
మఱి దాని ప్రక్కన మెఱుఁగారి యలరెడు వాఁడి
మీఱిన బాణపంచకంబు॥

తే॥గీ॥ ఆధనువుపట్టి బాణంబులైదు వఱపి।
నీటిగుఱిచూచి మీనంబు మీట నేర్చు।
నతఁడెపో పతి నా ముద్దుసుతకు నెంచ।
శూరవరులార రాజకుమారులార॥

వ రాజు—(మఱియొక్కనితో యోచించి) రాజేంద్రులారా! ఇదియేమి సమయము! ఇట్టి పందెముగల స్వయంవర మెందైన వింటిమే? చక్కని విలువిద్యకాని భుజబలమో యింకే బలమో కలవానికిగాని యీ రాజకూఁతురు వరింపనున్నపట్ల స్వయంవర ప్రకటనమునం దామాటేల వ్రాయలేదు? అప్పటికి దుంపకట్టై లెవరుండిరో వారే వచ్చియుండిరి.

అందఱురాజులకు సాహ్వానమేల యియ్యవలయు? ఊరకే స్వయంవరము జరుగుచున్నదని చెప్పిపంపి యిప్పుడిట్టి ప్రతిజ్ఞగలదని చెప్పుటపాడియగునా?

3వ రాజు—ఇదియెన్నటికిని జక్కనిమార్గము కాదు. ఇప్పుడు మూఁడుఁడు. నామిత్రుఁడు తేజోత్తముఁడున్నాఁడు. బలశాలికాదు. మన్మథునిఁబోలు రూపముగలవాఁడు. ఏరాకన్నియగాని మోహింపఁదగువాఁడు. ఈప్రతిజ్ఞవలనఁనట్టివాని దూరీకరించునట్లాయెఁగదా? మొదటినుండియిదె యుద్దేశమున్నఁబత్రికలలో నట్లువ్రాసియుండవలయు. అతఁడింటిలోనే నిలుచుచుండెను.

4వ రాజు—అదియంతయునుండనిండు. ఈరాజీప్రతిజ్ఞ పట్టియున్నాఁడుగదా? ఇందున్నరాజులలో నొక్కఁడుగాని యీయంత్రమీనము గెడపఁజాలకున్న నప్పుడేమి చేయువాఁడు? లేదాపదుగురట్టివిలుకాండ్రు వెలువడి గెడపినప్పుడేమి చేయఁగలవాఁడు? మొదటివిధానమయిన బిడ్డనాజన్మకన్యఁగాఁ బెంచువాఁడా? రెండవవిధానమైనఁ బదుగురికి నింతింతగాఁగన్యనిచ్చువాఁడా?

ద్రుప—ఈమాటలకు నేఁ బ్రత్యుత్తరము చెప్పకున్న విధిలేదు. ఇందుఁజేరియున్నవారిలో నెవ్వరుగాని యీమత్స్యయంత్రము తెగవేయఁజాలరేని పదిమారులయినను ముందు స్వయంవరము చాటించి ప్రతిజ్ఞప్రకారము గావించువాఁడ. ఎప్పటికిని నట్టివిలుకాఁడు కలుగకున్న నామరణము కన్నియగానే యుండఁగలదు నాపుత్రి. అందుకేమి సంకోచము? ఇక్కడనున్నవారిలోఁ బదుగురొక్కవేళ నట్టివారున్న నెట్లని యొకప్రశ్నగలిగె. నేనంత తెలియక యీసమయమొనర్చితినా? ఒక్కఁడైన నిందున్నవారి యందట్టివాఁడౌదవునాయని శంకించుచుండ నొకరికంటె నెక్కువ చిక్కనేచిక్కరు. అట్లొకవేళ సంభవించెనా నాపుత్రి యాపదుగురిలోలనే తనపతిని వరింపఁగలదు. అందుకేమాలోచన.

ఉ॥ కన్నియ కెందు నట్టివిలుకాఁడు లభింపక యున్నఁ గన్యయే।
యున్న వలాచెలంగఁగల దామరణంబును దీనదోష మే।
యున్నది మీనమున్గెడపునుర్వివరుల్బహుసంఖ్యఁగల్గిన।
న్మిన్నకవారిలోననొకని న్వరించుట కేమికష్టమో॥

దుర్యో—(శకునితో) మనమేమిచేయుదము? ఇదివిపరీతముగాఁ దోఁచుచున్నది. మొదట నీవిల్లెత్తుటకే సాధ్యము లేదు.

శకు—(దుర్యోధనునితో) నాకుఁజూడ నిట్టిప్రతిజ్ఞయుండుటయే మేలు. ఎందుకన్న వినుము. ఈవచ్చినరాజలోకమంతయునంతంతయే. ఏమయిన నీవిల్లెక్కువెట్టి బాణము వేయవలయు నన్న మనకర్ణుఁడొక్కఁడే. వాఁడు యంత్రమీనముం దెగనేసెనా, నీకే యీద్రౌపది లభింపఁగలదు. ఒక్కవేళ కర్ణునకిది యసాధ్యమాయెనా, యితరులకు నసాధ్యమే. అప్పుడు బలవంతమున మనకార్యము సాధింపవచ్చు. (ప్ర) రాజవరులారా! మన మాహూతులమై యీరాజన్యునింటికి వచ్చియున్నారము. మనమీతని యిచ్చచొప్పుననే మెలంగవలయు. ఎట్టిప్రతిజ్ఞగాని, సమయముగాని నియమించుట కాతనికిఁబూర్ణస్వాతంత్ర్యముగలదు. మనచేతనాయెనా, దానిఁబూనుదము. కాకుండెనా, పండుగ భోజన మొనరించి గెలిచిన రాకుమారుని యానందముచూచి పోవుదము ఎప్పటికిఁగాని యీరాకుమారి కొక్కఁడేకదా పతికాఁగలవాఁడిందఱిలో? మిగిలిన యందఱికిఁబండుగ భోజనమేకదా?

1వ రాజు—ఎవరేమైన నందురుగాక నాకేమో తొలుతనుడువని యీప్రతిజ్ఞ యసమంజసమని తోఁచుచున్నది. ఈరాజన్యునితో నిదిమానుమనవలయు. మానకున్న యుద్ధమునకు నిలువుమనవలయు.

శకు—ఇందున్న రాజలోకము నభిప్రాయము నడుగుదుము. అయ్యా! మీరెల్లరేమందురు?

1వ రాజు—ఎవరినేమడుగవలయు? ఇందుకుఁ బంచాయతి కావలయునా? ద్రుపదరాజేంద్రా! ఈధనువెత్తి పారవేయించి నీకూఁతురింబతింవరింపఁగాఁ జేయుదువా లేక యుద్ధమునకు నిల్చెదవా?

శకు—కురుకుమారులారా! మీరొక నూట్గురికంటె నెక్కువగానున్నారు. మనమందఱ మాయుద్ధమున ద్రుపదరాజునకు సహాయముగానుండవలయు.

2వ రాజు—(ఒకటవరాజుతో) రాజేంద్రా! ఇందఱికిఁగాఁబట్టనిపని మనకేల? ప్రతిజ్ఞ ప్రకారమే గైకొందము.

శకు—ఇది మెచ్చవచ్చు! లెండు రాజవరులారా! ఏలయింకాలస్యము? మత్స్యయంత్రము తెగ వేయుఁడు.

1వ రాజు—(వేఱొకరాజుతో) మిత్రమా! కాంపిల్యా! మాయందఱిలో నీవే బలవంతుఁడవు నీవుపోయి ప్రయత్నింపుము.

కాంపి—(పోయిధనువుంగదలింపలేక వెనుకకువచ్చును).

శిశు—(పోయిధనువెత్తి యల్లెయీడ్చును. కొంతతక్కువగాఁ గొనవలుకచ్చి యెక్కిడలేక వెనుకకువచ్చును).

జరా—(అట్లే).

శల్య——(ఔష్లే)

కర్ణ——(పోయి యధికప్రయాసమునఁ బదిమాఱులు ప్రయత్నించి ధను వెక్కు వెట్టును).

అందఱు——(కరతాళధ్వనులు చేయుదురు).

కర్ణ——(బాణము సంధించుటకని యొంటిచే విల్లుబట్ట నదిపలుమాఱు తనపైఁబడును. భుజమ్ముపై వేసికొని పట్టిబాణము ననుసంధింప, లక్ష్యమునకు సరిగారాదు. నానావిధములఁ బ్రయత్నించి యంగవికారములొనరించి బాణములవిడువఁబోవ, నారివదలి విల్లుచక్కనగును. మఱల నారివెట్టుటకెన్ని ప్రయత్నములుచేసినను దిలమాత్రము తక్కువగా నిట్టూర్పులు విడుచుచు విఫలప్రయత్నుఁడై వెనుకకువచ్చును).

శకు——ద్రుపదరాజేంద్రా! ఈయంగరాజు సామర్థ్యమెంతని వర్ణింపవచ్చును? వీరులగువారు కదలింపనేరని ధనువు సజ్జగావించి బాణముసంధించె. ఇంతకంటె నెక్కువగాఁ జేయఁగలవారుండకున్న నీకూఁతునీతని యాధీనమునకు నీయవలసివచ్చెడు.

పురో——రండింకెవరైన రాజపుంగవులు. అయ్యా! కురుకుమారులారా? మీరు లెండు.

దుర్యో——మాకురుకుమారులెవ్వరికి నిక్కార్యముపై నపేక్షలేదు. మాయంగరాజు సాధించిన మేమందఱము సాధించినట్లే.

పురో——అయ్యా! కోసలరాజా లెమ్ము.

కోసల——నాకు నిన్ననే రెక్కనొప్పి పట్టియున్నది. రెండుమూఁడు దినములుతాళిన నేనుంకించుచుంటి.

పురో——అయ్యా! మగధేంద్రా!

మగధ——విల్లెక్కు పెట్టవచ్చుఁగాని నాకుఁగంటినొప్పివలన నంతలక్ష్యమునకు సాధ్యములేదు.

పురో——అయ్యా! కరూశపాలా!

కరూశ——ఏమయ్యా! నీయధికప్రసంగము! ఇచ్చవచ్చినవారు వచ్చెదరు నీవేలపిలువవలయు?

పురో——గౌళభూధవా!

గౌళ——బ్రాహ్మణా! నీకేమి కన్నులుకానరావా! ఈద్రౌపతి నాకు చెల్లెలువరుసకాదా?

కొంకణా——నిక్కము నాకును బినతల్లివరుసయగు.

ఘూర్జ——(లేచి ముందఱికివచ్చును).

పురో——ఇదే! ఘూర్జరవిభుఁడు వెడలె, రమ్మీయెడకు.

ఘూర్జ——నే వెలుపలికిఁబోయి వత్తును. కొంచముపనియున్నది.

పురో——ఇంకెవరు విల్లుమోపెట్టి యత్నించువారీరాజలోకమున లేరా?

సాత్యకి——(కృష్ణునితో) నేఁబ్రయత్నింతునా లేక నీవుప్రయత్నింతువా?

కృష్ణ——(సాత్యకితో) సాత్యకీ! మనకువలదు. చూతమేమి జఱుగఁగలదో?

పురో—లేరా? రాజులెవ్వరు లేరా? రాజులెవ్వరు లేరా? రాజులెవ్వరు?—ఈనిండియున్న సభలోనున్న ధానుష్కులలో నెవరుగాని యీధనువున మత్స్యయంత్రముం దెగవేయువారు లేరా?

ఉపేంద్ర—(బ్రాహ్మణులలోనుండి లేచును).

పురో—అయ్యా! ధనువుపట్టవచ్చెదవా!

ఉపేంద్ర—ఏమో ప్రయత్నించిచూచెద.

పురో—నీనామధేయమేమి?

ఉపేంద్ర—ఉపేంద్రుఁడని నన్నందురు.

1వ బ్రాహ్మ—ఏమయ్యా! మత్స్యయంత్రమనఁగా నేమనుకొంటివి?

ఉపేంద్ర—మత్స్యయంత్రమనియే యనుకొంటిని.

శకు—(దుర్యోధనునితో) సుయోధనా! వాఁడర్జునుపోలికగలవాఁడు.

దుర్యో—అవును పోలికంతయు నట్లేకాని యర్జునుఁ డెక్కడ రావలయు?

శకు—మనుష్యునిపోలిక మనుష్యుడంతియె.

2వ బ్రాహ్మ—బ్రాహ్మణా! ఏలయీసాహసము నీకు? ఇందరు హేమాహేమీలు రాజులచేతఁగానిపనికి నీవుద్యమింపవచ్చునా?

3వ బ్రాహ్మ—ఇది దర్భపవిత్రమనుకొనినాఁడు.

4వ బ్రాహ్మ—ఊరకుండురా! ఏపుట్టలో నెంతపామున్నదో మనమెఱుఁగుదుమా?

3వ బ్రాహ్మ—ఊఁ! ఈపుట్టలోనింతపామున్నదిలే.

5వ బ్రాహ్మ—ఈబ్రాహ్మణుఁడూరకయైన నుండక యీకార్యమునకుఁ బోవుచున్నాఁడే. అందఱునవ్వినప్పుడు మనకంతయు నవమానమగునే.

4వ బ్రాహ్మ—చాలులేరా! మీతాతగంటతయుఁ బోవునేమోకదా?

ఉపేంద్ర—(ధనువునొద్దకు రాఁగా)

పురో—(ద్రుపదునితో నేకాంతమాడి) బ్రాహ్మణోత్తమా! బ్రాహ్మణులయినను సరియె. యంత్రమత్స్యముఁ ద్రెంచిన కన్నియనొసఁగుటకుఁ బాంచాలరాజొప్పుకొనుచున్నాఁడు. ఏమిచేయువలయుటయు నెఱుఁగుదువా?

ఉపేంద్ర—అన్నియు నెఱుఁగుదును. రెండుగంటలనుండి చూచుచుండలేదా?

శకు—(స్వ) ధ్వనియు నర్జునునిదె. ఇదేమాశ్చర్యము? లక్కయింటినుండి తప్పించుకొన్నవాఁడర్జునుఁడేయుండునా? అట్లయిన దశరూపుఁడు రచించిన యుధిష్ఠిరమరణనాటకమున కర్థమేమి. కాదు. కాదూరకభ్రాంతి.

సుయో—కర్ణునుద్దేశించి ఠింతమా!

శకు—వలదు యోచింపకుము. వీఁడీమత్స్యయంత్రము గెడపెనా యర్జునుఁడే యగు. కర్ణునకు వీఁడర్జునుఁడను మాట దెలుపకయే వానిఁ బ్రేరేపింతము అర్జునుఁడొక్కఁడున్న మాత్రమున నేమి భయము?

ఉపేంద్ర—(ధనువుపట్టి వంచి యల్లెబిగించి టంకృతిగావించి యొకబాణముననే మత్స్యము ద్రెంచి) రాజేంద్రా! మిగిలిన నాల్గుబాణము లేమి చేయవలయు?

శా॥ పాంచాలక్షితనాథ! యీమహితచాపం బెత్తుశూరాళికిన్।
బ్రాంచద్రీతిగ యంత్రమీనము నురూపం బార్పఁగా నిచ్చితీ।
పంచాస్త్రంబులనందు నొక్క శరమే భంజించి మత్స్యంబు మా।
యించెన్ జిక్కిన వే మొనర్తుఁ జెపుమా యీనాల్గు బాణంబులన్॥

(అని దుర్యోధనుని తట్టి గుటినిడును).

(బ్రాహ్మణు లహ్లాదముగా నఱచి కేకలు వేసి గుడ్డలు విసరుచుఁ గూయుదురు.)

1వ బ్రాహ్మ—బ్రాహ్మణుఁడు—బ్రాహ్మణుఁడు—ఎట్లు—దెబ్బ!

2వ బ్రాహ్మ—మనవాఁడొకఁడు పనిచేసియున్నాఁడు చాలును. ఇట్లుకాకున్న మేమొక్కొక్కరము పోయి యీ కార్యమొనర్చుచుంటిమి. బ్రాహ్మణుల కపకీర్తి తెత్తుమా?

(ఉపేంద్రునిపైఁ బుష్పవృష్టి కురియును).

కృష్ణ—(ఉపేంద్రు కంఠమునఁ బుష్పమాలిక వేయనెత్తును).

బలరా—కృష్ణా! ఎందో! ఈబ్రాహ్మణునిఁ జూచినట్లున్నది.

కృష్ణ—ఊరకుండు మిందేమో సంరంభము జఱుగఁబోవునట్లున్నది. అతఁడర్జునుఁడుగా నున్నాఁడు?

బల—అర్జునుఁడు! అయిన లక్కయింటఁ బాండవులు దగ్ధులు కాలేదా?

కృష్ణ—నేను నాఁడే చెప్పలేదా పాండవు లెందో యుండవలయుఁ గాక కాలియుండరని? బకుని జంపినది భీముఁడేయై యుండునని?

బల—కాలిన శవములగపడినట్టు వింటిమే.

శకు—(ఇంతవఱకుఁ గర్ణునితో నేకాంతమున మాటలాడుచుండును).

కర్ణ—(ఉపేంద్రునధిక్షేపించి) బ్రాహ్మణా నీవేమో మత్స్యయంత్రము తెగవేసితివి. ఒప్పుకొంటిని. అయిన నింతమాత్రముననే యీపాంచాలి నీకు దక్కునని యెంచకుము నేనును విలువంచి బాణము నెక్కువెట్టినదియు నాయుద్యమమున నారివదలిపోయినదియుఁ జూచితివి, అటువదలినకాలమున నాబిగువునఁ జేతికించుక ధనువుదెబ్బ పడిగాని

యగుటచే మరల నాకోదండము సజ్యగావించుట కనువుపడదయ్యె. ఈపాంచాలి పాణిగ్రహణమునకు నేనును నింమక స్వాతంత్ర్యము గలవాఁడ నేయగుదు. మనబాహుబలమ్ముల పరిమిత మీరాజులోకమెల్ల నెఱుఁగవలయు. యుద్ధమునకునిలువుము. ఈవైపున మంచిచోటున్నది రమ్ము. (కర్ణుఁడును ఉపేంద్రుఁడును బ్రక్కకుఁబోవుదురు.)

1వ రాజు—ఆహా! ఏమి యీశూరులయుద్ధము! ఏమి యస్త్రపాండిత్యము! ఎందును జూడలేదుగదా?

2వ రాజు—అదిగో! బాణసమితి యుభయులు విడుచుటచే నందు గాఢాంధకారమయ్యె. యీబ్రాహ్మణుని.

1వ రాజు—కాదిది పర్జన్యాస్త్రముల మాహాత్మ్యము. మేఘములుద్భవించి చీఁకటిచేసినవి.

2వ రాజు—అదే! కర్ణువాయవ్యాస్త్రమున నామేఘాస్త్రము పటాపంచలయ్యె.

1వ రాజు—అదే! యామహాశూరుని యాగ్నేయాస్త్రము.

2వ రాజు—భళిరా! కర్ణుని వారుణాస్త్రప్రభావము.

1వ రాజు—భళీ, భళీ, ఏమియీ నేర్పు! ఎన్నిబాణములు వేయుచున్నను, నొకరిబాణము లింకొకరికిఁదగులక నడుమనే యొకటిచేనొకటి కొట్టువడుచున్నవి.

2వ రాజు—అదిగో! కర్ణునిబాణ మీమహాశూరుని యెడమచేతికిఁదాఁకె.

1వ రాజు—ఆబ్రాహ్మణుఁడెట్లు కోపోద్దీపితుఁడగుచున్నాఁడు. వేసె—వేసె.

2వ రాజు—అయ్యో! బాణపంచకము కర్ణుని వక్షస్థలకవచము చించుకొని తాఁకె. ఆహా! అంగరాజు మూర్ఛిల్లె.

దుర్యో
శకు } (కౌరవులతో సంరంభముచేయుదురు).

2వ రాజు—అదిగో! కర్ణుఁడు తెప్పరిల్లిలేచె. ఏమోచెప్పుచున్నాఁడు విందము.

కర్ణు—(వెనుకనుండియే జనులు వినునట్లుగా) భూసురోత్తమా! నీధనుర్విద్య మెచ్చితి. సంతసించితి. మీబ్రహ్మతేజము మోఘము. స్వల్పకార్యమునకై యీకలహమూరక పెంచవలయునని నాకభిలాష లేదు. పోయి సంతోషముగ వివాహకార్యము నెఱవేర్చుకొనుము.

2వ రాజు—ఆహా! కర్ణుఁడిక్కడికిరాక యట్లే వెడలె. ఈభూసురుఁడెవ్వరో దివ్యాస్త్రవేదిగానున్నాఁడు.

(అర్జునుఁడు ఎడమభుజమున నెత్తురుతో ధనుర్ధరుఁడై రంగమునఁ బ్రవేశించును).

శకు—(సుయోధనునితో) వీఁడర్జునుఁడే యయి యుండఁబోలు. ఎవఁడైననేమి? మనమిందఱ మున్నారము. వాఁడొక్కఁడు. పోవనీరాదు. (ఇతరరాజులతో) రాజవర్యులారా! ఈ బ్రాహ్మణుఁడు మత్స్యయంత్రము దెగవేసిన యాకస్మికకృత్యమునకే మనమందఱ మన

మానమును మ్రింగుకొని, యీరాకన్నియ నితనికి విడువవచ్చునా? ఈయవమానికంతయును మూలకారణమగు నీద్రుపదునితోఁగూడ నీబాపని గట్టివేయుదము

అందఱు—(లేచి బాహాస్ఫాలన మొనర్చి విజృంభితురు).

బ్రాహ్మణులు—సోదరులారా! మనముమాత్ర మూరకుండఁజనునా? ఈరాజాధములు చూడుఁడెంత యవమానోక్తులాడుచున్నారు. (అని పంచెలుత్రిప్పుచు విజృంభింతురు అల్లోల కల్లోలమగును.)

దళ—(ఒక యీల వేయును).

కృష్ణుడు—బ్రాహ్మణోత్తములారా! నిష్కళింపుఁడు. రాజవర్యులారా! ఆలకింపుఁడు. మీకీ బ్రాహ్మణోత్తము నధిక్షేపించుచు నతనిపైఁ గవియుటకు ధర్మమా? అతఁడేమపరాధ మొనర్చెను. మీరొక్కరైన నెత్తఁజాలనిధను వెత్తి సజ్యఁగావించి మత్స్యయంత్ర మధిక కౌశల్యమునఁ దెగవైచినది యతనితప్పా? ఇందుకై మీరందఱు నతనిపైఁబోయెదరా? యాదవోత్తములారా? మీరును లెండు. మనము నీబ్రాహ్మణునకు సాహాయ్యమొన ర్తము.

(ఇంతలో శీఘ్రగమనమున శతానందుడు శ్రీకంఠుఁడు మొదలైనవారు వెలుపలనుండి ప్రవేశించి యుపేంద్రునకు సహాయులై నిలిచెదరు).

(అంత సమ్మర్దమునుంచి యొకరినొకరు కొట్టుకొన నుంకించుకాలమున).

దళ—తాళుఁడు-తాళుఁడు. నామాట యించుకవినుఁడు.

శకు—(స్వ) ఇదేమాశ్చర్యము. పాండవులెల్ల నిక్కడనే పునరుద్భవమొందినట్లున్నదే వీఁడు దళరూపుఁడు. అయ్యో! గ్రహచారమా? ఇదియెవ్వరి మృతసంజీవనీప్రభావము? భస్మముగాఁగాలినశవములు మరలబ్రతికింపఁగల మందుండునా?

దళ—శకునిరాజేంద్రా! సుయోధనరాజేంద్రా! మీరు యుద్ధప్రక్రియకుఁ గడఁగఁజనునా? మీ కార్యములన్నియు లక్కయింటితోనే పరిసమాప్తములు కావలయుఁగదా?

సుయో } ఎవఁడవురానీవు బాహ్మణదురాత్ముఁడవు! (అని పైకిఁబోవును).
కౌరవులు }

శకు—(వారించుచు) సుయోధనా! ఇదివేళకాదూరకుండుము.

దళ—వేళయెన్నటికైన నగునా? పురోచనుఁడు సహితము లేదుగదా?

సుయో—(దళరూపుని కొట్టును).

శ్రీక—(సుయోధనుని గుద్ది) దురాత్మా!

సుయో—(క్రిందఁబడి మూర్ఛిల్లును) (అల్లోల కల్లోలమగును).

[లోపల బ్రాహ్మణులు.]

శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాపనాధురీణార్యసార్వభౌమాచార్యాః దుర్గమవేదారణ్యాబుజుమార్గధర్మకాచార్యాః అమోఘనీతిదాయకప్రతిష్ఠాపనాచార్యాః నిగమాగమపరాకాష్ఠాపరిశీలనాచార్యాః బ్రహ్మాండాంతర్గతశాస్త్రసర్వస్వపారంగతాచార్యాః శ్రీమత్పరాశరయోగీంద్రసుకృతపరిపాకసంభూతాచార్యాః శ్రీవేదవ్యాసాచార్యాః—పరాకు (అని యేకకంఠముగాఁ జెప్పుదురు).

(అందఱు నాలకించిలేచెదరు. చేతులుజోడించుకొందురు).

బ్రాహ్మణులు—(మరల పైపరాకుచదువుకొనుచు రంగమున వేదవ్యాసులతోఁ బ్రవేశింతురు)
(అందఱు సాష్టాంగ నమస్కృతులొనర్తురు).

శకు—(సుయోధనునితో) మనకిందుండ సమయముకాదు. గ్రహచారముచాలదు. పాండవుల భూతములేవచ్చియున్నవి. ఆవిచారమంతయు రహస్యమున మాటలాడుకొందము. ఈవేదవ్యాసుల యాగమనపు గజిబిజిలోననే తప్పించుకొందమురమ్ము.

సుయో—ఆదుబ్బబ్రాహ్మణుఁడు నన్నెంతగా గ్రుద్దెను. వానిమార్గ మొనర్పక రమ్మంటివా?

శకు—అయ్యో! ఎక్కడిదుబ్బబ్రాహ్మణుఁడు? వాఁడేభీముఁడు.

సుయో—భీముఁడు! భీముఁడు! ఎట్లు బ్రతికివచ్చె?

దశ—(వీరిమాటలు వినుచుండి) మీకొంపలార్పను జావకుండ బూదియై బ్రతికి వచ్చియున్నాఁడు. అంతయేకాక, ధర్మసుతుఁడు గవలును, నదిగోవారే. వారును లక్కయింటి బూదినుంచి యీరెండు వత్సరములును జచ్చియుండినారు. గెలుంతు. వారు పునర్జీవితులైన వృత్తాంతమంతయు, నీసభనున్న రాజలోకము నెదుటనే, యుగ్గడింప నుద్యమించితి. (సభలోనికిఁ బోవును).

శకు—(సుయోధనునీడ్చుకొని మిగిలిన కౌరవులతో నిష్క్రమించును).

(రాజలోకమును, బ్రాహ్మణులును సద్దడఁగి కూర్చుండుదురు).

వ్యాస—ద్రుపదరాజేంద్రా! నీపుత్రి స్వయంవరమున కెందఱో రాజులు వచ్చినట్లున్నదే?

ద్రుప—ఋషిచంద్రమా! నీయాగమనము మమ్ము పునీతులఁజేసె. నిక్కము. ఎక్కడెక్కడి రాజులో వచ్చియున్నారు. అయినను నేరాజులచేతఁగాని మత్స్యయంత్రోత్పాటన మహాకార్య మీబ్రాహ్మణోత్తముఁ డొనరించి, మాతనయపాణిఁగడించి మాకెల్ల నానందమునించె.

(అనుబంధము 30)

ఇంతలో క్షుద్రరాజులు కొందఱు దుడుకుతనమునఁ బోరనెంచిరి. అల్లకల్లోలమై మాకృష్ణ యీమహాత్ము మెడ నునుపుటకెత్తిన మణిహారమట్లే యెత్తికొనియుండవలసె. భవదాగమనమున గజిబిజియంతయు నడఁగి సద్దుమణిగెంచె. కృష్ణా! ఇంకేటి సంశయము? ఈమహాత్ముల యెట్టయెదుటనే, నీవు వలెంపరవై యాశీర్వాదముల వడయుము.

కృష్ణ—(పూలహారమెత్తి యుపేంద్రుని కంఠసీమ వేయఁబోవ).

ఉపే—(వారించి) ద్రుపదరాజన్యా! నాకీకన్నియఁ జెట్టవట్టుట కర్హతలేదు. మాయన్న యీతఁడు (అని శతానందునింజూపి) అవివాహితుఁడు. అతనివెనుక నితఁడు (శ్రీకంఠునిజూపి) మాయింకొకయన్న. వీరిరువురు నవివాహితులైయున్నారు.

(అనుబంధము 31.)

మాయగ్రజుఁడగు నీశతానందుఁడే యీకన్నియం బరిగ్రహింపఁగలవాఁడు.

శతా—(కృష్ణంజూచి) (స్వ) ఆహా! ఏమి యీవింత విలాసవైభవము (ప్ర) నాతమ్ముఁడాక్షించిన పదార్థము నేఁగాంక్షింపవచ్చునా? మాయుపేంద్రుఁడే యీకన్నియకర్హుఁడు.

శ్రీక—(స్వ) ఈతరుణీమణి మనోహర రూపమెవ్వరినైన భ్రమింపఁ జేయఁజాలుఁగదా? (ప్ర) అయ్యలారా! ఈయుపేంద్రునికంటె నేఁబెద్దవాఁడనైన నేమాయె. ఈకన్నియ వానిస్వత్వమయగు.

కృశానుఁడు—(స్వ) ఆహా! మాయుపేంద్రుని యదృష్టము! ఇట్టిలావణ్యవతి లభించె. ఈరామంగాంచిన నెవఁడు మైమఱవనివాఁడు? తప్పాయె. తప్పాయె. నేనీరమణిని నిట్టి మోహబుద్ధి వీక్షింపరాదు.

చిత్రభానుఁడు—(స్వ) ఎంతో తపమొనర్చియుండెఁగదా మాయుపేంద్రున కీశృంగారవతి లభించె. పాపము శాంతించుఁగాక, తల్లివోలెఁ జూడఁగల వదినియనిట్టు నేబలుకఁజెల్లునే?

ద్రుప—ఉపేంద్రాభిభట్టా! మీయన్నలే మహోదారగుణమున నీకానతిచ్చియుండ నింక శంకనేల? ఈకాంత ననుగ్రహించి పాణివట్టుము.

(అబంధము 32.)

ఉపే—తాళుఁడు. మఱియొకగొప్ప సంశయమిందుఁగలిగె. (అని శతానందునితో నేకాంత మాడును).

కృష్ణ—(స్వ) బ్రాహ్మణులై యిట్టి మనోహరాకారముగలవారి నెందునెఱుఁగ. ఆయెడ నెవరో యిరువురు కొంచెము వీరిపోలికగలవారే యున్నారు. వారును గడురూప వంతులు. వెయ్యేల రాజున్యు లిందుఁజేరియుండిరిగదా? ఈబ్రాహ్మణుల సౌందర్య మున దశాంశమైన వారికిలేదు.

శతా—రాజచంద్రమా! ఇందొక్క దీర్ఘధర్మ సంశయముగలిగె మాయమ్మ యానతిలేకయే యెవ్వరము నీతరుణీశిరోమణిం బరిగ్రహింపఁజాలము. ఆమెయొసంగియున్న యాజ్ఞ ప్రకారము మేముజరిపితిమా, యనర్థముగా ధర్మభంగము గలుగు. కావున మేము పోయి యాయమ్మ యానతిఁగైకొని యేతెంచెదము.

ద్రుప—అంతయేల? ఆయమ్మయెందున్నదో యెఱింగించిన నాయమనే యిక్కడికిఁ బిలువ నంపెద.

దశ—గుండప్పయను పేరుగల కుంభకారునియింట మావిడిది.

ద్రుప—(స్వ) ఔరా! ఆయమ్మరిభాగ్యము! (ప్ర), సేవకా! పల్లకి సిద్ధముచేయించి గుం డప్పయను కుమ్మరియింటికిఁబోయి—ఆయమనామధేయము?

దశ—కుంతిదేవి—కాదు—భవానిదేవి.

ద్రుప—భవానిదేవిగారిని వారికొమారులు పిల్చెదరనిచెప్పి పిలుచుకొనిరమ్ము. ఆమున్నగి వానినిగూడ నిటురమ్మనుము.

సేవక—భాగ్యము. (నిష్క్ర).

కృష్ణుడు—(బలరామునితో) అన్నా! ఇఁకనేల మనము యోచింపవలయును? ఆబ్రాహ్మణుఁ డొనర్చిన పొరపాటువలన వీరితల్లి కుంతియని తెలిసెఁగదా. (ముందఱికివచ్చి శతానందు నాలింగనముచేసికొని) బావా! ఎన్నిదినములకు మిమ్ముఁజూడగంటిమి. లక్కయింట దగ్ధులైతిరని యెంతదృఢముగా నొరులుచెప్పినను, నేనన్నుకయుంటి. (తరువాత భీముని, యర్జునుని, గవల నాలింగనము చేసికొనును).

బల—(ఆశ్లేషమొనర్చును).

పాండవులు—(కన్నీరు నింతురు).

ద్రుప—కృష్ణా! ఏమిది? మీబావ యెవరు. లక్కయిల్లేమి? చిత్రముగానున్నదే.

కృష్ణ—(ద్రుపదరాజేంద్రా)! వీరెల్లఁ బాండవులు. నామేనమఱఁదులు. ఇఁక విశేషమేమి చెప్పవలయును?

సీ॥ మిత్రుఁడై ధర్మచరిత్రుఁడై పాండురాట్పుత్త్రుఁడైన
యజాతశత్రుఁడితఁడు।
భీముఁడై దనుజవిరాముఁడై యతిబలోద్దాముఁడైన
జితారిభీముఁడితఁడు।
భానుఁడై రుచిసమానుఁడై ధన్విప్రధానుఁడైన
మహేంద్రసూనుఁడితఁడు।
సుకలుఁడై ధీవిధావికలుఁడై విదితధర్మకలుఁడై
వెలయు నా నకులుఁడితఁడు।

తే॥గీ॥ జీవ్రుఁడై మేధనమిత్రప్రభావుఁడైను।
భావుఁడై తనరిన సహదేవుఁడితఁడు।
అవనినాయక పంచపాండవులు వీరె।
కేవలకృపాదరులు లసత్కీర్తిపరులు॥

బ్రాహ్మణులు—ఓరీ! ఇంక మనప్రభావముపోయె. దక్షిణనే చూడవలయు.

ద్రుప—ఆహా! ఏమినాపుణ్యము! వీరు లక్కయింటఁగాలిరని యత్యంతము దుఃఖించితినే ఇప్పుడు రూపములు స్మరణకు వచ్చుచున్నవి. ఈ యుపేంద్రభట్టారకుఁ డర్జునుఁడేయ వుఁగా?

వ్యాస—ఈకారణమువలనే రాజేంద్రా! నీయొద్దకే నే తెంచితి.

సేవక—దేవా! పల్లకి వచ్చియున్న దా వైపుననున్నది.

శతా—అయిన మేముపోయి మాటలాడివత్తుము.

(పాండవులు నిష్క్ర).

ద్రుప—(దశరూపునితో) అయ్యా! నీవెవఁడవు?

దశ—రాజేంద్రా! నేగాంధార దేశముననున్న శిల్పిశాస్త్రజ్ఞుఁడ. ఈశకుని సుయోధన రాజేంద్రులవలన—(దిక్కులు చూచి) ఆహా! వారుపోయినారులే. ఉద్ధుర్రా?—వారి వలన, నియమింపఁబడి పాండవుల దహించుటకై యద్భుతభంగి లక్కయిల్లు నిర్మించి విధాతృవశంబునఁ దనపతితభగినియగు తుంబరతోడను దత్పుత్త్రి దుర్మాత్మ చతుష్ట యముతోడను, దానే యాలక్కయింట దహింపఁబడిన పురోచనుఁడను శిల్పికిఁ బితృవ్య పుత్రుఁడ. దశరూపుఁడనువాఁడ. లాక్షాగృహదహనము మొదలుపాండవులనే యాశ్ర యించి యుంటి.

ద్రుప—ఆహా! అట్లనా? అందుకేకాఁబోలు వీరితల్లిపేరు చెప్పుటలో దొలుతఁ గుంతీదేవి యని, త్రిప్పిరి.

కృశానుఁడు—(ప్రవేశించి) ద్రుపదరాజన్యా! ఒక్కింతయయ్యెడకు విచ్చేయవలయునని మాయన్న ధర్మసుతుఁడు ప్రార్థించుచున్నాఁడు.

ద్రుపద— (కృశానునితో, నిష్క్ర-)

బల—దశరూపా! నీచరిత్రము పరమానందదాయకము. పోనీ! పాండవులేల యిన్నాళ్లు డాఁగియుండిరి?

దశ—అయ్యా! అదియొక పెద్దకథ. తనకుఁగల యౌవరాజ్యకారణమునఁ దనపై సుయోధనాదులీదుష్కృతికిఁ గడఁగిరని నమ్మి సుయోధనునకే యౌవరాజ్యమిచ్చు తాత్పర్యమున—

[ప్ర: కృశానుఁడు.]

(వ్యాసులకు నమస్కరించి) ఋషివతంసమా! అంతవఱకు విచ్చేయుదురా? (కృష్ణ బలరాములతో) బావగారూ! తామును వేంచేయవలయు.

(కృష్ణ, బలరామ, వ్యాస, చిత్రభానులు నిష్క్రమింతురు.)

(ముందఱి యవనికపడును.)

[ప్ర: గుండప్ప (పక్కకు).]

(అనుబంధము 33.)

గుండప్ప—అయ్యలారా! నాగతియేమి. మారాజెందుకు నన్నుపట్టుకరమ్మన్నాఁడు. నే నేమి చేసినాను. ఎంతసేపునిలవాలె నన్నేమిచేస్తారు మాయింట్లో దిగినోళ్ళకు, నే నేమిచేయలేదే. వాళ్లు నామీద రాజుతో యేమేమో కొండ్యాలుచప్పినట్టుంది. నన్నేమి సేస్తారో. బాపనోళ్లకు చోటియ్యరాదనేది నిజమే. అయ్యో! అయ్యో! (అని దుఃఖించుచు నిష్క్ర-).

(వెనుక యవనికనెత్తగా స్వయంవర గృహము. గుండప్పయునుండును).

1వ రాజు—ఔరా! ఏమి సుదినము నేఁడు!

2వ రాజు—ఇట్టి మహిమోపేతులగు పాండవులు లక్కయింటఁ గాలుటయన్న నమ్మవచ్చునా?

1వ రాజు—అగ్నుఁడు కాకున్న బ్రాహ్మణమాత్రునకు మత్స్యయంత్రము దెగవేయనగునా?

1వ బ్రాహ్మ—అయ్యా! ఇంతూరకుండుము బ్రాహ్మణ ప్రభావము నీవేమెఱుఁగుదువు? అర్జునుఁడు సహితము బ్రాహ్మణరూపముపూని యున్నందునఁ దత్తేజమునిండి యీకార్య మొనర్చెఁగాని యూరకరాజై వచ్చియుండవలసియుండె ఎట్లగుచుండెనో?-

(అనుబంధము 34.)

1వ రాజు—లేదయ్యా! మేమూరకుందుము. మీప్రభావమే ప్రభావము. రెండింకేల? మీభోజనమునఁ బ్రభావము మాపుటకు వేళయాయె.

1వ బ్రాహ్మ—మాభోజన ప్రభావముండనీ. అయ్యా! నీవు శూరాగ్రేసరుఁడవగు క్షత్రియుఁడవు. ఆవిల్లింత యెక్కుపెట్టుము.

2వ రాజు—అయ్యా! మాక్షత్రియతయేమి ప్రభావము? మీయదిగదా బ్రాహ్మణప్రభావము? మీవేషము వేసికొనినందునకే యర్జునునకంత సామర్థ్యము కలిగెనంటిరి నిక్కమే. ఏదీ! మీరింత యెత్తి చూడుఁడు.

1వ బ్రాహ్మ—ఎత్తిచూడనేల? దానినింత యెక్కుపెట్టి యిక్కడికిఁదెచ్చియిండు. ఇక్కడ నిల్లేపండుకొని బాణము వైచెద.

1వ బ్రాహ్మ—ఇదియేరా చిదంబరరహస్యము! ఒక్కరొక్కరే పోయి యింతసేపయ్యు రాకున్నారు.

[ప్ర: ద్రుపదుఁడు, పాండవులు, కృష్ణబలరాములు, వ్యాసులు]

కృష్ణ—సదస్యులారా! ఇందొకనూతన విధానమేర్పడినది. తల్లిమాట నెన్నఁడుగాని యీ పాండవులు మీఱినవారుకారు. ఏవృత్తాంతమును దెలియకమునుపు వీరికొట్టిఫలము గలిగినను—

వ్యాస—మొదట కృష్ణనడుగుఁడు.

ద్రుప—అవును. కృష్ణా! నీవు మనసు గోప్యము చేయక వచింపుము. ఈ యేవురును బాండవులు. వీరిలో నెవ్వరు నీకిష్టులు.

కృష్ణ—(సిగ్గుతో) ఆయేవురు నాకిష్టులే.

వ్యాస—చూచితివా! రాజేంద్రా! విధి విధానమేల తప్పును?

కృష్ణ—ఋషిచంద్రమా! సత్యము. ఈకుంతీదేవి వీరికొట్టిఫలము లభించినను నేవురు నుపయోగింపుఁడనియెనఁట. అర్జునునకుఁ గలిగినఫలమీకన్య. ఈఫలము నేవురెట్లుపయోగింపవలయు ననుమథన యీవఱకుఁగలిగె. ఈవ్యాసర్షులీధర్మమువీర్చిరి ఈయింతి పూర్వజన్మమునఁ "బతిందేహి" యని యేనుమాఱులు వరముగోరినందున నీకరణి

తటస్థించినది. అందులకు నిదర్శనముగా నేపురుందన కిష్టులేయని యియ్యెడ నామె నుడివె. కావున నేపురుపాండవులకుఁ బత్నిగా నీవలయునని వ్యాసులవారు తీర్చి యున్నారు. ప్రతిసంవత్సరమును నొక్కఁడీయమకుఁబతిగానుండువాఁడు. ఆకాలమున గర్భముధరించెనా, ప్రసవమువఱకు నతఁడే యీమెకుఁబతి. అట్టికాలమున నితరులీ మెనుమాత్రభావమునఁ జూడవలయు. ఈవర్తన యపూర్వమనితోఁచినను, విధివిధానమును బెద్దలనియమనమును నున్నందున నిట్లే జరుగఁదగియున్నది. ఈమేపుర కీస్వయంవర రంగమున నేకకాలమునఁ గన్యాదానమహోత్సవము నెఱవేర్చినను, బిదప నీయూరున మొదట యుధిష్ఠిరరాజునకే వివాహకార్య మొనర్పఁదగియున్నది. తరువాత గడువులు తీఱినట్లంతయుఁ గ్రమముగా భీమునియు, నర్జునునియుఁ గవలయు, వివాహములు, జరుగఁగలవు.

ద్రుప—సేవకా! ఈకుమ్మరగుండప్పను గొనిపోయి—

గుండప్ప—అయ్యో! అయ్యో! నేనేంచేస్తినయ్యా! బాపనయ్యలారా! ఏమిపుండు పెట్టితిరప్పా?

ద్రుప—గుండప్పా! భయపడకుము. నీవుపుణ్యాధికుఁడవు. మావియ్యమువారికి నీయిల్లు విడిదిచేసితివి. సేవకా! గొనిపోయి మాభాండాగారమున నితఁడెంత ద్రవ్య మపేక్షించునో, యంతయిప్పింపుము. అంతయేకాక యాతని యిల్లొక దివ్యభవనముగాఁజేసి యదియే మావియ్యమువారికి విడిదియిల్లుగా నొనర్చి, చేర్చినపదార్థములన్నియు, నీతనికే యొసంగుఁడు.

(ముందటి యవనికపడును).

[ప్ర: గుండమ్మ (దుఃఖముతో).]

(అనుబంధము 35.)

గుండమ్మ—అయ్యో! ఎంతమంచోళ్లున్నట్టుంద్రి బాపన్నాబట్టలు. ఏమిచేసిరమ్మా. నా మొగుణ్ణి పట్టించిడారంట. ఏమిశేశిండారినిన్ను. ఎట్లాటి బాపనకుంకలే.

[ప్ర శీఘ్రగముగ గుండప్ప.]

గుండప్ప—ఇదిగోవస్తి. సూసుకో, మనయిల్లంతా కొత్తగా నిర్మాలం చేస్తారట మేళ్ళు తూగుమంచాలు నిండిపోతాయి. దిమాను ఇట్లాటి బాపనోళ్ళేరాని (అని సంతోషముతో నెగురులాడును).

(అనుబంధము ౩౯)

(వెనుకటి యవనిక నెత్తుదురు).

(గుండప్ప, గుండమ్మ, పెండ్లియుడుపులతో నుందురు. సేవకులు కుమ్మరివారలను నూరకుండుమని చెప్పి సద్దుమణఁగింతురు.)

ద్రుప—కుమారీ! కృష్ణా. చిత్రచరిత్రము, నీవు వరప్రభావమున జన్మించినదానవు. ఎంతేయుఁ గీర్తి దెచ్చుదానవు ఇదే యీసదస్యుల యెదుట నగ్రజాదిగా నీపాండవుల వరింపుము.

కృష్ణ—(ఒకరొక్కరి మెడఁ బూలహారము వేయును. వారునుమాలలు ద్రౌపది మెడలో వేయుదురు, అందఱు కరతాళధ్వనులు చేయుదురు. మంగళముపాడుదురు).

మంగళం.

—: పాంచాలీ స్వయంవర నాటకము సంపూర్ణము :—

—:0:—

ఉత్తరరంగము (Epilogue.)

[ఒకానొక నటుఁడు ప్రవేశించి]

ద్విపద:—సురుచిరవిజ్ఞానశుభరీతి వెలయ
నసుధారియున్న మహాజనులార
యలర బాంచాలీస్వయంవర నామ
విలసితంబీకథ వింటిరిగాదె
తనరు నీచరిత కథానాయకుండు
అనిలజుండేయానో యర్జునుండగునో
వఱలు జరాయువో పాంచాలవిభుఁడో
మఱియటుగాక కుమ్మరిగుండఁడగునో
స్థిరరీతి మదిలోనఁ జింతించిమీరె
పరగంగ నిర్ధారపరుపంగవలయు
నదియుండుఁగాక యేపారంగ దీన
నొదవియుండెడుఁగాదె యొకరహస్యంబు
భూసురవేషముల్ పొలుపారఁదాల్చి
భాసిల్లియున్న యాపాండవులెల్లఁ
బాంచాలపురిలోన భావంబులందుఁ
గాంచక నిల్వరే కుమ్మరియింట
దేవాలయములై నడగుటకు లేవె
తావ్వైనరింపసత్రంబులు లేవె
దీనియర్థంబింత తెలియఁగావలదె
మీ నెమ్మనంబుల మిగుల యోచించి

యిప్పటిమనవారలెన్ని యోగతుల
నొప్పనిభేదంబులుంచిరిగాక
బావలకునుమఱిబ్రాహ్మణేతరుల
కాపూర్వకాలంబునందుండలేదు 24
ఈమార్గమునభేదమెంచియేవేళ
మేమెయెక్కువయంచు మేమెక్కువంచుం
దొల్లిటిమనవారుదొడరిరే యెందు
విల్లసిల్లెడుమైత్రి వెలసిరిగాక 28
ముఖ్యమీదుర్భేదబుద్ధియుండంగ
సౌఖ్యంబుగల్గునే జనులకునెందు
నైకమత్యముమానియఖిలరీతులను
బోకారినశియించిపోవుటేనిజము 32
వింతయీమనభంగి వివరించిచూడ
నెంతదుఃఖమునించునెల్లవారలకు
దేశాభిమానంబుదిగజారిపోయె
లేశమైననుగూర్మి లేకుండనాయెం 36
గులములోనేమియెక్కువపుట్టినంతం
గులముగల్గునెజ్ఞానగుణమునంగాక
వివిధవృత్తులచేత వెలసెనేకాక
యువనిలోంబొలికులంబదియేదిచెపుడ 40
నాలుగుజాతులునాల్గువేలయ్యె
నీలాగయిననింక నెక్కడికవధి
కలుషంబునించిదుఃఖమువెంచుంగాని
కులదోషములనెంచగోరకుండయ్య 44
ఒగిభోజనముసేయనొప్పరోవలదు
వగపేలపోనిండువైరమేమిటికి

తనయలఁగొననివ్వఁదేఁపరోవలదు
చననిందమేలాయెశ్రుత్వమేల
హితమెంచువాఁడసుండీఘనులార
స్థుతమతులారయోషోదరులార
అపకీర్తిమించునెయ్యమువోనడంచు
కృపమానిపించుమిక్కిలికూర్మిఁజించు
ఖ్యాతినడంచుదుఃఖములెల్లనించు
జాతికేవైరంబుచనదెందుసుండి
చెలులారసతులారచెల్లియలార
యలజరాయువుకథనాలకించితిరె
బాలావివాహంబుపట్లనాధీరు
లాలిగోపన్యాసలక్షణంబింత
పరికించితిరెమీరువనజాక్షులార
వెరవారనదిధర్మవిధియగుఁగాదె
తనబిడ్డప్రౌఢయౌతజివచ్చెననుచు
మనమునభీతిల్లమార్గంబుగనక
యెట్టివానికినైననీతనిభార్య
కట్టుమంచదరినికచ్చియొనర్చె
ఈజరాయువుశాస్త్రవృత్తంబులెల్ల
నోజమైనెతిఁగినయోగ్యుఁడైయుంట
నీడుమీఁజకయున్నయెలనాగపెండ్లి
పాడిగాదనిశాస్త్రపద్ధతిఁబూనె
సరియీడువడయనిసతులకునెందుఁ
బరిణయంబదియేమిపరిణయంబకట
ఆచారమాచారమనియంగలార్తు
రీచిత్రవిధిమదినెంచియున్నారె

అంధపరంపరయనురీతినిట్టి
సంధానమేలాగుచవినించెమనకు
యువతీవివాహమేయుర్విమున్నెందు
సవిధసమంచితాచారంబునుండి
ఈదురాచారమదేటికివెలసె
మేదినిపైననిమీరందురేని
నాకుఁదోఁచినకారణముచెప్పువాఁడ
ప్రాకటకరుణపెంపారవినుండు
ఏకాలమునన్నెయేమోవివాహంబు
కాకున్నయువతులఁగాంక్షించిబలిమి
నందిరాఁదీసెదునధికారులుండి
నందుననేమొయీయవరోధమడపు
వెరవుగానకతమవెలఁదులకెల్ల
నరసియొక్కటిసమర్తాడకమున్న
నిరసింపనెట్టివానికినెనఁగట్టి
పరిణయంబొనరించుభంగివ్యాపించె
నలువారనిప్పుడన్నునుక్షేమరాజ్య
మలవడియుండనయ్యాచారమేల
మలగింపరాదునెమ్మదిచెందరాదు
కలవాణులారనిక్కమునెంచికనరె
అనయంబుమనకెల్లనలవడియుండి
తనరునాచారమెంతటిదుఃఖమొసఁగె
కొడుకుపుట్టఁగనిండుకుతుకంబునిండు
వడిబిడ్డయన్ననెవ్వగనివ్వటిల్లు
సుతయేమితక్కువసుతుఁడేమిహెచ్చు
సుతునకలరనేలసుతకేడ్వనేల

తనయకల్గినయంతధరనెల్లవెదకి
యనయంబుమనముఁజియాడఁగన్నియను
నెలయంగఁబదియేండ్లువెడలకమున్నె
కలిగియెవ్వరికైనఁగట్టంగవలయు
నకూఁతురికిదానసధికదుఃఖములు
చేకూరమదిఁబొక్కిచేడ్వడవలయు
నారయనాచారమటులుండఁగాదె
ఘోరదుఃఖముగల్గుఁగూఁతురుగలుగ
నతివపెండ్లికిమున్నమార్తవమైన
నతిపాపమనుమాటయదికల్లకల్ల
యీపాపమన్నదియింతికేకాని
యేపారమగవానికేటికిలేదొ
మిపులయోచింపనోమీనాక్షులార
యువతీవివాహమేయొప్పుగునుండి
మానినులారమీమగలనీమార్గ
మూనంగఁగలిగింపుడుత్సాహగరిమ
అపుడుమానసశుద్ధియడరెడునుండి
అపుడుసంతోషంబులలరారునుండి
అపుడుకూఁతురుపుట్టినడలరునుండి
అపుడునిక్కపువివాహంబుఔనుండి
అపుడుపునర్వివాహముకాదునుండి
అపుడుమీసుతులుబలాఢ్యులునుండి
అపుడుజనాళిధీరాత్ములునుండి
అపుడుదేశమువృద్ధినలరెడునుండి

—:0:—

అనుబంధములు.

అనుబంధములు.

1 రాగం-హిందూస్తానికమాజు. ఆదితాళం.

అందరు—అకాలమరణమున-కేమిచేతుము

దైవమా దైవమా-దైవమా-హా-హా-హా హా॥ ॥పల్లవి॥

తాపమునీతె-తలపుదీతె-పాపమునిండె

పంతమునుండె-రూపముమాసె-పాపలెనె-పాపలారా॥

పాండవులెంత-పాటునకోర్చియుండిరో హాహా

యోర్వగజాల-మండిరటన్న-మాటకిన్నుండజాల॥

రాగం-బిలహరి. ఆదితాళం.

కోకిల—ఘనమగుజూడ-మనసునకొనియాడ

వనరమయెంతో-తనరెడినయ్యారె॥

మేనక—బాలరసాలము-లోలరంజిల్లెడు

తాలతమలహిం-తాలములెల్ల॥

కృష్ణ—మల్లెలుజాజులు-మొల్లలుసంపెంగులు

చల్లనితావులు-విల్లసిల్లెడునాహా॥

భార్గ—కోకిలల్గూయగ-గోరవంకలేపారంగ

కేకులుతూగాడంగా-కీరముల్మాటడంగా॥

3 రాగం-మోహనకల్యాణి. ఏకతాళం.

కృష్ణ—కన్నావెజననీ-యున్నావుగ

కన్నావె-మన్నించి-యున్నావె-మేనక॥

అనుబంధములు.

ఎన్నంగసీనాతి-యన్నట్టులుండవలె
నన్న చెవులునోరు-కన్నులుమూయవలె ॥

4   రాగం-అఠాణ.   ఆదితాళం.

శ్లోక---తగువరుఁ-జేలేఁడుగా

తనయుకు-నెందైనను॥   ॥పల్లవి॥

పొగులఁజెయుఁగా దెతలఁపఁగ

వగలునించియెల్లెడ, పాయ-రాక-సఖి ॥

అందుమిగిలియున్న-పాండవేయు-నెందు

గాకున్న-గుండెఁజేయు నెంచుతాపము

చందమయ్యె-డెందమందు-సుందరాంగియకట ॥   ॥౧॥

5   రాగం-జంఝూటి.   ఏకతాళం.

ఏ లుక—గద్దె-వినరెయీ-పురి-వారలు

సుద్ది-వినరుగా-బుద్ధి-గనరుగా ॥   ॥పల్లవి॥

బూములసుద్దుల పొందుగాఁజెప్పెదర

నామాటనికట౦బుగా-మేల్-మేల్ -నామాటనిక్కంబుగా

భామాలారా ॥   ॥౧॥

ఎల్లరునాసోదె-నింపుగగొందురు

కల్లన్నమాటొకటి-లెదుగా-కలన్న

మాటొక్కటి-కొల్లపురమ్మతోడు ॥   ॥౨॥

6   రాగం-సావేరి.   ఆటతాళం.

ద్రుపద శ్లోకిల } మమ్ముఁజూడవె-మానవతీమణి
నెమ్మదిన-గరుణించి-వేగమె ॥   ॥పల్లవి॥

ద్రుప—తరళాక్షికన్నువచ్చిచూచి

సరంసబునిందునింపవె-భరింపగాదరమానొకో

పరితాపమమ్మరో-గానవె ॥

అనుబంధములు.

కోకి—అమ్మరోనినుజూచిమొగతి
నెమ్మదిఁ భరింపయింపుడుఁ-సొమ్మసిల్లితి
ధల్లడిల్లితి-సమ్మదమ్మున-గావవె ॥

7 రాగం-మోహన. ఆటతాళం.

ద్రౌప—నేనెట్లుజీవింతు_నేతల్లిరో నాదు-ప్రాణకాంతునిజూడక ॥
కోకి—కానని వాడెట్టి-ప్రాణకాంతుడె నీకు-మానినీమణిఛూడవె ॥
ద్రౌప—నానోపాయములను-బూనినాకివ్వవే-మానక నాప్రాణ-దానమే ॥
దృప—నీకేటియజ్ఞానమే
ద్రౌప—దూరుటయభి-మానమే
కోకి—ఈకరణిమిక్కిలి-న్యూనమే
ద్రౌప—ఘనవేణియాహిమభాను సుందరు నేను-బొందుదు నే
దృప—స్వప్నమునఁజూచిన-ధ్యానమానుశుఁడెట్టిసుందరుఁడె
ద్రౌప—ఆరమణుఁజూడక-ప్రాణధారణమేను జేయుదు నే
కోకి—ఈభంగిఁజేసిన-మానినిరో నే- నేమిచేయుదు నే
ద్రౌప—నావిధియిటుండఁగ-నేను సేయుటయేమిగలదిక
ప్రాణములనా-శింపకుండెద ॥
దృప—ఛీ-నెలతయీహీనమతిబహుమానరహితముమానుమింక
ద్రౌప—సుందరాంగునినా-నందమొందఁగనింక-నెంతైనగాంచెద నే ॥
కోకి—సుందరికలలో జె-న్నొందుపదార్థము-లెంతైననిజమా నే ॥
ద్రౌప—నందనబహుళని-ర్బంధము బాపక-ముందెమాటయా-నందమే ॥
దృప—నీకెట్టిని-ర్బంధమే
ద్రౌప—ఈరీతిచెప్పుట-యందమే
కోకి—ఈభ్రాంతియిదియె-చందమే
ద్రౌప—ప్రియవరునిఁబొందని-మందభాగ్యుచందమింకేమొ

అనుబంధములు.

దృప—నేవేడికొనియెక-మందబుద్ధినీబొంద కేతనయా
ద్రౌప—హామదనసుమశర-బృందములనింకెందుతాళుదునే
కోకి—ఈవర్ధచింతా-కందమునకేమందువెదుకుదునే
ద్రౌప—ప్రియవనితరో హా-యిందునను బాధించుదుఃఖము డెందమంతయు
గలగజేసెడు
దృప—సుందరీనీతండ్రియిందుకు-ముందుయోచనచేయగలడు.

8 రాగం-బేగడ. రూపకతాళం.

కోకి—తడయనేటికి-బరిణయమునకు-గడగుము
వెగ-బ్రాణ-నాయక-సుతకును ॥ ॥పల్లవి॥
దృప—తరళలోచన-నిజముపలికితి-వరయగ
నెందు-జూచి-కానమెవరునిక ॥ ॥పల్లవి॥
కోకి—క్షితిపాలా-వెతకంగా-దృతరాష్ట్రసుతుడుండుగ
మతిదలపగ-సుతకింకొక-పతీయెవ్వఁడు ॥ ॥౧॥
దృప—కలవాణీ-బలురీతిగ-బలుకంగ-జెలువౌనె
వలదుమానము-తులువగడు-పలువగవిడు ॥ ॥౧॥
కోకి—చెన్నుగాజూడుమా-యున్నతిగ-రాజ్యసంపన్ను
డికెవ్వడు-వరుడెకనరాడాయెను ॥ ॥౨॥
దృప—ఇంతైనగ-గనుగొనవె-యింతీయం-తటితులువగ
జింతింపగ-మనకగునె-వింతయ్యెగ-గాంతామానుము ॥

9 రాగం-బిలహరి. రూపకతాళం.

కోకి—సారసాక్షి-యూరడిల్లవె-యోకీరవాణీ
నారీమణిరో-కోరిచూడవు ॥ ॥పల్లవి॥

అనుబంధములు.

తనయయింతటి-తాపమేటికి
మనసులోనదలంపవే-వినుముమానము
మోచన-తనరుగావివాహము ॥

10 రాగం-కాంభోజి. రూపకతాళం.

జర—చాలసంతసమాయెనాకును-మేలునిండెగా-మదిదలపగ ॥
మేలివిద్యల-లీలనిట్టిడుభూలోకములెడని
వాలాయములాలింతురు॥ ॥అనుపల్లవి॥
ఘనరీతిగ-మనశాస్త్రము-లనునేర్చుచు
వినిపించుచు-జనుపాండితినార్జించిన
ఘనుడంచుచు-గణియించుచు
మనసారగగొనియాడరె ॥

11 రాగం-కేదారగౌళ. ఆదితాళం.

హేమ—ప్రాణనాయకా-కానందగునీవెలదిని
ఈనళినాక్షి-యీడుమీఱనున్నది ॥ ॥పల్లవి॥
ప్రీతితోడమనము-పెంచుచుండగా
నాతియౌవనంబు-బాగుమీఱగా
నీతనూజాబిడ్డ-తల్లియన్నయా
రీతిగారహించు-వెలయుచున్నదె॥

12 రాగం-మోహన. ఆదితాళం.

హేమ—మోచనమేటికి-యూరకప్రాణకాంత
తోచదువెరెయొక-త్రోవయునిందులకు॥ ॥పల్లవి॥
ఊరకయసురిని-యొద్దకునేఁబోయెద
సారెసుమంగలి-సలలితమరణము
గలిగెదు-ముదమలర ॥

అనుబంధములు.

13 రాగం-ధన్యాసి. రూపకతాళం.

జరా—కలవాణి-యిదివలదె-పలుకంగదగునె-పరితాపమగునె॥
కలకిరొ-ననుబ్రోవ-జెలువార-బనుపవె॥ ॥అనుపల్లవి॥
సుందరాంగి-డెందమునఁ-గుందుమాని-యుండురింక
నందరు-మీా-రెందుకింక-సందెహము-మంధయాన॥

14 రాగం-వసంత. రూపకతాళం.

జరా—మానినీమణినీమతంబుమానవుకాదే
నేనుచనుటే మేలుసుమ్ము కానగలేదె॥
పడతిబిడ్డలనీవెమేలుగబాలించెదవు
కొడకెయెదిగెనింకనెక్క-కొదువయుగలదె॥ ॥౧॥

15 రాగం-తోడి. రూపకతాళం.

దీపక—ఇంతతీఅని-చింతయేటికి-
వంతఁజెందఁగనేలా-స్వాంతంబునజింతింపరె॥
పూనిచూడ-దానవుడెంత-నేనెపోయెద-నేటికి
దీనికైయను-మానమేటికి-మానుడింకను-మదిలోననుబరితాపము॥

16 రాగం-నాథనామక్రియ. రూపకతాళం.

కుశల—తలపగ-మతియొకచందము-కలెదెకనవలదె
తిలకింపుడుమోచింపక-విల్లసిల్లగననుబంపుడు॥ ॥పల్లవి॥
పితరులుమరి-సుఖముండిన-సుతకెకరవగునె
వెతజెందగనేటికి నే-నతిముదమునస్మృతిజెందెద॥

17 రాగం-ముఖారి. త్రిపుటతాళం.

అందరు—పాపిదైత్యుఁడేమితెచ్చె-బాపమనువారెలేరె॥ ॥పల్లవి॥

అనుబంధములు.

జరా—దానవుని బాధ తీర్చి-ధర్మ రీతి నీపురంబు
పూనిపోచువారెలేరె-భూమి నింతయన్యాయమే॥

హేమ—ఎంత పాపకృత్యమయ్యో-యెవ్వరిని వేడుదము
వంత చెంది స్వాతంబున-జింత చేసి ఫలమేమి॥

కుశ—రక్కసుని యొద్ద కేగి-యక్కజంపు భక్తి మీఱ
మిక్కుటంబు గాను వేడి-మ్రొక్కుకొన్న మేలౌనెకొ॥

దీప—దనుజుడెందునైన గాని-కనికరంబు చూపువాడె
మనసు రాయి చెసి యెట్లో-మనము పోవవలెగాదే॥

18 రాగం-బేహాగ్. ఏకతాళం.

అందరు—సంతసింపజేసె నెడు గాదె సుదినము-కాదె సుదినము-
నెడుగాదె సుదినము॥

జరా—ఘనమగ నెడె-మనసున దీఱె-ననుమానమెల్ల-
నెడు గాదె సుదినము॥

హేమ—వెరవున దీఱె-గురుతరమైన పరితాపమెల్ల నెడు॥కాదె సుదినము॥

దీప—మెండుగ సమ్మోదము-నిండగ నలరె-బెండిలి మరణము ॥కాదె॥

కుశ—కొడుకొని యందఱు-మడసిన-శోకము బడువారెలేరు నెడు ॥కాదె॥

19 రాగం-కల్యాణి. రూపకతాళం.

దీపక—ఎంత సంతసంబయ్యో-నెటు చెప్పుదు॥నాకెంత సంత॥
నింతైనను-దలిదండ్రులు-ఎఱుగ్గరైరె నా శక్తి॥
బక దానవు నెదరించెద-పాదాహతి మడియించెద
నికసీ పురివారికెల్ల-నింపు నించువాడనేను॥

20 రాగం-ఇంగ్లీషునోట. ఏకతాళం.

శ్రీక—నిలుము నిలుమా-బక దానవుడా
ఖలయం జూడమ-యెవడోనె॥

అనుబంధములు.

కన్నుగెనుమిదెనిను-యమునిపురంబుననిల్పంగా
గలరా-దనుజా-లేరా-రారా-ననుదొడరంగనులేలేరా ॥ ॥౧॥
పురమునగలజను-లరుదుగసంతసమొందంగా-బొట్టన్
బగులన్-చీల్తున్-లేరా-జరజరనీడ్చెదనేఁడరా ॥ ॥౨॥

21 రాగం-కమాజు. ఆదితాళం.

అంచరు—అరికులదమనా-మంగళం-బరికులదమనా ॥మంగ॥
కరుణించి-మమ్మేల్ల-నరుదగురీ-తినినరసి
పాలించితి-గురుభుజసారా ॥మంగళం॥
ఘన-తరాద్భుతసుక్రమా-దిన-
కరాంచితవిక్రమా-(నెమ్మది) గనికరమే
లలిమనిపితిసన్మనోవిచార ॥మంగళం॥

22 రాగం మాండు. ఆటతాళం.

స్త్రీలందరు—రావెచెలీ-కృష్ణుఁజూడ-బోదము
ఏ-లావివాదము-కదలవేలా-యేలావివాదము ॥ ॥పల్లవి॥
మనోజరూపుఁడే-మహానుభావుఁడె
దినేశతేజుఁడే-దేవదేవుడే
వినీలకాయుఁడే-వేదాంతవేద్యుఁడే
ఘనాబ్జనేత్రుఁడే-కంజనాభుఁడే ॥
వలపెల్లనాతని-కమ్మితిమి
చెలియా-వల్లభుండనినమ్మితిమి
కలికీ-యెల్లసమయములందున్ ॥
విలాసయుక్తునిన్-బలారిసక్తునిన్
ఖలారిమర్దనున్-బలాజనార్దనున్ ॥

అనుబంధములు.

చూతుమె నె-డీప్సితంబు-దీరగా
చూపులకింపరగా ॥ పదవె చెలీ
చూపులకింపరగా ॥ రావె చెలీ ॥.

23 (నాట్యముపాట) రాగం-కాపి. అటతాళం.

అందరు—బళిప్రాణ-కాంతమనసున-నంతకనలున-
నింతగనాడితివే-బళిప్రాణ ॥ ॥పల్లవి॥
చింతచె-నన్నమునిద్రయునే-నింతయును
జెన్నారఁగాగాననె ॥ బళిపాణ ॥ ॥అనుపల్లవి॥
వింతవంత-మేకొని-యాకొని-వెకువ
దాకనేనీకయి-వేకరితిగా ॥ బళిప్రాణ
వేచివేచి-కందొవలవి-చెందొవలయి-డెంద
మునను-సందెఱుఁగక-కుందికందితిగా ॥ బళిప్రాణ ॥
మానవనాయకా-మానదాయకా-ప్రాణనాయకా
దీననైతినే-పూనిభీతినే-మాననైతినే ॥ బళి॥
చెన్నలరారగ-నన్నిటుచేరగా
చిన్నెలతీపుల-తిన్ననిచూపుల
యున్నతిసొంపగ-సన్నుతినింపగ
మొన్నటినుండియు-నెన్నకవెండియు
గన్నులజూడక-మన్ననలాడక-యున్నవుగా ॥ బళి ॥

24 రాగం-కనదకుతూహలు. ఆదితాళం.

అంగా—ననుజేరినవాఁ-డెవ్వాఁడురా
నాశక్తియిం-తరయఁడుగా ॥ ॥పల్లవి॥
తనప్రాణములనాశింపక-చెనకఁగనెంచినవఁడానురా ॥ ॥అను॥

అనుబంధములు.

ఉపే—నిలునిలురారా-కయ్యమునకు

నీగర్వము నే-నణంచేదరా ॥ ॥పల్లవి॥

వెలసితినిందెక దనకుతూ-హలమున్న నాతో బోరదరార ॥ ॥అను॥

అంగా—దొంగ బావడ వెంతటిబల్ - వెంగలివిరా

మెఱుగవ్రన-న్నంగారపర్ణుడను పేరునింత

యూరయుగలెవె-యారగర్వము ॥ ॥౧॥

ఉపే—సంగరంబున-జెండాడినీ-శక్తినంతయు

నణగింతునె-నంగారపర్ణు-నకువారిపర్ణు

డయ్యెదనింక-జక్కగానిల్వరా ॥ ॥౧॥

25 రాగం మాలకోస. ఆదితాళం.

గుండప్ప—సొగకన్నాలదానా-యిన్నాల్లుసూసిందెకాదె ॥ ॥పల్లవి॥

నీయన్నాలవ్రూరకుండలేవె ॥సొగ॥

2 భార్యలు—బలుతమాసగాడా-దిమాకుసేస్తావుగాదా ॥ ॥పల్లవి॥

మాకుమాకుజగడమెలేదె ॥బలు॥

గుండప్ప—మీకాల్లకుమొక్కేలేరె

భార్యలు—మేముసల్లగాబతికుండారాదే

గుండప్ప—మంచిపిల్లాలుసిక్కి తిరినాకు

భార్యలు—మంచికుల్లాయియేస్తివిమాకు

గుండప్ప—నే-నొల్లాను-వూరొక్కండి-తాల్లానె-మీతో ॥సొగ॥

భార్యలు—మా-కొల్లాము-పానాలుపోతాయిగాదె ॥బలుతమ॥

భార్యలు—బలునిండాభయముపడుకొని-

గుండప్ప—ఔరగుంజేలుపగిలించుకోని-

అనుబంధములు.

భార్యలు—మంచికుండాలుసేస్తుండామె-

గుండప్ప—తుంటముండాలుకూస్తుంటారె ॥

భార్యలు—బా-గుండామే-నీవేల-యిట్లాంటావు-

గుండప్ప—మీ-రుండారె-యింకేల-నా-జోలి-హా-హా ॥సాగ॥

భార్యలు—బలుతమా॥

26 రాగం-మాండు. ఏకతాళం.

భార్యలు—సూసేకిబాగుండాలె-సూడేవయ్యా-
మాకుమోసెన్ని సొమ్ములింకయిప్పించే ॥ ॥పల్లవి॥

కొమారుడు—బూటాలఅంగీలు-పేటాలు సల్లడాలు
మోటారుబండి-నాకిప్పించె ॥

గుండప్ప—కూకొర్రిసాలుసాలు-కోరెకలుకోరితిరి-
మాకేడసిక్కతాయి-యివియల్ల ॥ ॥పల్లవి॥

భార్యలు—సొయ్యమేము-సూడబోవలె-

కొమారుడు—నాన్న నాకు-నేడెయివ్వాలె-

గుండప్ప—యన్ని మీకు-యేడతేవలె ॥కూకొర్రి॥

1వ భార్య—బంగారుకడియాలు

2వ భార్య—రంగారుజాజుబందుల్-

కొమారుడు—వుంగరమునాకుకావాలె-

గుండప్ప—సంగటికిసిక్కనరిక-సదుగులునిల్చినంక-
యింగేమిమెన్నినయిస్తానె ॥కూకొర్రె॥

భార్యలు—సొయమ్మరం-నేడే-సాగిండాదిగా-
సొయ్యమేము-సూడ్డకేపోతాం ॥

అనుబంధములు.

మంచి-రేస్కాలుయేస్కొని-సొగసూగ
కులుక్కుంట-కుశాల్తోపోతాం-సూణ్ణీకి ॥

గుండప్ప—మీరుకుల్కి తెక్కు లేక రు-కొంపంతపడాతాది
పల్కేకినే మొస్సెపూరోక్కరి ॥

కుమారుడు—ఓ-నాయన్నా-యట్లా సంబరం-యెన్నడూరావాలె
నేనుపోతా పెండ్లింట్లోకి-
నేడుమాకంతాను-బేసుగను-సంతోసముకలుగ ॥

గుండప్ప—పూరకుండు-కురోఁడా-బీధలముయెరోఁడవునీవుగ ॥

భార్యలు—మీసముల్యా-రోసముల్యా
గుండ—కాసుకుల్యా-బువ్వకుల్యా-నాక్యాడసిక్కుతాయి-యివియల్ల॥కూకో॥

27 రాగం-శంకరాభరణం. ఆదితాళం.

ఉపే—యోచింపరాదెమారుతీ-ఇదితోఁచదెమదిలో ॥ ॥పల్లవి॥
ఇన్నాళ్లునగ్రజు-మన్ననగాంచిన
యున్నతిమానెదె-ఖున్నకయన్నా ॥ ॥౧॥
అవసీశునానతి-జవదాటువారమే
చివరకునీగతి-జేయగదగునే ॥ ॥౨॥

28 రాగం-హిందుస్తాని కమాజు. అటతాళం.

ద్రుప—నే-వినజాలనింక-నాభావముననెంతో-సంతాపమా ॥
నేయువారలెల్లమహా-పాయరీతిజెందియయో-
పోయియున్నవారె-సచివపోయెనాకీర్తి ॥

29 రాగం-యదికులకాంబోజి. ఆదితాళం.

ఉపే—పరిపాలింపుమోజననీ-యిలాగనగమది
జాలానరుదా-లాలింపుసందేహమేలాకలిగె ॥ ॥పల్లవి॥

అనుబంధములు.

ఏదారినెంౘైన-భేఢముకలుగునె
సైదోడులకుమాకు-నీదయయుండఁగ ॥

30 రాగం-పూర్వికల్యాణి. ఏకతాళం.

ద్రుప—ఘనకార్యము-కడిగిచేసెను
కనుగొనువారి-మనసురంజిల్ల ॥ ॥పల్లవి॥
చరయంత్రమున-దిరుగుమీనము
నరరెయొకటే-శరమునవెసి ॥ ॥౧॥
అగణితమహా-శుగవిద్యనెంతో
పొగడంబడెనీ-జగతీసురుండు ॥ ॥౨॥

31 రాగం-కాంబోజి. అదితాళం.

ఉపే—కోరజాలుదునే-రాజచంద్రా
తీరునెనాకీ-నారినిగొనఁగ ॥ ॥పల్లవి॥
అన్నలుపెండిలి-యాడకమున్నే
కన్నియగోరఁగ-జన్నెథరేశా॥ ॥౧॥

32 రాగం-దేవగాంధారి. ఆదితాళం.

దుప—కొనుమింకనీ-రమణి। ననుమానను-వదలి ॥ ॥పల్లవి॥
యెన్నలేనిరీ-తినినీయన్నలె। ఘనదయతోడ-ననుమతించిరి ॥అ॥
ఉపే—ఎన్నఁజాలనే-తరుణి-నన్నలుండనీ-కరణీ ॥ ॥పల్లవి॥
మన్ననంబుతో-నన్నలెంతనిన-పన్నుగాదు
నాకు-నన్నుమన్నింపుము ॥ ॥అనుపల్లవి॥
ద్రుప—ఘానురేంద్రయిది-పొందుగాదుచూడ
భాసురాంగిపాణి-పట్టకుండుట
నీసతీమణి-నిటువిడనాడ
హాసిగల్గదెందు-వలదనరాదు ॥ ॥౧॥

అనుబంధములు.

ఉపే—ధారుణీశమది-దలపోయుమింత
వారుదయమీఅ-బలికిరిగాని
కోరిచూడబంధు-కోటిలోననున్న
వారునన్ను మెచ్చు-వారెకూడదిది ॥ ॥౧॥

33 రాగం-నారోజు. రూపకతాళం.

గుండప్ప—పాప మేమిచేసినాను-పట్టి తెచ్చిండారునన్ను
మాపట్యాలమీరెయిందె-చూపికూకో పెట్టిండారు ॥
బాపనోళ్లునిన్నయింటి-వద్దవేడిరింతచోటు
చూపినందు కెంత శేసి-సుద్ది చెప్పిండారో సామీ ॥

34 రాగం-నారోజు. ఏకతాళం.

1వ బ్రాహ్మణ—మా-బాపలతో సరిరారూ
ధర-ణీపతులుమరియెవ్వారు ॥ ॥పల్లవి॥
ఎంతటిప్రభావ-యెంతటి తేజ
మంతటిరాజులున్నారె-యెంతంత వెదకిననీభూమి ॥
ఇక్కడవేదవిద్య-యిక్కడధనుర్విద్య
దిక్కులనించితిమేలా-మరిపెక్కుమాటలనాడంగా ॥

35 రాగం-హిందూస్తాని-జంఝూటి. ఏకతాళం.

గుండమ్మ 1వ భార్య } నాకొంపకూలించిరే-ఈబాపినోళ్లు ॥
సామితోవశ్శి-యేమేమో శెప్పి-
నా మొగొనిపట్టించిరే-యీబాపినోళ్లనయ్యల్ ॥
బాపనబట్టలు-నాపెద్దలనుకొంటి
పాపాత్ములైపోయిరే ॥ ఈబాపన్నబట్టాలు ॥ ॥నాకొంప॥

అనుబంధములు.

36 రాగం-నౌరోజు. ఏకతాళం.

గుండప్ప—నాకెంతసంతసము-నీకెంతసంతసము
కూకోండిబోం చెతామేవయ్యా ॥
గుండమ్మ—అట్లనా॥ కూకుండిబోం చెతమేవయ్యా ॥నాకెంత॥ ॥పల్లవి॥
గుండప్ప—మేడాలుబంగారు-గోడలుకట్టేము-
గుండమ్మ—నూడెవయాంమనకీఙెవ్వరు
గుండప్ప—మనకీఙెవ్వరె॥ లేరులేరెవ్వరు॥ లేరెవ్వరు-లేరెవ్వరే ॥నాకెంత॥
గుండప్ప—బాపినోళ్ళు- (గుండమ్మ)- ఇదిచూపినోళ్లు
గుండప్ప—బళి-నాపేరుగా-వాడి-చూపేరుగా
గుండమ్మ—చింతబాపిరిగా-బాగ్యమేపారెగా
గుండప్ప—భాగ్యమేపారెఁగా ॥ మెపారెగా-యేపారెగా ॥భళినాకెంత ॥

—: మంగళం :—

37 రాగం-నౌరోజు. ఆదితాళం.

శ్రీనాయకా-జ్ఞానాదికా-దీనవనా-మంగళం
నానావిధా-నూనావతా-రానందానా-మంగళం ॥
మంగళకోట్యంగజశు-భాంగేందిరా-
సంగాంచితా-రంగదపాంగాఘనకరుణా-
సంగతసజ్జనభవతరుణా-సా-రంగావన
జలజాయతనయన-శృంగారా-రామకృష్ణపూజితా ॥శ్రీనా॥

—:o:—

జబ్బారి రమావిలాస ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.